నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సంపుటి 11 | సంచిక 101
సోమవారం | 5 ఫిబ్రవరి 2018 | హైదరాబాద్
| పేజీలు 12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, బహుళ పక్ష తిథి : పంచమి మ.12.30, హస్త మ.2.38, వర్జ్యం రా.10.46 నుంచి 12.23 వరకు, రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ.6.51 గం; సూర్యాస్తమయం: సా. 6.10 గం.




గ్రామ పంచాయతీలకు మహర్దశ

జనాభా ప్రతిపాదికన రూ. 30 లక్షల వరకూ నిధులు

• హైదరాబాద్ పరిసరాలను సంరక్షించుకోవాలి • నగర శివార్లలో లక్షన్నర ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి • ఆరోగ్యమైన గాలి కోసం ఫారెస్ట్ బ్లాక్స్ ఏర్పాటు • మూసీ రివర్ ఫ్రంట్‌ను కేబీఆర్ పార్క్ మాదిరిగా వాక్‌వేయరూపొందించాలి • బడ్జెట్ సమావేశాలకు ముందే పంచాయితీ రాజ్ చట్ట సవరణకు ప్రత్యేక సమావేశాలు • ముఖ్యమంత్రి కేసీఆర్

భౌగోళికంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరాన్ని, చుట్టుప్రక్కల పరిసరా ప్రాంతాల్ని అన్ని విధాలుగా సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, ఆదిశగా అన్నింటికన్నా ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ చేసుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నగరానికి అన్ని వైపులా 50-60 కిమీ రేడియస్‌లో సుమారు లక్షన్నర ఎకరాలపైగా అటవీభూమి ఉన్నదని, దాన్ని కాపాడుకుంటూ ఆరోగ్యకరమైన గాలి పీల్చుకునేలా ఫారెస్ట్‌బ్లాక్స్‌ను అభివృద్ధి పర్చాలని అన్నారు.

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఈ ప్రాంతాల్లో పచ్చదనం ఫరిడవిల్లాలని సీఎం అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్, హైదరాబాద్ అర్బన్ ఫారెస్ట్రీ ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని, దానికి అవసరమైన నిధులు వెచ్చించాలని కేసీఆర్ చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను కేబీఆర్ పార్క్‌లో మాదిరిగా వాక్‌వే రూపొందించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్, అటవీశాఖల మంత్రులు, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, ప్రభుత్వ ప్రధాన సలహాదారుల రాజీవ్ శర్మ, సీఎంఓ ప్రిన్సిపల్ నర్సింగ్‌రావు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని అటవీప్రాంతాలను సందర్శించి అభివృద్ధి ఏంచేయాలో అధ్యయనం చేయాలని అన్నారు. సేవ్ హైదరాబాద్‌లో భాగంగా ఇవన్నీ జరగాలని ఆయన అన్నారు. రెవిన్యూ, పంచాయితీరాజ్, మున్సిపల్ అడ్మినిస్టేషన్, వైద్య ఆరోగ్యశాఖలకు సంబందించి వివిధ అంశాలను ఆదివారం మధ్యాహ్నం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి సమీక్షించారు. మంత్రులు హరీష్‌రావు, తుమ్మలనాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, కేటీరామారావు, జగదీష్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎంపీలు సీతారాంనాయక్, గుత్తా సుఖేందర్‌రెడ్డి, మల్లారెడ్డిచ ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, రెవిన్యూ ప్రత్యేక కార్యదర్శి వికాస్‌రాజ్, కమిషనర్

మిగతా 6లో

గల్ఫ్ కష్టాలకు చెల్లు



• కువైట్‌లో చిక్కకున్న వారిని రాష్ట్రానికి రప్పించే ప్రయత్నం చేస్తున్నాం • పర్మిట్, వీసా లేకుండా పనిచేస్తున్న వారికి కువైట్ సర్కార్ క్షమాభిక్ష • తిరిగి వచ్చే వారికి పూర్తి సహాయ, సహకారాలు అందజేత • టికెట్లు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నవారికి సర్కార్ చేయూత • రాష్ట్ర ఐటీ, ఎన్నారై శాఖల మంత్రి కేటీరామారావు

2లో

కర్నాటక నుంచి కాంగ్రెస్‌ను తరిమేస్తాం

• కేంద్రం నిధులను కాంగ్రెస్ తన సంక్షేమానికి వాడుకుంటోంది • నిధులను సిఎం సిద్ధరామయ్య దారి మళ్లించారు • బెంగళూరు మెట్రోకు రూ. 17,000 కోట్లు కేటాయించాం • రైతుల ప్రయోజనాల కోసం ఆపరేషన్ గ్రీన్ • ప్రజల హుషారు చూస్తుంటే ముచ్చట వేస్తుంది • ఈ దేశానికి కాంగ్రెస్ వారి పాలన అక్కర్లేదు • బీజేపీ ప్రభుత్వం కర్ణాటకలో రావాలనుకుంటున్నాను • బెంగళూరు ర్యాలీలో ప్రధాని



బెంగళూరు : కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ నిష్క్రమణ దశలో ఉందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. బీజేపీ సీఎం అభ్యర్థి బిఎస్ యడ్యూరప్ప చేపట్టిన పరివర్తన యాత్ర ముగింపు సందర్భంగా ఆదివారం ప్యాలెస్ గ్రౌండ్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. కాంగ్రెస్ పాలన తెర పడుతోందనేందుకు ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలే సంకేతమన్నారు. ప్రజా సంక్షేమానికి కేంద్రం కేటాయించిన నిధులను కాంగ్రెస్ పార్టీ తన సంక్షేమానికి వాడుకుంటోందని ఆరోపించారు. 2014 నుంచి కర్నాటకకు కేంద్రం కేటాయించిన నిధుల వివరాలను ప్రధాని వివరించారు. కర్నాటక అభివృద్ధికి ఉపయోగించాల్సిన నిధులను సిఎం సిద్ధరామయ్య దారి మళ్లించారని విమర్శించారు. ఈ

మిగతా 6లో



సఫారీలపై ఘన విజయం

• సౌతాఫ్రికాలో అత్యధిక బంతులు మిగిలి ఉండగానే విజయం • టీమిండియా కొత్త రికార్డు • 2-0తో వెనుకంజలో ఉన్న దక్షిణాఫ్రికా జట్టు • భారత్ బౌలింగ్ ధాటికి సఫారీలు కుదేలు • 118 పరుగులకే ఆలౌట్ • సునాయాసంగా ఛేదించిన భారత్ • కుల్దీప్, రోహిత్, కోహ్లి సంబరాలు

12లో

రష్యా యుద్ధ విమానాన్ని కూల్చేసిన ఐసిస్



11లో

• సుఖోయ్-25పై ఉగ్రవాదుల దాడి
• తీవ్రంగా చర్యలుంటాయన్న రష్యా

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

వైశ్య ద్రోహి బాబు

నిప్పులు చెరిగిన వైసీపీ అధినేత

• ప్రజా సంకల్ప యాత్రలో వై.ఎస్. జగన్ • మేం అధికారంలోకి వస్తే రాజన్న క్యాంటీన్లు • నంద్యాల ఉప ఎన్నికల్లో వైశ్యులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతా • నెల్లూరు ప్రజా సంకల్ప యాత్రలో వైశ్యులతో ఆత్మీయ సమ్మేళనం



(నెల్లూరు నుంచి సూర్య పొలిటికల్ బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : ఆర్యవైశ్యులను అనుమానిస్తే దేశం ముందడుగు వేయదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లాలో కొనసాగుతున్న ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఆదివారం దేవరపాలెంలో ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్యులను ఉద్దేశించి వైఎస్ జగన్ మాట్లాడారు. ఆర్యవైశ్యుల సమ్మేళనంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. వస్తు సేవల పన్ను(జీఎస్‌టీ) దాడులు పెరుగుతున్నాయని ఆర్యవైశ్యులు చెబుతున్నారని, ఆర్య వైశ్యులను అనుమానిస్తే దేశం ముందడుగు వేయదని అన్నారు. పేదరికానికి కులం, మతం లేదని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆర్య వైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, ఆర్య వైశ్యులకు అండగా ఉంటామని భరోసా

మిగతా 6లో



మా జోలికొస్తే ఖబడ్దార్

• హత్యా రాజకీయాలు చేస్తున్న టీఆర్ఎస్ • కాంగ్రెస్ కార్యకర్తలకు నష్టం చేస్తే చూస్తూ ఊరుకోబోయేది లేదు • శ్రీనివాస్ హత్య కేసులో సీఎం న్యాయం చేయాలి • లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి • టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి • శ్రీనివాస్ హత్యతో ప్రభుత్వం ప్రతిష్ఠ దిగజారింది • ఈ సర్కార్‌కు బుద్ధిచెప్పాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి • సీఎల్పీనేత జానారెడ్డి

నల్గొండ, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ నేత బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్య కేసులో ముఖ్యమంత్రి కేసీఆర్ న్యాయం చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ముఖ్యమంత్రి తొత్తులుగా ఉన్న అధికారులకు ఈ వేదిక ద్వారా హెచ్చరికలు పంపుతున్నామని, కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోమన్నారు. ఒక బీసీ నాయకుడు హత్యకు గురైతే సీఎంకు కనీసం విచారం వ్యక్తం చేసే తీరిక లేకపోవడం దారుణమన్నారు. జిల్లా మంత్రికి ఈ కేసులో భాగస్వామ్యం ఉంది కాబట్టే ఇదంతా జరుగుతోందని ఆరోపించారు. నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగిన శ్రీనివాస్ సంతాపసభకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి కుంతియా, మండలి విపక్షనేత షబ్బీర్ అలీ, కేంద్రమాజీమంత్రి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వీహెచ్, రేవంత్ రెడ్డి, మధుయాష్కి, మల్లు రవి , కోమటిరెడ్డి బ్రదర్స్, తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ నుంచి శ్రీనివాస్‌కు బెదిరింపులు వస్తున్నాయని, భద్రత కల్పించాలని డీజీపీని కోరినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రతిపక్ష నేతల ఫోన్‌లు ట్రాప్ చేస్తున్న ప్రభుత్వం, శ్రీనివాస్ హత్య కేసు నిందితుల కాల్ డేటాను ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. శ్రీనివాస్ హత్యకు ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ హత్యకేసును సీబీఐకి అప్పగించాలన్నారు. సీఎల్పీ నేత జానారెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ఆగడాలను అణిచివేస్తామన్నారు. అధికార పార్టీ నేతలు అహంకారంతో జనాన్ని


మిగతా 6లో

అంతే ఇంతే!



ఎన్నికల్లో విజయం సాధించడం ఎలా? కార్యకర్తలు పుస్తకం రాయమంటున్నారు.

కేవీపీ పోరాటంతో కాంగ్రెస్‌లో కొత్త ఆశ



• కేవీపీకి అండగా నిలబడుతున్న రఘువీరా రెడ్డి • ప్రభుత్వ వ్యతిరేకత కలిసొస్తుందన్న ధీమా • విభజన అపవాదు నుంచి భయపడుతోందా • కలిసొస్తున్న కెవిపి ప్రైవేటు మెంబర్ బిల్లు? • నిత్యం జనంలోకి వెళుతున్న వైనం • రాష్ట్ర ప్రయోజనాలపై ఎప్పటికప్పుడు ప్రజల్లోకి • పార్టీపై జనంలో ఆదరణ పెరుగుతోందన్న ధీమా

(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : రాష్ట్ర విభజన నిర్ణయంతో ఏపిలో అడ్రస్ గల్లంతైనా సీనియర్ నేతల నేతృత్వం కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుంది. గతంలో ఎదుర్కొన్న సంక్షోభం నుంచి పార్టీని గట్టెక్కించేందుకు వారి అనుభవం దోహదపడుతుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదే ధీమాను కాంగ్రెస్ శ్రేణులు వ్యక్తంచేస్తున్నాయి. వై.ఎస్. వాయాంలో తెరచాటున అన్ని తానై నడిపిన కేవీపీ రామచంద్రరావు వ్యూహాలు కాంగ్రెస్‌కు ఎంతో కలిసొస్తుంటే జనంలోకి పార్టీని తీసుకెళ్లడంలో ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి సఫలీకృతం అవుతున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. దాదాపు ఏడాది కిందట ఏపీకి ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభసభ్యులు కెవిపి రామచంద్రరావు రాజ్యసభలో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశపెడంతో ఏపీలో రాజకీయవేడి రగులుకొంది. ఈ వ్యవహారం కూడా తమ పార్టీకి ఎంతో కలసివస్తోందని ఏపీ కాంగ్రెస్ పార్టీ ధీమాతో ఉన్నట్లు సమాచారం. ఇదిలావుంటే రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై నిత్యం జనంలోకి వెళ్లడం ద్వారా తిరిగి తన ఉనికిని కాపాడుకొనే ప్రయత్నం చేస్తోంది. ఈ విషయంలో ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి నాయకత్వ

మిగతా 6లో

నన్ను పిచ్చోడినంటారా?

పీజే కురియన్‌కు కేవీపీ ఘాటు లేఖ



2లో

• కేవీపీకి పిచ్చిపట్టిందన్న కురియన్ • ఏపీకి జరుగుతున్న అన్యాయం చూసి పిచ్చోడిగా మారానన్న కేవీపీ • ఇక మౌనంగా ఉండబోనని హెచ్చరిస్తూ లేఖ

రాజ్యసభ ఉపాధ్యక్షుడు పీజే కురియన్ తనను పిచ్చోడని సంబోధించడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు స్పందించారు. కురియన్ పేరిట బహిరంగ లేఖను రాసిన ఆయన, తనను తీవ్రంగా అవమానించారని, అయినా తాను బాధపడటం లేదని వ్యాఖ్యానించారు.

ఈ ఏడాది చివరిలో ముందస్తు ఎన్నికలు ఖాయమే ?

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ముందస్తు ఎన్నికల వేడి రాజుకుంటోంది. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ముందస్తు ఎన్నికల కోసం సన్నద్ధమవుతున్నాయి. ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలుండే అవకాశాలున్నాయని టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి తమ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తున్నారు. కేంద్రంలోని మోదీ సర్కారు ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన చేస్తోందన్న సమాచారంతో ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్‌రావు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. నవంబర్, డిసెంబర్ మాసాల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందంటూ పార్టీ ముఖ్యులను ఇప్పటికే ఆయన అప్రమత్తం చేసినట్లు తెలిసింది. కేంద్రం ముందస్తు ఎన్నికలకు వెళ్తే అనివార్యంగా మనమూ వెళ్లక తప్ప దంటున్న కేసీఆర్, బడ్జెట్ సమావేశాల తర్వాత పూర్తిగా నియోజక వర్గాలపైనే దృష్టిసారించాలని భావిస్తున్నారు. ఎన్నికలను సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు, వివిధ సర్వేల ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపికకు కసరత్తు చేయాలని టీఆర్ఎస్ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు నిర్వహించిన సర్వేలలో అధికారపార్టీకి సానుకూల ఫలితాలు వస్తుండడంతో, మళ్లీ అధికారం తమదేనన్న ధీమాను అధికారపార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. అక్కడక్కడా చిన్న చిన్న లోపాలున్నా ఎన్నికలలోగా సర్దుకుని, ముందస్తు ఎన్నికలకు రెడీ అయ్యేందుకు అధికారపార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభు త్వం చేపడుతున్న పథకాలు, అమలు చేస్తున్న కార్యక్రమాలు, కులాలు, వర్గాల వారీగా ప్రకటిస్తున్న వరాలు, పార్టీలోకి జరుగుతున్న చేరికలు వంటి అంశాలన్నీ ముందస్తు ఎన్నికల సంకేతాలను చూపుతున్నాయన్న అభిప్రాయంపార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే వివిధ సర్వేల ద్వారా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరు, రాజకీయ పరిస్థితులపై ఓ అంచనాకు వచ్చిన కేసీఆర్, అవసరమైన చోట పార్టీ అభ్యర్థులను మార్చేందుకు మొగ్గు చూపుతున్నారంటున్నారు. దానిలో భాగంగానే ఆయా నియోజకవర్గాల్లో వివిధ పార్టీల నుంచి ముఖ్యులు అనుకున్న ఇతర పార్టీల నేతలను టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించే ప్రక్రియ వేగం పుంజుకుందని చెబుతున్నారు. ఇదంతా ముందస్తు ఎన్నికల కస రత్తులో భాగమేనని చెబుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని బీజెపి నాయకత్వం త్వరలోనే ఏదో ఒక నిర్ణయం తీసుకుం టుందని, ఆదే రోజు ఆపార్టీ నాయకత్వం తన వైఖరిని ఖరారు చేసే అవ కాశాలున్నాయని టీఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. తెలంగాణలో వచ్చే ఏడాది జూన్ 2వ తేదీతో శాసన సభ కాల పరిమితి పూర్తవుతోంది.

ప్రాజెక్టుల నాణ్యత ప్రమాణాల్లో రాజీ కుదరదు


- నిర్మాణాల వేగంతో పాటు నాణ్యతా కీలకమే
- ప్రాజెక్టులతో పాటు నాణ్యతా ప్రమాణాలలోనూ తెలంగాణ మోడల్ కావాలి
- రికార్డు వ్యవధిలో పనులు చేస్తున్న సి.డి.ఒ ఇంజనీర్లకు అభినందన
- క్వాలిటీ కంట్రోల్ విభాగంపై ఇ.ఎన్.సి. నాగేందర్ రావు పర్యవేక్షణ
- క్వాలిటీ,డిజైన్స్ ఇంజనీర్లతో హరీశ్ రావు మేధోమథనం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తలాపున పారుతుంది గోదారి. మన చేను, మన చెలక ఎడారిఅని గతంలో తెలంగాణా అవతరణకు ముందు పాడుకునే వాళ్ళ మని ఇప్పుడు ' తలాపున పారుతుంది గోదారి. మన చేను , మన చేలుక మాగా ణిఅని పాడుకోవలసిన రోజులు వచ్చాయని మంత్రి హరీశ్ రావు అన్నారు. సాగునీటి రంగంలో నాణ్యత విషయంలో రాజీ పడరాదని ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు కోరారు. ఆదివారం జలసౌధలో ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్, సి.డి.ఒ ఇంజనీర్లతో మేధోమథనం జరిపారు. పలువురు ఇంజనీర్లు చేసిన సూచనలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆ సూచనలకు అనుగు ణంగా తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఇకపై ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ విభాగం పనితీరుపై ఇ.ఎన్.సి.అడ్మిన్ నాగేందర్ రావుకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించినట్టు మంత్రి తెలిపారు. తెలంగాణ అంతటా ఇరిగేషన్ రంగంలో భారీ, మధ్యతరహా ప్రాజెక్టులు దాదాపు 40 కి పైగా నిర్మాణంలో ఉన్నాయని రాబోయే ఏడాది కాలం క్వాలిటీ కంట్రోల్ విభాగానికి అత్యంత కీల కమని మంత్రి అన్నారు. ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కాలంతో పోటీ పడు తున్నామని, అయితే అదే సందర్భంలో ఎట్టిపరిస్థితులలోనూ నాణ్యత పై రాజీ కుదరదని స్పష్టం చేశారు. మంచిగా, నిజాయితీగా, 16 గంటల పాటు పనిచేసే సిబ్బందిని ప్రోత్సహించాలని ఆదేశించారు. వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో సాగునీటిరంగంలో కనీ వినీ ఎరుగని రీతిలో జరుగు తున్న పనుల వల్ల క్వాలిటీ కంట్రోల్ విభాగం నిరంతరం అప్రమత్తంగా ఉండా లని కోరారు. భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో పాలుపంచుకుంటూ ఆకుపచ్చని, రైతుల ఆత్మహత్యలు లేని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాముల వుతున్నందుకు ఇరిగేషన్ శాఖకు చెందిన అన్ని స్థాయిలలోని ఇంజనీర్లు గర్వప డాలని మంత్రి హరీశ్ రావు అభిప్రాయ పడ్డారు. తెలంగాణా రాష్ట్రం నీళ్ళు, నిధులు, నియామకాల లక్ష్యంతో ఏర్పడిందని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడగానే ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపుతో సాగునీటి రంగ అభివృద్ధికి మూడం చెల వ్యూహం అనుసరిస్తున్నట్టు హరీశ్ రావు తెలియజేశారు. గత ప్రభుత్వాలు ప్రారంభించిన అనేక సమస్యల కారణంగా గాలికి వదిలేసిన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు నీరందించడం. కొన్ని ప్రాజెక్టుల్లో తెలంగాణా అవసరాలకు , ప్రాజెక్టుల అవసరాలకు అనుగు ణంగా రీ ఇంజనీ రింగ్ చేసుకోవడం, గత ప్రభుత్వాలు మంజూరు చేసి అమలు చేయకుండా అటకెక్కించిన ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయడం, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా శిథిలమైపోయిన పాత సాగునీటి వ్యవస్థలను ఆధునికీకరించడం , చిన్ననీటి వనరులను పునరుద్ధరించుకొని గ్యాప్ ఆయకట్టుని సాగులోనికి తీసుకరావడం వంటి బృహత్తర లక్ష్యాలతో పనులు జరుగుతున్నట్టు మంత్రి చెప్పారు. ఈ వ్యూహంలో భాగంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సాగు నీటి ప్రాజె క్టుల పనులను వేగంగా పూర్తి కావడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. బడ్జెట్ లో నిధుల కేటాయింపులు పెంచిందన్నారు. సాగునీటి శాఖను ప్రాజెక్టుల అవసరాలకు అనుగుణంగా పునర్ వ్యవస్థీకరించినట్టు మంత్రి పేర్కొన్నారు. గత కాంగ్రెస్ హయాంలో ఇ.పి.సి. విధానం వల్ల సాగునీటి శాఖ నిర్వీర్యం అయ్యిందన్నారు. సర్వే , ఇన్వెస్టిగేషన్ , డిజైన్ , ఎస్టిమేట్స్ అన్నీ కూడా గతంలో ఏజేన్సీలే చేసేవారన్నారు. నాణ్యతా ప్రమాణాల తనిఖీ కూడా థర్డ్ పార్టీకి అప్పగించారని అన్నారు. మన ఇంజనీర్ల సామర్థ్యాన్ని నిర్వీర్యం చేశారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇ.పి.సి. విధానాన్ని రద్దు చేసి నీటిపారుదల శాఖను బలోపేతం చేసిందన్నారు.సాగునీటి శాఖలో ఇంజనీర్ల భాధ్యతలను వునరుద్దరించినట్టు మంత్రి చెప్పారు. బాధ్యతతో పాటు ఇరిగేషాన్ ఇంజనీర లో జవాబుదారి తనం పెరిగిందన్నారు. వేల కోట్ల రూపాయల పనులు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో జరుగుతున్నవని హరీశ్ రావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, సుందిళ్ళ , అన్నారం బ్యారేజిలు , వాటి పంపు హౌజ్ లు , సర్జ్ పూల్స్, టన్నెల్ల తవ్వకం , లైనింగ్ తదితర జరుగుతున్న పనులను చూసి దేశమంతా అబ్బురపడుతున్నదని హరీశ్ రావు అన్నారు. నిర్మాణం తర్వాత నాణ్యమైన సిమెంట్ కాంక్రీట్ పడిందా లేదా, మట్టి 98 % సాంద్రతను పొందిందా లేదా, కొలతలు డిజైన్ ప్రకారం ఉన్నాయా లేదా, సరి అయిన లెవెల్ కి చేరిందా లేదా వంటి అంశాలను క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్లు సరి చూడాలని మంత్రి కోరారు. ప్రతి రోజూ క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది సైట్స్ కి వెళ్లి తనిఖీ చేయాలని కోరారు. భారీ కాంక్రీట్ పనులు జరుగుతున్న సైటుకు ఎక్కువ సార్లు వెళ్ళాలని కోరారు. ఎప్పటికప్పుడు సైట్లో ఉండే ప్లేస్ మెంట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా రికార్డు చేయాలని కోరారు. తమ తనిఖీలో కనుగొన్న అంశాలపై అధికారులకు, ఫీల్డ్ అధికారులకు రిపోర్టు చేయాలని మంత్రి ఆదేశించారు. బిల్లులు చెల్లించే ముందు తప్పనిసరిగా సైట్ కి వెళ్ళాలని, కొలతలు, నాణ్యత పరిశీలించాల న్నారు. క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్లు సంతృప్తి చెందిన తర్వాతే సర్టిఫికెట్లు జారీ చెయ్యాలని ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా ప్రజా ధనం వృధా కాకుండా చూడాలని కోరారు. వివిధ సందర్భాల్లో పత్రిక లలో కానీ, ఇతర్రతా కానీ వచ్చే ఫిర్యాదులపై మంత్రి పేషీ స్పందించి క్వాలిటీ కంట్రోల్ విభాగానికి పంపే సమాచారంపై నిస్పక్షపాతంగా విచారణ జరిపి నివేదికలు ఇవ్వాలని హరీశ్ రావు కోరారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఇ.ఎన్.సి. మురళీధరరావు, నాగేందర్ రావు, సి.ఇ.లు సునీల్, హరిరాం,ఖగేందర్ రావు,సురేష్, శ్యాం సుందర్, మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

బీసీల పక్షపాతి టీడీపీ ప్రభుత్వం

మంత్రి కాల్వ శ్రీనివాసులు



అనంతపురం,సూర్యబ్యూరో: టీడీపీ ప్రభుత్వం బీసీల పక్షపాతని, అట్టడు గున్న బీసీ కార్పొరేషన్లకు ప్రభుత్వం జీవం పోసిందని మంత్రి కాల్వ శ్రీనివాసు లు అన్నారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో వడ్డెర్ల మహాసభలో మంత్రి పాల్గొన్నారు. మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో లబ్దిదారులకు రూ.18.50 కోట్ల సబ్సిడీ రుణాల చెక్కులను కాల్వ శ్రీనివాసులు అందజేశారు. కేంద్రంపై పోరాటానికి సిద్ధం ఆసనంఅయిందని ఆయన తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌పై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు

కేంద్రమంత్రి సుజనాచౌదరి



అమరావతి,సూర్యబ్యూరో: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఏపీ ప్రజలు అసంతృప్తితో ఉన్నారని టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి సుజనాచౌదరి చెప్పారు. ఆదివారం తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్యాకేజీ, రైల్వేజోన్, పోలవరంపై పార్లమెంట్ లో పోరాడతామని, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. రాష్ట్ర ప్రయోజ నాల కోసం చివరి వరకు ఓపిగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. మూడున్నరేళ్లలో సాధ్యం కానిది ఇప్పుడు సాధ్యమవుతుందా అని మీడియా ప్రశ్నించగా తప్పనిసరిగా సాధ్యమవుతుందని, తమకు సంకల్ప బలం ఉందని ఆయన అన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే నడుచుకుంటామని సుజనా చౌదరి స్పష్టం చేశారు.

ఒక్కసారిగా కళ్లు తిరిగి కిందపడిపోయిన జేసీ

- వెంటనే ఆసుపత్రికి తరలించిన భద్రతా సిబ్బంది
- విశ్రాంతి తీసుకోవాలని సూచించిన వైద్యులు
- అనంతపురం ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి



అమరావతి,సూర్యబ్యూరో: అనంతపురం టీడీపీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి ఆదివారం స్వల్ప అస్వస్థతకు గుర య్యారు. టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొ నేందుకు ఆయన అమరావతికి వచ్చారు. ఒక్కసారిగా కళ్లు తిరిగి కిందపడిపోయారు. వెంటనే అప్రమత్తమైన ఆయన భద్రతా సిబ్బంది జేసీని స్థానిక ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ, జేసీ బీపీ, షుగర్ లెవెల్స్ బాగానే ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అయితే, విశ్రాంతి తీసుకోవాల్సిందిగా జేసీకి వైద్యులు సూచించినట్టు సమాచారం

8న ఏపీ బంద్ : సీపీఐ నేత రామకృష్ణ



అనంతపురం, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 8న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడారు. విభజన చట్టం బిల్లులో రాష్ట్రానికి చేకూర్చాల్సిన లబ్ధిని బడ్జెట్‌లో ప్రస్తావించకుండా అన్ని రంగాలకు కేంద్రం అన్యాయం చేసిందన్నారు. విశాఖ రైల్వే జోన్, పోర్ట్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ అంశాల ఊసెత్తలేదన్నారు. జాతీయ ప్రాజెక్టు పోలవరానికి నాబార్డ్ నుంచి, రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ ద్వారా నిధులు ఇప్పిస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికీ ఒక్క మాట మాట్లడలేదని ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర బంద్ విషయంపై పది వామపక్ష పార్టీలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులతో మాట్లాడామన్నారు. బంద్‌ను విజయవంతం చేసేందుకు ప్రజాసంఘాలు, వ్యాపారులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలు సహకరించాలని కోరారు

ప్రభుత్వ అవినీతిపైనే నా పోరాటం : నాగం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఏ ప్రాజెక్టును తాను అడ్డుకోవడం లేదని, కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపైనే పోరాడుతున్నానని సీనియర్ నేత నాగం జనార్దన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్‌తోనే నా సవాల్ అని, టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతిని వదలబోనని నాగం అన్నారు. కేసీఆర్ వస్తానంటే తాను ప్రభుత్వ అవినీతిపై చర్చకు సిద్ధమన్నారు. ఆధారాలతో సహ వస్తా.. నా ప్రశ్నలకు సమాధానం చెప్తారా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సెటిల్మెంట్లపై పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. మార్కెట్ యార్డు భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం, రోడ్డు కోసం దానం చేయడానికి ఎమ్మెల్యే మర్రి ఎవరు అని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ పత్రికకు చందదారులను పెంచేందుకు ఎమ్మెల్యే మర్రి మార్కెట్ యార్డు నుంచి లక్ష రూపాయల మేర చందదారులను నమోదు చేయించాడని నాగం ఆరోపించారు.

తెలుగు ఎంపీలు రాజీనామాలు చేయాలి

కాంగ్రెస్ మండలి ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి

ఢిల్లీ, మేజర్‌న్యూస్ : విభజన చట్టంలోని హామీలు నెరవేర్చుకోవడంలో తెలుగు రాష్ట్రాలు ఎంపీలు విఫలమయ్యారని, దానికి నైతిక బాధ్యత వహిస్తూ తెలుగు రాష్ట్రాల ఎంపీలు రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రం నుండి నిధులు రాబట్టడంలో తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆయన విమర్శించారు. కేంద్ర బడ్జెట్ కేవలం ఎన్నికల బడ్జెట్ మాత్రమేనని, అది కార్పొరేట్ రంగానికి మేలు చేసేలా ఉందని ధ్వజమెత్తారు. . ప్రతిపక్షాల గొంతునొక్కే పనిలో ముఖ్యమంత్రి కేసీఆర్ బిజీగా ఉన్నారని మండిపడ్డారు. విభజన చట్టం అమలు, పోలవరం రీడిజైన్‌పై కోర్టును ఆశ్రయిస్తామని పొంగులేటి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.

చంద్రబాబుపై సోము తీవ్రమైన వ్యాఖ్యలు

- బీజేపీ,టీడీపీ మాటాల యుద్ధం
- రెండెకరాల రైతు అంటున్న లక్ష కోట్లు ఆస్తులు ఎక్కడ?
- బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు



కర్నూలు,సూర్యబ్యూరో: బీజేపీ, టీడీపీ మధ్య మాటల యుద్ధం ఇప్పటిలో సద్దు మణిగే పరిస్థితి కనిపించ లేదు. టీడీపీ కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపిస్తున్నప్పటికీ బీజేపీ నేతలు ఏ మాత్రం తగ్గినట్లు కనిపించలేదు. ప్రథమ శ్రేణి న్యాయకత్వం సంయమనం పాటిస్తున్నా ద్వితియశ్రేణి నాయకులు మాత్రం తగ్గలేదు. ఒకరిపై ఒకరు తీవ్రమైన వ్యాఖ్యలు చేసుకుంటున్నారు. టీడీపీపై బీజేపీ నేత సోము వీర్రాజు మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాము నిప్పులాంటి వాళ్ళమని, మీరు అవినీతికి వారసులంటూ చంద్రబాబునుద్దేశించి తీవ్రంగా విరుచుపడ్డారు. మీరు మహానేతను భూస్థాపితం చేసి రాజ్యమేలుతున్నారు. రెండెకరాల రైతును అంటున్న మీకు లక్షల కోట్ల ఆస్తులు ఎక్కడివి? కేంద్ర నిధులు రాష్ట్రంలో స్వార్థపరులకు ఆదాయ వనరులుగా మారాయి. సీఎం నియోజకవర్గంలో భారీ అవినీతి జరిగింది నిజం కాదా? ప్రధాని మోదీ బొమ్మ వాడడానికి రాష్ట్రం భయపడుతోంది. బీజేపీ బలోపేతమే నా అజెండా సొంత ఎజెండా లేదు అని సోము వీర్రాజు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. మంత్రి లోకేష్‌కు 19 అవార్డులు రావడానికి కేంద్రం ఇచ్చిన నిధులే కారణం కాదా అని సోము వీర్రాజు ప్రశ్నించారు. పోలవరానికి ఇప్పటి వరకు ఇచ్చిన నిధుల్లో జరిగిన పనులెంత అని నిలదీశారు. గతంలో పోలవరం ప్రాజెక్టును కేంద్రానికి అప్పగిస్తామన్న చంద్రబాబు ఇప్పుడు మరో కంపెనీని ఎందుకు తెరపైకి తీసుకొచ్చారని మరోసారి ప్రశ్నించారు. పోలవరం ముంపు మండలాలను ఏపీలో కలిపిన ఘనత బీజేపీదేనని ఆయన స్పష్టం చేశారు. తాము నిప్పులాంటి వాళ్లమని, టీడీపీ నేతలు అవినీతికి వారసులని, రాష్ట్రంలో ఓ మహానేతను భూస్థాపితం చేసి రాజ్యమేలుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీని రాష్ట్రంలో బలోపేతం చేయడమే తమ అజెండా అని, రాష్ట్రంలో రూలింగ్ లేదని, ట్రేడింగ్ మాత్రమే జరుగుతోందని, రెండు ఎకరాల రైతు అంటున్న మీకు లక్షల కోట్లు ఆస్తులెలా వచ్చాయంటూ చంద్రబాబుపై ఆరోపణలు గుప్పించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్రానికి అప్పజెప్పేస్తామని ప్రకటించిన చంద్రబాబు... ఇప్పుడు మరో కంపెనీని తెరపైకి ఎందుకు తెచ్చారని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు నిన్న ప్రశ్నించిన విషయం తెలిసిందే. తాజాగా, సీఎం చంద్రబాబునాయుడిపై మరోమారు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతికి లక్ష కోట్లు కావాలంటూ భజన చేస్తున్న చంద్రబాబు, రాయలసీమ కరువు గురించి మాట్లాడటం లేదని, ఆ విషయాన్ని గాలికొదిలేశారని విమర్శించారు. తామేమీ కాంగ్రెస్ పార్టీ కోవర్టులం కాదని, ఇంకా, చంద్రబాబే ఒకప్పుడు కాంగ్రెస్ లో పనిచేశారని అన్నారు.

ఏపీకి అన్యాయం జరగలేదు

విశాఖ ఎంపీ హరిబాబు



విశాఖపట్నం,సూర్యబ్యూరో: కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ఎలాంటి అన్యాయమూ జరగలేదని విశాఖపట్నం ఎంపీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు అన్నారు.ఆదివారంఆయన మాట్లాడుతూ కేంద్రం అన్ని విషయాల్లోనూ ఏపీ ప్రయోజనాలను పరిరక్షిస్తోందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాకు బదులు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించారని, దాని ద్వారా అన్ని విధాలా సాయం చేస్తున్నారని చెప్పారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మిత్రపక్షం టీడీపీ నుంచి విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆయన స్పం దించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి నష్టమూ లేకుండా కేంద్రం చర్యలు తీసుకుంటోందని హరిబాబు తెలిపారు. విభజన చట్టంలో పేర్కొన్న అనేక సంస్థలను కేంద్రం ఇప్పటికే మంజూరు చేసిందన్నారు. ఆయా సంస్థలు ఇప్పట ికే పనిచేయడం కూడా ప్రారంభించాయని చెప్పారు. కేవలం 5 అంశాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో గిరిజన, కేంద్రీయ విశ్వవిద్యాల యాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారని, త్వరలో చట్టం చేసి ఆ రెండు సంస్థలను ఏర్పాటు చేస్తారని చెప్పారు. కడప స్టీల్‌ప్లాంట్, దుగరాజపట్నం ఓడరేవు, విశాఖ రైల్వే జోన్ మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, రానున్న ఏడాదిన్నరలో వాటిపై కూడా కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ప్రత్యేక హోదా వల్ల కలిగే ప్రయోజనాలకు రూపాయి కూడా తగ్గకుండా కేంద్రం ఆమోదిస్తుందని, తాము కూడా రాష్ట్రానికి నష్టం కలగకుండా ప్రయత్నం చేస్తామని వివరించారు. స్వాతంత్ర్యం తర్వాత కేంద్రం నుంచి ఏ రాష్ట్రానికీ అందని సాయం ఏపీకి లభించిందని, చేసిన సాయం పట్ల కొందరు సంతృప్త చెందొచ్చు.. కొందరు సంతృప్తి చెందకపోవచ్చని వ్యాఖ్యానించారు.

పోలవరంపై సందేహం వద్దు : పోలవరం విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదని హరిబాబు అన్నారు. పోలవరం ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి అని బీజేపీ భావించింది వివరించారు. నాగార్జున సాగర్‌కు 50 ఏళ్లు పట్టిందని, పోలవరం ప్రాజెక్టుకు 1981లో పునాదిరాయి వేసినా 2014 వరకు ముందుకు కదల్లేదని చెప్పారు. కాంగ్రెస్ చట్టం చేసినప్పుడు పోలవరం పరిధిలో ఉన్న 7 ముంపు మండలాలను తెలంగాణలో ఉంచిందని, అవే మండలాలు తెలంగాణలో ఉంటే పోలవరం అడుగు కూడా ముందుకు కదల్లేని పరిస్థితి ఏర్పడేదని చెప్పారు. మోదీ నేతృత్వంలోని తొలి కేబినెట్‌లోనే ఆయా 7 మండలాలను చట్టం ద్వారా ఏపీలో కలిపారని వివరించారు. పోలవరం విషయంలో ప్రధాని మోదీ చిత్తశుద్ధిని ఎవరూ శంకించాల్సిన అవసరం లేదన్నారు. పోలవరం విషయంలో నితిన్ గడ్కరీ ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నారని చెప్పారు. ప్రాజెక్ట్ బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందని, ఆ విధంగానే చేస్తోందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం వీలైనంత తొందరగా పూర్తి చేస్తుందన్నారు. తాజా బడ్జెట్ వల్ల దేశంలోని కొన్ని కోట్ల మందికి ప్రయోజనం చేకూరనుందని, 2019లో మళ్లీ నరేంద్రమోదీనే ప్రధాని అవుతారని విశ్వాసం వ్యక్తంచేశారు.

నన్ను పిచ్చోడంటారా?... నిజమే

- కురియన్‌కు కేవీపీ భావోద్వేగపు లేఖ
- కేవీపీకి పిచ్చి పట్టిందన్న కురియన్
- ఏపీకి జరుగుతున్న అన్యాయం చూసి పిచ్చోడిగా మారానన్న కేవీపీ
- ఇక మౌనంగా ఉండబోనని హెచ్చరిస్తూ లేఖ



(ఏపీ–పొలిటికల్ బ్యూరో): రాజ్యసభ ఉపాధ్యక్షుడు పీజే కురియన్ తనను పిచ్చోడని సంబోధించడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు స్పందించారు. కురియన్ పేరిట బహిరంగ లేఖను రాసిన ఆయన, తనను తీవ్రంగా అవమానించారని, అయినా తాను బాధపడటం లేదని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ, రాజ్యసభ పోడియంలోకి కేవీపీ దూసుకెళ్లిన సమయంలో కురియన్ తీవ్రంగా స్పందిస్తూ, మీకేమైనా పిచ్చిపట్టిందా, ఎందుకిలా ప్రవర్తిస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కురియన్ వ్యాఖ్యలు తనను కించపరిచేలా ఉన్నాయని అన్న కేవీపీ, హక్కుల సాధనకై పోరాడుతున్న ఏపీ ప్రజల్ని అవమానించారని ఆరోపించారు. తాను పిచ్చోడినే అయ్యానని, ఏపీకి జరిగిన అన్యాయం చూసి అలా మారిపోయానని తాను రాసిన లేఖలో కేవీపీ వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ సంప్రదాయాలకు కట్టుబడే తాను మౌనంగా ఉండిపోయానని, అన్యాయంగా రాష్ట్రాన్ని విభజించినా మౌనంగానే ఉన్నానని, లోక్ సభ ఆర్డర్ లో లేని వేళ, విభజన బిల్లును ఆమోదించినా మౌనంగా ఉన్నానని, ఇకపై అలా ఉండబోనని అన్నారు.

గల్ఫ్ కష్టాలకు చెల్లు

- పర్మిట్, వీసా లేకుండా పనిచేస్తున్న వారికి కువైట్ సర్కార్ క్షమాభిక్ష
- తిరిగి వచ్చే వారికి పూర్తి సహాయ, సహకారాలు అందజేత
- టికెట్లు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నవారికి సర్కార్ చేయూత
- రాష్ట్ర ఐటీ, ఎన్నారైశాఖల మంత్రి కేటీరామారావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కువైట్ ప్రభుత్వం ప్రకటించిన అమ్నెస్టీ (క్షమాభిక్ష) నేపథ్యంలో పర్మిట్, వీసా లేకుండా అక్రమంగా పనిచేస్తున్న వారిని తెలంగాణకు రప్పించేందుకు ప్రయత్నిస్తున్నామని ఎన్నారై శాఖ మంత్రి కె టి రామరావు తెలిపారు. ఏడడు సంవత్సరాల తర్వాతా కువైట్ ప్రభుత్వం ఇచ్చిన క్షమాభిక్ష అవకాశాన్ని ఉపయోగించుకోవాలని గతం వారం విజ్ఞప్తి చేసిన మంత్రి, అక్కడి నుండి తిరిగి వస్తున్న వారికి అవసరం అయిన పూర్తి సహకారాన్ని అందించాలని ఎన్నారై శాఖాధికారులను అదేశించారు. ఎన్నారై శాఖ నిరంతరం కువైట్ లోని భారత రాయభార కార్యాలయంతో సమన్వయం చేస్తున్నదని తెలిపారు. కువైట్లోని భారత ఎంబసీలో అధికారులతో తెలంగాణ ఎన్నారై శాఖాధికారులు ఈ రోజు మాట్లాడారు. తెలంగాణ కార్మికుల తాలుకు వివరాలను ఎప్పటికప్పుడు ఇక్కడి ఎన్నారై శాధికారులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో అవసరం అయితే దేశ విదేశాంగ మంత్రి సుష్మ స్వరాజ్ సహకారం కోరుతామని మంత్రి కెటి రామరావు తెలిపారు. ఈ క్షమబిక్షలో భాగంగా దేశానికి రావాల్సిన వారు ఇప్పటికే అక్కడి ఎంబసీని కలుస్తున్నారన్నారు. అయితే కొంత మందికి కనీసం విమాన టిక్కెట్టుకు సైతం డబ్బులు లేని పరిస్థితి తమ దృష్టికి వచ్చిందన్న మంత్రి, ఇలాంటి వారందరికి మానవతా థృకృధంతో ప్రభుత్వం భాధ్యత తీసుకుంటుందన్నారు. ఈ మేరకు ఎంతమందికి టిక్కెట్లు అవసరం అవుతాయి, తిరిగి వస్తున్న కార్మికుల సంఖ్య ఎంత వంటి వివరాలను తెలుసుకోవాలని మంత్రి అధికారులను అదేశించారు. ఇందుకోసం అవసరం అయిన నిధుల అంచనా సమర్పించాలని, ప్రభుత్వం నిధులు కేటాయించేలా ప్రభుత్వాన్ని కోరతానన్నారు. కువైట్ లోని తెలంగాణ పౌరులు ఎవరికైనా అవసరం అయితే వేంటనే తెలంగాణ ఎన్నారై శాఖను సంప్రధించాలన్నారు. దీంతోపాటు సోషల్ మీడియా, మరియు వెబ్‌సైట్ మాధ్యమాల నుంచి ప్రభుత్వాన్ని సంప్రదించేందుకు కావాల్సిన చర్యలను ఒకటి రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. దీంతోపాటు తెలంగాణ ఎన్నారై శాఖకు సంబంధించిన అధికారి మొబైల్ నంబర్ 9440854433ను సంప్రధించడం కానీ శాఖ ఈమెయిల్ తమ వివరాలు అందించాలన్నారు.

'ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని శాసనసభాధిపతి మధుసూదనాచారి అన్నారు. పరిగిలోని శారదా గార్డెన్ లో అంతర్జాతీయ వైశ్య సమాఖ్య నాల్గవ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన గౌరవ అతిథిగా హాజరయ్యారు. పేద ఆర్యవైశ్యులు అదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు మాజీ సీఎం రోశయ్య, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఐవీఎఫ్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాజమౌళి గుప్త, ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మలిపెద్ది మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

జనసేన మహిళా నేతపై ఫేస్‌బుక్‌లో అసభ్యకర పోస్టింగ్‌లు

రాజమహేంద్రవరం,సూర్యబ్యూరో: జనసేన మహిళానేత గంటా స్వరూపారాణిపై కొందరు ఫేస్‌బుక్‌లో అసభ్యకరమైన పోస్టింగ్‌లు పెట్టడం సంచలనమైంది. కొందరు అనుయాయులతో తనపై ఒక పథకం ప్రకారం ఈ పోస్టింగ్‌లు పెట్టినట్లు ఆమె ప్రకాష్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏడుగురు వ్యక్తులపై ఆమె ఫిర్యాదు చేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. రెం డేళ్లనుంచి జనసేన కార్యకర్తగా స్వరూపారాణి వ్యవహరిస్తున్నారు. ఆ పార్టీ పేరిట వివిధ సేవా కార్యక్రమాలు చేసి ఈ ప్రాంతంలో గుర్తింపు పొందారు. ఆమె పేరిట ఉన్న ఫేస్‌బుక్‌లో తాను చేసే సేవా కార్యక్రమాలు పెడుతున్నారు. అందువల్ల ఆమెకు ఫాలోయర్స్ బాగా పెరిగారు. కొంతకాలంగా ఆమె ఫేస్‌బుక్‌లో కొందరు అసభ్యకరంగా పోస్టింగ్‌లు పెట్టడం మొదలెట్టారు.దీన్ని భరించలేక ఆమె జనవరి 8న రాజమహేంద్రవరంలోని ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన మేడిశెట్టి వినయ్‌కుమార్, చేగొండి హరనాథ్, బాపట్లకు చెందిన గోపాలం లక్ష్మీకళ, కొండవీటికి చెందిన ప్రదీప్‌కుమార్, ముమ్మిన త్రినాథ్, గాజువాక శ్రీవేణి, గంథం అయ్యప్పలపై ఆమె ఫిర్యాదు చేశారు. తాను జనసేన తరపున మంచి కార్యక్రమాలు చేస్తూ ఫేస్‌బుక్‌లో పెడుతుంటానని, వాటిని చాలా మంది చూస్తుంటారని, అనుయాయులతో కొందరు అసభ్యకరంగా పోస్టింగ్‌లు పెడుతున్నారని తెలుపుతూ, పోస్టింగ్‌ల ఆధారాలను కూడా పోలీసులకు ఇచ్చారు. ఈ కేసు గురించి ప్రకాష్‌నగర్ సీఐ సూర్యభాస్కర్‌ను వివరణ అడగ్గా ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, కేసు విచారణలో ఉందని తెలిపారు.

'స్వచ్ఛంగా తెలంగాణ తీర్చిదిద్దుదాం'

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రాన్ని స్వచ్ఛ తెలంగాణగా తీర్చిదిద్దుతామని శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. దేశంలోనే తెలంగాణను నెంబర్‌వన్ రాష్ట్రంగా చేయడమే లక్ష్యమని వెల్లడించారు. నగరంలోని గచ్చిబౌలిలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహనా సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. సైకిల్ ర్యాలీని మండలి చైర్మన్ స్వామిగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఎన్నికల ఏడాది బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట?

- ఆర్థిక శాఖకు ప్రతిపాదనలను అందజేసిన అన్ని శాఖలు
- రూ. 2 లక్షల కోట్లు దాటనున్న అంచనా వ్యయం
- నీటిపారుదల శాఖ 28 వేల కోట్లు వ్యవసాయశాఖ 15 వేల కోట్లు
- విద్యుత్ శాఖ 10 వేల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం
- ముఖ్యమంత్రి కేసీఆర్ తుది మెరుగులు దిద్దడమే తరువాయి
- మార్చి 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎన్నికలకు ఏడాదికి ముందు ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై టీఆర్ఎస్ సర్కార్ తీవ్ర కసరత్తే చేస్తోంది. ఈబడ్జెట్‌లో సంక్షేమరంగానికి పెద్దపీట వేయాలని భావిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీనవర్గాలకు చేయూతనిచ్చే విధంగా ఈబడ్జెట్‌లో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రకటించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మూడు బడ్జెట్లను ప్రవేశపెట్టిన టీఆర్ఎస్ ప్రభుత్వానికిది నాలుగో బడ్జెట్ కావడంతో, ప్రజాకర్షక పథకాలకు పెద్దపీట వేయాలని భావిస్తోంది. వచ్చే ఏడాది ప్రవేశపెట్టే ఐదవ బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్‌కే పరిమితమవనుంది. మార్చి 12 నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవనున్నాయి. ఈ నేపథ్యంలో బడ్జెట్ తయారీ ఆర్థిక శాఖ కసరత్తు వేగవంతం చేసింది. ఇప్పటికే చాలా శాఖల బడ్జెట్ ప్రతిపాదనలూ ఆర్థిక శాఖకు చేరాయి. పోలీసు విభాగం, పలు శాఖల ప్రతిపాదనలు తుది దశలో ఉన్నందున రెండు రోజుల్లో అంచనా వ్యయం తేలనుంది. ఈఏడాది బడ్జెట్ అంచనాలు రూ.రెండు లక్షల కోట్లకు చేరవచ్చునని ఆర్థికశాఖ ప్రాథమిక అంచనాకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సాగునీటి ప్రాజెక్టులకు ఏటా బడ్జెట్‌లో రూ.25 వేల కోట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖ రూ.28 వేల కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిసింది. శంవేగంగా పనులు జరుగుతున్న కాళేశ్వరంతో పాటు ఇతర ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఈ వ్యయ ప్రణాళికను సిద్ధం చేసింది. సాగునీటితో పాటు వ్యవసాయానికి కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. సాగుకు పెట్టుబడి సాయంపై కింద వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎకరాకు రూ.8,000 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని సీఎం ఇప్పటికే పలుమార్లు ప్రకటించడం తెలిసిందే. ఈ పథకాన్ని పక్కాగా అమలు చేసే లక్ష్యంతో రాష్ట్రమంతటా భూ రికార్డుల ప్రక్షాళన జరిపారు. పెట్టుబడి సాయం పథకానికి ఏటా రూ.12 వేల కోట్లు కావాలని తేలింది. దాంతో వ్యవసాయ శాఖ రూ.15 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా సాగుకు 24 గంటల విద్యుత్ సరఫరా పథకం విజయవంతంగా అమలవుతోంది. మరోవైపు విద్యుత్తు సంస్థలకు సబ్సిడీల భారం వచ్చే ఏడాది నుంచి పెరగనుంది. వచ్చే బడ్జెట్‌లో రూ.5,400 కోట్ల సబ్సిడీ నిధులను విద్యుత్తు శాఖ కోరుతోంది. మొత్తం రూ.10 వేల కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వైద్య ఆరోగ్యానికీ ఈసారి అత్యంత ప్రాధాన్యమిస్తామన్న సీఎం ప్రకటన, కొత్త వైద్య కాలేజీల నిర్మాణానికి నిధుల ఆవశ్యకత నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ రూ.6500 కోట్లతో ప్రతిపాదనలిచ్చింది. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చేసిన సవాలు మేరకు ఇంటింటికీ తాగునీరందించే మిషన్ భగీరథ పథకాన్ని వచ్చే ఎన్నికల్లోగా పూర్తి చేయనుంది. పనులు ఈ ఏడాదిలోనే చివరి దశకు చేరుతాయి. దీంతో భగీరథకు రూ.8,000 కోట్లు కోరుతూ పంచాయతీరాజ్ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి గృహ నిర్మాణ శాఖ తగినన్ని నిధులు కోరుతోంది. కొత్త మున్సిపాలిటీలు, విశ్వనగరంగా హైదరాబాద్ అభివృద్ధి పనుల దృష్ట్యా మున్సిపల్ శాఖ రూ.12 వేల కోట్లకు పైగా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రోడ్లు, భవనాల శాఖా భారీగానే అంచనాలు వేసుకుంది. శాఖలవారీగా అందిన ప్రతిపాదనలతో పాటు ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు వచ్చే ఏడాది కేటాయింపులు భారీగానే పెరగనున్నాయి. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు వచ్చే ఏడాది నుంచి ఆర్థిక సాయం పెంపు పరిశీలనలో ఉంది. వృద్ధులకు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత, బీడి కార్మికులు, కళాకారులకు రూ.500 చొప్పున సామాజిక భద్రత పెన్షన్లిచ్చే అవకాశాలనూ ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీంతో పెన్షన్లకే దాదాపు రూ.2,500 కోట్లు అదనంగా కావాలని పంచాయతీరాజ్ విభాగం లెక్కలేస్తోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి దాదాపు రూ.50 వేల కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

బీజేపీ సీనియర్ నేత సంజయ్ పార్టీకి గుడ్ బై

హైదరాబాద్, మేజర్‌న్యూస్: 2019 అసెంబ్లీ ఎన్నికలనాటికి తెలంగాణలో బలపడాలని పావులు కదుపుతున్న బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. తాను బీజేపీలో ఇమడలేకపోతున్నానని.. అందుకే పార్టీ నుంచి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ తెలిపారు. తాను పార్టీ కోసం ఆరోగ్యాన్ని పాడు చేసుకొని పనిచేశానని, ఒకానొక సమయంలో జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. అయినప్పటికీ పార్టీలో తనకు ప్రాధాన్యం లేదని, కరీంగనర్ జిల్లా రాజకీయాలు కూడా తతను తీవ్రంగా బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం తన అనుచరులతో కలిసి రాష్ట్ర బీజేపీ శాఖ అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌తో సమావేశమయ్యారు. పార్టీని వీడొద్దని, భవిష్యత్తులో బాగా చూసుకుంటామని ఆయనను లక్ష్మణ్ బుజ్జగించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. స్థానిక పరిస్థితుల గురించి చెప్పుకుం దామని కార్యకర్తలతో కలిసి హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయానికి వస్తే ఇక్కడ తమకు అవమానం జరిగిందని అందుకే పార్టీ నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన బండి సంజయ్, వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేయనని ప్రకటించారు.

టీడీపీ నేతలూ బంద్‌లో పాల్గొనండి

సీపీఐ పిలుపు

విజయవాడ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడీపీ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా ఏపీ ప్రజలను మోసం చేస్తోందని, బడ్జెట్‌లోనూ మొండిచేయి చూపిందని విమర్శించారు. కేంద్రం తీరుకు నిరసనగా ఈనెల 8న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చామని తెలిపారు. బంద్‌కు సహకరించాలని అన్ని పార్టీలను కోరామని, కాంగ్రెస్ నుంచి మద్దతు లభించిందని తెలిపారు. ఇతర పార్టీల నాయకులతో మాట్లాడుతున్నామని, ఈరోజు సాయంత్రానికి అన్ని పార్టీలు మద్దతు ప్రకటిస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రజలు, వ్యాపారులు, మేధావులు అందరూ స్వచ్ఛంద బంద్‌లో పాల్గొనాలని కోరారు. బంద్‌ను అడ్డుకోకుండా ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బిసి బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, మేజర్‌న్యూస్: బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన బీసీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ చట్ట సభలలో రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల రిజర్వేషన్లను 50శాతం పెంచాలని ఆ పార్టీ తీసుకున్న నిర్ణయం సరియైనదని తెలిపారు. ప్రత్యేకంగా తెలుగు రాష్ట్రాలలో టీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని కృష్ణయ్య కోరారు. అలాగే దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ, బీఎస్పీ, బీజేపీ, ఆర్జేడీ, బీజేడీ, జనతాదళ్ పార్టీలు ఈ బిసి బిల్లుపై తమ వైఖరి స్పష్టం చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

వేసవి రద్దీకి ప్రత్యేక రైళ్లు

వాల్తేరు డివిజన్ కమర్షియల్ మేనేజర్ సునీల్‌కుమార్

నెల్లూరు,సూర్యబ్యూరో: వేసవిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తూర్పు కోస్తా రైల్వే వాల్తేర్ డివిజన్ కమర్షియల్ మేనేజర్ సునీల్‌కుమార్ తెలిపారు. కాచిగూడ-విశాఖపట్నం (07016): మార్చి 6 నుంచి జూన్ 26 వరకూ ప్రతి మంగళవారం సాయంత్రం 6.45 గంటలకు కాచిగూడలో బయల్దేరి మర్నాడుదయం 7.50 గంటలకు విశాఖ చేరుకుంటుంది. మల్కాజ్‌గిరి, చెరియాపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమహేంద్రవరం, సామర్లకోట, అన్నవరం, తుని, అనకాపల్లి, దువ్వాడ మీదుగా ప్రయాణం సాగిస్తుంది. విశాఖపట్నం-తిరుపతి (07479): మార్చి 7 నుంచి జూన్ 27 వరకూ ప్రతి బుధవారం సాయంత్రం 7.05 గంటలకు విశాఖలో బయల్దేరి మర్నాడుదయం 9.25 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. దువ్వాడ, అనకాపల్లి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా ప్రయాణం సాగిస్తుంది.. తిరుపతి-విశాఖపట్నం (07487): ఈ ప్రత్యేక ఏసీ ఎక్స్‌ప్రెస్ రైలు మార్చి 4 నుంచి జూన్ 24 వరకూ ప్రతి ఆదివారం రాత్రి 10.30 గంటలకు తిరుపతిలో బయల్దేరి మర్నాడుదయం 10.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖపట్నం-తిరుపతి (07488): మార్చి 5 నుంచి జూన్ 25 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 7.20 గంటలకు విశాఖలో బయల్దేరి మర్నాడుదయం 8.10 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమహేంద్రవరం, సామర్లకోట, దువ్వాడ స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

సికింద్రాబాద్-గువాహటి (07149): మార్చి 2 నుంచి జూన్ 29 వరకూ ప్రతి శుక్రవారం ఉదయం 7.30 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి అదే రోజు రాత్రి 8.35 గంటలకు విశాఖ వస్తుంది. తిరిగి 8.55 గంటలకు బయల్దేరి ఆదివారం ఉదయం 8.45గంటలకు గువాహటి వెళ్తుంది. గువాహటి-సికింద్రాబాద్ (07150): మార్చి 5 నుంచి జూన్ 25 వరకూ ప్రతి సోమవారం ఉదయం 5.25 గంటలకు గువాహటిలో బయలుదేరి, మర్నాడు సాయంత్రం 5.15 గంటలకు విశాఖ వస్తుంది. తిరిగి 5.35 గంటలకు బయల్దేరి మరుసటిరోజు ఉదయం 9.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. కామాఖ్య, భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బ్రహ్మపుర, విజయనగరం, విశాఖపట్నం, దువ్వాడ మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

ప్రజా సంకల్ప యాత్ర 79వ రోజు సాగిందిలా

నెల్లూరు, మేజర్‌న్యూస్: ప్రజాసంకల్పయాత్రలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర 79వ రోజుకి చేరుకుంది. ఆదివారం ఉదయం సౌత్ మోపూరు శివారు నుంచి ఆయన తన పాదయాత్రను ప్రారంభించారు. ముందుగా ఆయన సౌత్ మోపూరు గిరిజన కాలనీకి చేరుకున్నారు. అటుపై యాత్ర ములుమూడి, స్పందన క్రాస్ మీదుగా కొమ్మరపూడి క్రాస్ చేరుకుంది. అక్కడ భోజన విరామం అనంతరం తిరిగి పాదయాత్ర ప్రారంభించారు. అక్కడి నుంచి పాదయాత్రను కొనసాగించి చివరకు దేవరపాలెం ఎంట్రన్స్ మీదుగా దేవరపాలెం చేరుకున్నారు. రాత్రి వైఎస్ జగన్ అక్కడే బస చేశారు. ఇక పాదయాత్రలో దారిపొడవునా ఆయనకు నీరాజనాలు పలికేందుకు కార్యకర్తలు, గ్రామస్తులు ఏర్పాట్లు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను సావధానంగా వింటూ వారికి భరోసా కల్పిస్తూ జననేత తన యాత్రను ముందుకు కొనసాగించారు.

ప్రజాసంకల్పయాత్ర 80వ రోజు షెడ్యూల్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 80వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. ఈ మేరకు వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం పాదయాత్ర షెడ్యూల్‌ను విడుదల చేశారు. సోమవారం ఉదయం ఆయన నెల్లూరు రూరల్



దేవరపాలెం శివారు నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు. అక్కడ నుంచి జొన్నవాడ, పెనుబల్లి, మీదుగా పాదయాత్ర కొనసాగుతుంది. అక్కడ నుంచి సాల్మాన్‌పురం చేరుకొని పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భోజన విరామం తీసుకుంటారు. మధ్యాహ్నం 2.45 గంటలకు పాదయాత్ర తిరిగి ప్రారంభమౌతుంది. బుచ్చిరెడ్డిపాలెంలో ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభలో వైఎస్ జగన్ పాల్గొని ప్రసంగిస్తారు. అక్కడ నుంచి అన్నారెడ్డిపాలెం క్రాస్ చేరుకుంటారు. రాత్రికి అక్కడే బస చేస్తారు.

విత్తనోత్పత్తిలో కంపెనీల ఇష్టారాజ్యం


- ముందస్తు ఒప్పందం లేకపోవడంతో నష్టపోతున్న రైతులు
- ఒప్పందానికి సుముఖత వ్యక్తం చేయని విత్తనోత్పత్తి కంపెనీలు
- అదనపు ఆదాయం వస్తుందని విత్తనోత్పత్తి చేస్తున్న రైతులు
- వాతావరణం అనుకూలంగా లేకపోతే నష్టపోతున్న రైతాంగం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పలు విత్తన కంపెనీలు మెదక్ జిల్లాలో చిన్నశంకరంపేట, రామాయంపేట, వెల్దుర్తి, మెదక్, హవేలిఘణాపూర్, చేగుంట, నార్సింగ్‌తోపాటు పలు మండలాల్లో రైతులతో విత్తనాలను ఉత్పత్తి చేయిస్తున్నాయి. ముఖ్యంగా వరి పంటల రకాలను అధికంగా సాగు చేస్తున్నారు. విత్తనోత్పత్తి ద్వారా ఎకరాకు రూ. 8 నుండి రూ. 10 వేల వరకు అదనపు ఆదాయం వస్తుండడంతో రైతులు కూడా విత్తనోత్పత్తికి మొగ్గుచూపుతున్నారు. సాధారణ పరిస్థితుల్లో హైబ్రిడ్ వరితోపాటు టేక్మాల్, రేగోడు, అల్లాదుర్గం, పెద్దశంకంపేట తదితర మండలాల్లో పత్తి, మొక్కజొన్నలాంటి విత్తనాలను సాగు చేయిస్తున్నారు. విత్తనోత్పత్తి సాగు సమయంలో వాతావరణం అనుకూలించకపోతే దిగుబడి తగ్గిపోయి రైతులు నష్టాల పాలవుతున్నారు. ఈ క్రమంలో రైతుతో ముందుగా కంపెనీ యజమాని ఒప్పందం చేసుకున్న ప్రకారం డబ్బులను చెల్లించడం లేదనే విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా సదరు కంపెనీలు రైతులకు డబ్బులు తక్కువగా చెల్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 20 వేల హెక్టార్లలో సాధారణ వరి పంటలు సాగు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 18 వేల హెక్టార్లలో సాగయ్యాయి. జిల్లా వ్యాప్తంగా విత్తన కంపెనీదారులు సుమారు 1000 ఎకరాల్లో వరి విత్తనాలను సాగు చేయించినట్లు తెలిసింది. ఒప్పంద పత్రం రాసుకుని సాగు చేయిస్తేనే రైతులకు న్యాయం జరుగుతుంది. ఆయా కంపెనీలతో రైతులు ఎటువంటి ముందస్తు ఒప్పందం చేసుకోవడం లేదు. విత్తనాలను సాగు చేస్తున్నప్పుడు ఏదైనా సమస్య ఉత్పన్నమైతే ఒప్పందం సాగును చట్టబద్ధం చేస్తూ రైతులకు నష్టం రాకుండా రాష్ట్ర ప్రభుత్వం పలు మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖల పర్యవేక్షణ కొరవడడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. నూతన చట్టం ప్రకారం కంపెనీ లేదా ఏవరైనా ఒక వ్యక్తి, రైతుతో పంటను పండించాలనుకుంటే మార్కెటింగ్‌శాఖ వద్ద లైసెన్స్ తీసుకోవాలి. పండించాలనుకున్న పంట విస్తీర్ణం రైతులతో చేసుకున్న ధరల ఒప్పందం వంటివన్నీ ప్రభుత్వ అధికారులకు నెల రోజుల్లోపు సమర్పించాలి. ప్రభుత్వ మద్దతు ధరకన్నా తక్కువ ధరకు కొనకూడదు. పంట పండిన తరువాత ఒప్పందం ప్రకారం రైతుకు డబ్బులు చెల్లించాలి. రైతుల భూములపై ఆయా కంపెనీలకు ఎలాంటి అధికారాలు ఉండవు. ఏవైనా వివాదాలు తలెత్తితే మార్కెటింగ్‌శాఖ సంచాలకుడికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలి. తద్వారా అధికారులు పరిశీలించి నెల రోజుల్లోపు సమస్యను పరిష్కరించాలి. రబీలో ఒప్పందసాగు అధికంగా ఉంది కాబట్టి కంపెనీలన్నీ ఒప్పంద లైసెన్స్ పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. కానీ ఇప్పటి వరకు జిల్లాలో పెద్ద ఎత్తున విత్తన పంటలు వేసినా ఎవరూ ఒప్పందం చేసుకోలేదు. దీంతో రైతులకు చట్టంతో ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతోంది. విత్తనోత్పత్తి విషయంలో వివిధ కంపెనీల ఏజెంట్లు రైతులతో ఒప్పందం చేసుకున్న విధంగా డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయి. 2013వ సంవత్సరంలో చేగుంట మండలంలోని మాసాయిపేటలో ఓ రైతు ఐదు ఎకరాల పొలంలో వరి విత్తన రకాన్ని సదరు కంపెనీ యజమాని సూచన మేరకు సాగు చేశాడు. కానీ వాతావరణ మార్పులతో పంటకు తెగులు సోకింది. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేక పోవడంతో విత్తన కంపెనీ ఏజెంట్ పత్తాలేకుండా పోవడంతో బాధిత రైతు నెత్తీనోరు బాదుకున్నాడు. ఈ విషయాన్ని అప్పట్లో వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాడు. అయినా రాతపూర్వకంగా ఎలాంటి ఒప్పంద పత్రం లేకపోవడంతో తాము ఏమీ చేయలేమని అధికారులు చేతులు ఎత్తివేశారు.

పార్టీ ఏర్పాటుపై త్వరలోనే ప్రకటన

టీ-జాక్ చైర్మన్ కోదండరామ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్:తెలంగాణలో త్వరలో కొత్త పార్టీని ఏర్పాటుచేస్తు న్నట్లు టి.జేఏసీ చైర్మన్ కోదండరామ్ ప్రకటించారు. ఆదివారం టి.జేఏసీ మీటింగ్ జరిగింది. ఈ భేటీలో కొత్త పార్టీ ఏర్పాటుపై చర్చించారు. అనంతరం కోదండరామ్ మీడియాతో మాట్లాడుతూ రైతు సమస్యలపై ప్రభుత్వానికి నివేది కలు ఇచ్చినా స్పందించలేదన్నారు. తెలంగాణ వస్తే మనోడే కుర్చీలో కుర్చొం డాలని భావించామని.కానీ పరిణామాలు అందుకు విరుద్ధంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రజలు సమస్యలు పోవాలంటే ఇంకా గట్టిగా కొట్లాడాల్సి ఉందని పిలువునిచ్చారు.


చంద్రబాబు శంకరగిరి మాన్యాలకే

సీపీఐ జాతీయ నేత కె.నారాయణ



విజయవాడ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు తమతో కలిసి పోరాటానికి సిద్ధం కావాలని, దాగుడుమూతలు ఆడితే శంకరగిరి మాన్యాలకే పరిమితం అవుతారని సీపీఐ జాతీయ నేత నారాయణ అన్నారు. చంద్రబాబు లోపలో మాట ఉంచుకుని, ఎంపీలతో మరో మాట చెబుతూ ఆటలాడుతున్నారని విమర్శించారు. ఎంపీలతో ఆట కంటే స్వయంగా ముఖ్యమంత్రే కేంద్ర ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవాలని సూచించారు. ఇప్పటికైనా టీడీపీ కేంద్రంపై తమ పంథా మార్చుకుని సీపీఐ పోరాటానికి మద్ధతు తెలపాలన్నారు ఇటీవల ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, గత నాలుగేళ్లుగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏపీ ప్రజలను మోసం చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు. కేంద్రం తీరుగా నిరసనగా ఈ నెల 8న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చామని, ఇతర పార్టీలు మద్ధతు తెలిపి బంద్‌ను విజయవంతం చేయాలని కోరిన విషయం తెలిసిందే. ప్రజలు, వ్యాపారులు, మేధావులతో పాటు టీడీపీ నాయకులూ బంద్‌లో పాల్గొనాలని సీపీఐ నేతలు సూచించారు.


రైతు సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు : సీతారాం ఏచూరి



నల్గొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం రైతు సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి అన్నారు. రైతుల రుణమాఫీ చేయకపోవడంతో వారిపై రుణభారం పెరిగి ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డారు. సీపీఎం రాష్ట్ర సభ ఆదివారం నల్గొండలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం మతఘర్షణలు ఎక్కువయ్యాయని చెప్పారు. ఎన్డీఏ పాలనలో మతోన్మాదం ఎక్కువై ప్రజాస్వామ్యం దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను భ్రమలకీ గురి చేస్తూ, హిందూ ముస్లింల మధ్య ఘర్షణలు పెట్టి వాటి ద్వారా ఓటు బ్యాంకు సంపాదించాలని అనుకోవడం మూర్ఖత్వమన్నారు. సీపీఎం సీనియర్ నేత రాఘవులు మాట్లాడుతూ..గత 4 సంవత్సరాలుగా బీజేపీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. మహారాష్ట్రలోని దళితులపై బీజేపీ దాడులకు పాల్పడుతుందని, చిన్న పిల్లల పై అఘాయిత్యాలకు పాల్పడుతూ,ఎంతో చారిత్రక కట్టడమైన తాజ్‌మహల్ మన నిర్మాణం కాదంటూ అవమాన పరుస్తున్నారని వ్యాఖ్యానించారు. బీజేపీతో లోపాయికారి ఒప్పందంతో టీఆర్ఎస్ అంటీముట్టనట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు.

చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదు

కాంగ్రెస్ నేత సి.రామచంద్రయ్య



విజయవాడ, మేజర్‌న్యూస్: కేంద్ర బడ్జెట్ తీవ్ర నిరాశ మిగిల్చిందని, కేంద్రం ఏపీకి అన్యాయం చేసిందని, ఇంత అన్యాయం జరుగుతున్నా సీఎం చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదని కాంగ్రెస్ నేత రామచంద్రయ్య ప్రశ్నించారు. గతంలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఏపీకి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు చంద్రబాబు చెప్పారని, చంద్రబాబుకు కేంద్రంపై నమ్మకం ఉంటే ఏపీకి న్యాయం చేస్తామని మోదీతో చెప్పించగలరా అని పేర్కొన్నారు. ఏపీకి జరిగిన అన్యాయంపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఎందుకు నోరు మెదపడం లేదని, పవన్‌కల్యాణ్‌కు రాష్ట్ర సమస్యలు పట్టవా అని రామచంద్రయ్య నిలదీశారు.

రాజీనామాలకు సిద్ధంగా ఉన్నాం

ఎంపీ అవంతి

అమరావతి,సూర్యబ్యూరో: కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని అందరూ భావిస్తున్నారని, అందుచేత తమ ఎంపీ పదవులకు రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎంపీ అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుందని, ఆ భేటీలో చర్చించాక సీఎం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. ఏపీకి హోదా లేకుండా ప్యాకేజీ రూపంలో అన్నీ ఇస్తామని చెప్పారని, ఇప్పుడేదీలేదని అవంతి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి అదనంగా ఏం అడగడం లేదనిఇచ్చిన హామీల మేరకు నెరవేర్చాని కోరుతున్నామని ఆయన అన్నారు. విశాఖకు రైల్వేజోన్ అంశాన్ని బడ్జెట్‌లో ఎందుకు ప్రస్తావించలేదో అర్థం కావడం లేదని, రాజీనామాలపై చంద్రబాబు నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అవంతి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

'ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయం'



అమరావతి,సూర్యబ్యూరో: ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని టీడీపీ ఎంపీ మురళీమోహన్ పేర్కొన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇదే విషయాన్ని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ సమావేశంలో చెబుతానని ఆయన అన్నారు. అణిగిమణిగి ఉంటే కేంద్రం లెక్కచేయడంలేదని మురళీమోహన్ అన్నారు. ఇటీవల కేంద్రం ప్రదేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి ప్రత్యేకత చూపలేదని, ఈ బడ్జెట్ చాలా నిరాశగా ఉందని సీఎం చంద్రబాబుతోపాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు తీవ్ర నిరాస వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

నీటిపారుదల శాఖ ప్రచారకర్తగా ఐదేళ్ల బాలుడు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ఐదేళ్ల బాలుడికి అరుదైన అవకాశం లభించింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు ప్రచారకర్తగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్లపల్లికి చెందిన నేహాల్‌ను నియమిస్తున్నట్లు ఆ శాఖ మంత్రి హరీశ్ రావు ప్రకటించారు. యూకేజీ చదువుతున్న నేహాల్.. ఎర్రమంజిల్ లోని జలసౌధ కార్యాలయంలో తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టులు, ముఖ్యమంత్రి సూచనలు, ఆయకట్టు, ఇతర ప్రయోజనాలపై అనర్గళంగా దాదాపు 20 నిమిషాల పాటు ప్రసంగించి ఆకట్టున్నాడు. నేహాల్ ప్రతిభను చూసి మంత్రి హరీశ్‌రావు, తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ ఘంటా చక్రపాణి సహా ఇతర నీటిపారుదల శాఖ అధికారులు విస్తుపోయారు. ఈ సందర్భంగా నేహాల్ ను అభినందించిన హరీశ్‌రావు.. నేహాల్ చదువుకయ్యే ఖర్చు మొత్తాన్ని నీటిపారుదల శాఖే భరిస్తుందని ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలుసుకునేందుకు అవకాశం కల్పించాలని నేహాల్.. హరీశ్ రావును కోరడం విశేషం.


'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

అక్షరం

4 సోమవారం 5 ఫిబ్రవరి 2018

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

మనసు నా స్వాధీనం.. దాన్ని మీరేం చేయలేరు



- వనం జ్వాలానరసింహారావు, హైదరాబాద్

శ్రీరాముడిని తలచుకొని దుఃఖించిన సీత, రాక్షసస్త్రీల పైన తన కోపాన్నీ, అశక్తతనూ చూపిస్తుంది. పరుషంగా మాట్లాడుతుంది. మీ నోళ్లు పట్టెతంత చిన్న-చిన్న ముక్కలుగా నాశరీరాన్ని కోసుకోండి. కత్తులతో నరకదల్చుకుంటే అలానే చేయండి. మంటల్లో వేయదల్చుకుంటే వేసికాల్చండి. మీ ఇష్టం వచ్చినట్లు మీరుచేయండి. నేనైతే మీమాట వినను. ఎందుకు మీకీమిడిసిపాటు? గర్వం? నాదేహం మీవశం. ఏమైనా చేసుకోండి. మనసు నాస్వాధీనం....దాన్ని మీరేమీ చేయలేరుకద! అని తెగేసి చెప్పి మళ్లీ రామధ్యానం లోకిపోయి ఈవిధంగా అనుకుంటుంది.

రామచంద్రమూర్తి నన్ను ఉపేక్షించడానికి కారణమేంటి? ఆయన దయాగుణం లేనివాడా? కాడే! నీ వాడినన్న ప్రతివాడిని, వాడిలో ఎన్ని దోషాలున్నా పట్టించుకోకుండా మంచి గుణాలను స్వీకరించేవాడుకదా! ఇట్టివాడు నా దోషాలను ఎందుకెంచుతాడు? ఇంతకాలం తనసేవ చేస్తున్న నన్నుమరవడం ఎందుకు? తనపైన విశ్వాసమున్న వారికెవరికైనా, ఏ దుఃఖం కలిగినా, అదితనకు కలిగినట్లే భావించి బాధపడే రాముడు, తనకొరకై అడవుల పాలైనదాని విషయంలో బాధపడకుండా వుండగలడా? ఇతరుల అభివృద్ధి కోరి, ఇంకా ఎవరెవరిని బాగుపరచాలా అన్న ధ్యాసతో సర్వజనుల శాంతి, సౌఖ్యాలు కోరి, వారికి ముక్తినిచ్చేవాడు, నామేలుకూడా కోరడా? పధ్నాలుగువేల రాక్షసులను చంపి జన స్థానాన్ని హతస్థానాన్ని చేసాడు ఒక్కడే. సామర్థ్యం కొరవై వూరుకుంటాడా? ఆయన దయ రాకపోవటానికి నాదురదృష్టమే కారణమై వుండాలి.(ఇలాంటి భావన నిజమైన భక్తుడికే కలుగుతుంది. భగవత్ కటాక్షం తనకు కలగలేదని భగవంతుడిని తప్పు పట్టడు. ఆ యోగ్యత తనకింకా కలగలేదనే అనుకుంటాడు. తనలోని లోపాలను సరిదిద్దుకొని, చేయాల్సిందంతా చేసి, అన్ని ప్రయత్నాలూ చేస్తాడు. అయినా తాను పూర్ణభక్తి సంపాదించుకున్నానని గానీ, భగవంతుడే కఠినుడై అనుగ్రహించలేదనిగానీ అనుకోడు. ఎవడు పూర్ణ భక్తుడనని అనుకుంటాడో, వాడు నిజమైన భక్తుడు కాదు. నిజమైన భక్తుడు, ఇంకా, ఇంకా, భాగవత సేవ చేయలేకపోయానే! అని విచారిస్తాడు. భగవత్ సేవ చేయలేక పోయానే అని అసంతృప్తి చెందుతాడు. భగవత్ కైంకర్యం చేస్తూనే వుంటాడు. ఇది భక్తుడి స్వభావం.) రాముడిని ధ్యానం చేస్తూ పరిపరివిధాలుగా అనుకుంటుంది సీత. రామచంద్రమూర్తి శక్తిచాలక తనను రక్షించడానికి



రాలేకపోవడం నిజంకాదని, దానికి కారణాలను వెతుకుతుంది. నన్నీ ప్రకారం బాధపెట్టున్న ఒక అల్పుడు, బలహీనుడూ, అయిన రావణుడిని చంపడానికి ఎందుకు రావడంలేదు? నాకొరకేకదా ఖర-దూషణులను చంపాడు. ముఖా-ముఖి తలపడ్డారుకాబట్టే వాళ్ళందర్నీ చంపగలిగాడా? సముద్రమధ్యంలో వుండి కనపడడంలేదు కనుక, రావణుడిని చంపడంలేదా? లంక సముద్రంలో వున్నా, ఇతరులకు రావడం అసాధ్యమైనా, ముల్లోకాల్లో తిరుగులేని రామ బాణాలకు సముద్రం ఎట్లా అడ్డమౌతుంది? నామీద ప్రేమ వున్నవాడు, ఎన్నో ఆపదలనుండి రక్షించినవాడు, నేడు దయ తప్పికానీ, శక్తిచాలక కానీ, వూరుకున్నాడని అనుకోలేము. మరెందుకు వూరుకున్నాడు? నేనెక్కడ వున్నానో ఆయనకు తెలిసుండక పోవచ్చు. అంతేకాని, తెలిస్తే పౌరుషమున్న ఆయన తన భార్యను ఇతరులు ఎత్తుకునిపోతే ఆ అవమానాన్ని ఎట్లా సహిస్తాడు? పోనీ అసలే తెలియదా అందామంటే, అదీనిజంకాదు. జటాయువు బ్రతికుంటే, నాజాడ చెప్పే వుంటాడు అనుకుంటుంది.

జటాయువును తలచుకోగానే ఆయన ధైర్యసాహసాలు గుర్తుకొచ్చాయి సీతకు. వీరుడైన జటాయువును రావణుడు చంపి వుండవచ్చుగాక! అతడు వృద్ధుడై వుండికూడా ఎంతో సాహసం చేసాడు. నిరాయుధుడైనా, ద్వంద యుద్ధంలో తన పరాక్రమాన్నంతా చూపాడు. వీడిని విడిచిపెట్టలేదు. ఇంకా ఎంతో చేసేవాడు. నా దురదృష్టం చేత వాడికి కాలం కలిసిరాలేదు. అనుకుంది సీత.

నేను లంకలో వున్నానని మాటమాత్రంగా తెలిసినా శ్రీరాముడు అమిత కోపంతో రాక్షసుడనేవాడు లంకలో లేకుండా చేయడా? ఈక్షణంలో సముద్రంలో నీళ్లన్నీ ఇంకి పోయేటట్లు చేసి దుమ్ములేపేవాడే. వీడిమానం, ప్రాణం, లంక అనేవి లేకుండా రూపుమాపేవాడే. కాబట్టి, ఇంకా ఇప్పటిదాకా, రాముడికి నా జాడ తెలియలేదనే అనుకోవాలి. ఊరూ-పేరూ లేకుండా, ఎప్పుడీ రావణుడిని, శ్రీరాముడు చంపుతాడో, అప్పుడు, ఈరాక్షసస్త్రీలు నేనేడుస్తున్నట్లే, లబో-దిబోమని ఏడుస్తారుకదా! యావజ్జీవం విధవలై ఏడుస్తారుకదా!

రామచంద్రమూర్తికి జటాయువు నా వార్త చెప్పకముందే మరణించాడనుకుంటే, ఇంకే విధంగానైనా ఆయనకు నావార్త తెలవకుండా వుంటుందా? చచ్చిపోయిన జటాయువైనా ఆయనకు కనిపించి వుండాల్సిందే! నేనుపారేసిన ఆభరణాలన్నా ఆయనకు కనిపించి వుండాల్సిందే! ఈగుర్తులతో నన్నెవడో రాక్షసుడు ఎత్తుకునిపోయాడని ఊహించవచ్చునే! ఎవరీ రాక్షసుడని ఆరాతీసి వుండాల్సిందే! వానరుల ముందు సొమ్ములు వేసానుకదా, వారైనా చెప్పాల్సిందే! ఎట్లైనా నేనిక్కడ వున్నానని తెలుస్తుంది. తెలవగనే ఇక్కడకు రావడం తథ్యం. రామలక్ష్మణులు ఇక్కడకురాగానే రాక్షసులందరూ చెల్లాచెదరై, పారిపోవాల్సిందేకాని, క్షణం కూడా ప్రాణాలను కాపాడుకోలేరు. వీడి నగరమంతా వల్లకాడై పోతుంది.

ఇలా ధ్యానంలో మునిగి అనుకుంటున్న సీత తనకెదురుగా వున్న రాక్షస స్త్రీలనుద్దేశించి: నాకోరిక నెరవేరుతుంది. మీ చెడ్డ పనులవల్ల మీరే చెడిపోతారు. ఇదినిశ్చయం. నేనిప్పుడు చెప్తున్నది నిజమయ్యే రోజు దగ్గరలోనే వుంది. అప్పుడు తెలుస్తుంది నేను చెప్పినమాటల్లోని విలువ. లంకావురం పాడైపోయే లక్షణాలెన్నో కనపడుతున్నాయి. ఈవూరు కాంతిహీనమై పోవడం ఖాయం. ఇతరులు చొరబడలేని ఈవురం అనతికాలంలో, బాలవిధవలా, అందహీనమవుతుంది. ఎంతోకాలం బాగుండాల్సిన ఈవూరు, వ్యభిచారాలు ఎక్కువైన కారణాన, పతిహీనై పాడైపోతుంది. పతి ఐన రావణుడు చచ్చిపోవడంతో, లంకంతా, పుణ్య-శుభ కార్యాలులేక, పండుగలు-పబ్బాలు చేసుకోక, పసువు-కుంకుమ-గంధం-కాటుక-కమ్మలు-పాపిడిలాంటి శుభలక్షణాలు పోయి, విధవలాగా, విధవలకు నిలయమై పోబోతున్నది. రామబాణాగ్నిలో కాలిపోయి, కాంతిహీనమై, చచ్చిన రాక్షసులతో నిస్సందేహంగా పాడైపోతుంది చూడండి.

అనాఘ్రాత పుష్పం !!



చెప్పు అతను కనిపించాడా..
చెలికాడికి నా గుండె ఘోష
వినిపించావా...
కొండలూ..లోయలూ
సముద్రాలు..అనంతాకాశం
పాతాళం అన్నీ శోధించావా...

ఊహలకొలిమిలో తప్తమవుతున్న
అనాఘ్రాత పుష్పాన్ని
తన ఊహల సరస్సుదావున
నిరీక్షంచే జల విహంగాన్ని

తన జాడకై చూపుల పతంగినై
నింగిదారుల వెదికే వెర్రి
మాలోకాన్ని.
నా మనో సామ్రాజ్య సింహాన్నాన్ని
అధిష్టంచే నా రాకుమారుడు
పంచ కల్యాణిపై పరుగులు పెడుతూ
నా కోసం పరితపిస్తూ
నాకై అశ్రులు చాస్తూ
రావడం తారసిల్లిందా...
మేఘాల తేరుపై
తటిల్లతలా హఠాత్తుగా
నా సాన్నిధ్యంలో
ప్రత్యక్షమవుతాడంటావా...

నా ప్రియ కీరమా...
నాకై అందివచ్చిన స్నేహ వరమా...
అతను వస్తాడు కదూ
ప్రేమగా తన బాహువుల మధ్యకు
నన్ను అవురూపంగా
అపరంజి బొమ్మలా స్వీకరిస్తాడు
కదూ... చెప్పవూ....
ని రెక్కల వింజామర వీవనలతో
నా హృదయం సాంత్వన
పొందుతుంది

గరికపాటి మణీందర్
99483 26270

అంత్యక్రియలు



వాడు
పైత్యాన్ని విచ్చలవిడిగా నింపేసి
భవితను గింగిరాలు తిప్పుతుంటాడు
అయినవాళ్ళు కసిరికొట్టినా
అంతా నాయిష్టమంటూ
అమ్మతనాన్ని అమ్మకానికి పెడతాడు
కామవు సెగలు ఎగిసిపడుతుంటే
కొవ్వెక్కిన మదాన్ని లోకమంతా
అంటిస్తాడు
మోహవు మత్తుని ప్రపంచానికి వూసి
వూనకం తెప్పిస్తాడు
ఉన్మాదానికి లెన్సులు బిగించి
కైపెక్కిన కెమేరాలతో
కొన్ని జానలు బెత్తలు
మరికొన్ని మడతలు
ఇంకొన్ని లోతులు ఎత్తులు
కొలతల కోలమానంలో
తవ్విపోసిన స్రావాల్లో
కాసులేరుకునే కసాయితనమతనిది
వాడిది
ఉద్రేకంలో ఊపిరాడక
కళ్లుతేలేసే యువతను
కాలరాసే కరుకుదనం
ఆవేశమో అవసరమో
దైన్యమో దేభ్యమో
రాత్రి పగలూ ఒక్కతీరుగా
నరాలపోగుల్ని మెలితిప్పి
అనువణువుని విస్ఫోటం చేయటమే
తెలుసుమోసపూరిత దృశ్యకావ్య
కలుగుల్లో ముఖాలతో పనేముంది
మెరిసే అంగాంగాల జిలుగులు తప్ప
లౌక్యం నేర్చిన కర్కోటకుడిలో
డబ్బువాసన గుప్పుమంటోంది
యిప్పుడు
వికృత ఆలోచనల విందుకి
ఎగబడ్డ కోట్ల జనం కవాతుల్లో
పీలికపైన శరీరాలెన్నో
ప్రాణమున్న శవాలెన్నో
కన్నీళ్ళల్లోనూ బూతును వెతుక్కునే
లాజిక్కుల దగుల్బాజీకి
కాసేపట్లోఅంత్యక్రియలు
పాడెను సిద్ధం చేయండి

లాస్యప్రియ . కుప్పా
9640551664

దూరాల్ని తాకుతున్నా...



ఆ దారి పరుగందుకుంది
నా కన్నా వేగంగా దుసుకుపోతూ...
దగ్గరవి వెనక్కు పోతున్నాయి
దూరానివి ముందుకు పోతున్నాయి!
నేను మాత్రం ఒకే చోట
కూర్చున్నా...

నా చూపులే దూరాల్ని
తాకుతున్నాయి!
సెకెండ్లు నిమిషాల్లా గడుస్తున్నాయి!
నిమిషాలు గంటల్లా గడుస్తున్నాయి!
నేను మాత్రం అక్కడే కూర్చున్నా...
ఎంతకీ చేరుకోలేకపోతున్నా...

నాతో పాటు ఆలోచనలూ
వస్తున్నాయి!
మనసు నెచ్చెలిని ఎప్పుడెప్పుడు
చేరుకోవాలని ఒకటే కుతూహల
పడుతోంది!
గంపెడు ఊసుల్ని వూలుగా మార్చి
తీసుకుపోమని ఈ ప్రయాణమన్నది!

రానేవచ్చింది చేరుకునే సమయం!
మొదటిసారి కలుస్తున్నట్టు
కొత్తగా గుండెదడ ఏక్కువైంది!
నెచ్చెలి చిరునవ్వు చూసిన నాకు
వేయి ఏనుగుల బలమొచ్చిందేమో...
తన ప్రేమకు ఫిదా ఐపోయింది!
నాతో పాటే తెచ్చిన ప్రేమ పుష్పాలు
తన సిగలో మా ప్రేమకు
ప్రతిరూపంగా నిలిచాయి!!

లక్ష్మీనరసింహ...

ఆచార్య కొలకలూరి ఇనాక్
'మునివాహనుడు' నాటకంపై సమీక్షా వ్యాసరచన

కీ॥శే॥ శ్రీ యం.బాలనాగయ్యగారి 17వ వర్ధంతి సందర్భంగా వారి పేరున ఇచ్చే స్మారక వ్యాస రచనా పురస్కారం-2018ని పద్మశ్రీ గ్రహీత, జ్ఞానపీఠ్ మూర్తి దేవి, తెలుగు భారతి స్వీకర్త, పూర్వ ఉపాధ్యక్షులు, శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయం, తిరుపతి, పూర్వ అధ్యక్షులు, శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాల యం కళాశాలలు, అనంతపురం, ఆచార్య కొలకలూరి ఇనాక్ కలం నుండివెలువడిన 'మునివాహనుడు' నాట కంపై సాహితీకిరణం సౌజన్యంతో ఉత్తమ సమీ క్ష వ్యాసం రచించిన రచయితలకు ప్రథమ బహుమతిగా రూ. 1500/-, ద్వితీయ బహుమతిగా రూ॥ 1000/-, తృతీయ బహుమతిగా రూ॥ 500/-, నగదు పారితోషికంతో పాటు జ్ఞాపికనూ ప్రదానం చేస్తారు. ఇందుకోసం ఔత్సాహిక రచయితలు తమ వ్యాసాన్ని మూడేసి ప్రతులుగా పంపాల్సి ఉంటుంది. బహు మతి పొందిన వ్యాసాలతో పాటు అర్హమైన వ్యాసాలు నుప్రచురింబోయేపుస్తకంలో ముద్రితమవుతాయి. పోటీలో పాల్గొనేవారు వ్యాసప్రతులతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను జతపర్చి పంపాలి. ఎంపికలో న్యాయనిర్ణేతలదే తుది తీర్పు. ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తంలకూ తావులేదు. ఒక్కొక్క రచయితా ఒక వ్యాసం మాత్రమే పంపించాలి. గతంలో వ్రాసి నవ్యాసాలుగానీ, ప్రసంగ పాఠాలు గానీ పోటీకి పనికి రావు. పురస్కారం లభించినరచయితలు 09.06. 2018వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే సభలో స్వీకరించవలసి ఉంటుంది. రచయితలు వారి వ్యాసాలప్రతులు సాహితీకిరణం, ఇం. నెం. 11-13-154, రోడ్ నెం.3, అలకాపురి, హైదరాబాద్-500102 చిరునామాకు 31. 03.2018వ తేదీలోగా పంపాలి.



వ్యాసరచన, కవితల పోటీలు

ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా
జాతీయ స్థాయి కవితల పోటీలు

మార్చి21న ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా "వంతెన" కవిత్త బులిటిన్ ఆధ్వర్యంలో కవితల పోటీలు నిర్వహిస్తోంది. సామాజిక స్పృహ కలిగిన కవితలకు ఆహ్వానం. నిడివి 25 పంక్తులకు మించరాదు. ప్రవేశ రుసుంరూ.100లతో పాటు ఒకరు ఒక కవితను మాత్ర మే పంపాలి. ఎంపికైన కవితలకుప్రథమ బహుమతిగా రూ. 3000లు, ద్వితీయ బహుమతిగా రూ.2000లు, తృతీయ బహుమతి : రూ.1000లు, మరో రెండు కవితలకు : రూ.500ల చొప్పున అందిస్తారు.భాష, శిల్పాలఅల్లికకు ప్రాధాన్యత ఉంటుంది. బహుమతి పొందిన కవితలతో పాటు మరికొన్ని కవితలు ఎంపిక చేసి ప్రత్యేక కవిత బులిటిన్‌లో ప్రచురిస్తారు.పంపించ వలసిన చిరునామా : 'వంతెన ' కవిత్వ బులిటిన్, కేరాఫ్. అమూల్యాచందు కప్పగంతు, డోర్ నం.29-27-23, సూర్యనారాయణ వీధి, సూర్యారావు పేట, విజయవాడ-2. చిరునామాకు కవితలు పంపించడానికి ఆఖరు తేదీ ఫిబ్రవరి 28, 2018 అందేలా పంపించాల్సి ఉంటుంది.

దేహంగురించి



పచ్చని అరటాకులా నిగనిగలాడిన
దేహం
కళ్లాపి కరువైన వాకిలిలా పొక్కిలి
కాక మానదు
దేహం పనిముట్టు మాత్రమే
వాడినకొద్దీ అరిగిపోతుంది!
తుదకు ఐసుకరిగిపోయినట్టు
మట్టిలోకి చేరి కాయం మాయంకాక
తప్పదు!

దేహంలో గుండెచిలుక లేకపోతే
అది ఒట్టికట్టే
కండలు కొండల్లా పెరిగినా
లాభంలేదు
ఊపిరిచక్రమే నడిపించకపోతే
దేహం ఓ తోలుబొమ్మే
ప్రపంచమే ఓ తోలుబొమ్మల సంత!

తనువు ఓ ఎర
మోహవువలలో బందీని చేస్తుందది
దేహంపై ఆశలు పెంచుకున్నకొద్దీ
మాయచెరనుంచి విముక్తం కాలేము
యవ్వనవేళ దేహానికి
కొమ్ములుంటాయి
పడమటికొసన కొమ్ములు
రాలిపడిపోతాయి!

దేహం నిజంలా కనిపించే అబద్ధం
అబద్ధంలా కనిపించని నిజం
మనం నిజాన్ని ద్వేషించి అబద్ధాన్ని
ప్రేమిస్తాం
దేహాలనే కొలుస్తూ తలుస్తూ వర్ణిస్తూ
కామిస్తూ
నెత్తిమీది పొద్దునంతా
ఖర్చుపెట్టేస్తాం!

దేహంపై ముడతలముగ్గు
మొలుస్తుంది
అప్పటినుంచి రోజురోజుకి
శరీరంమీద మోజు కొవ్వొత్తవుతుంది
అప్పటి నుంచే నీముందు
అద్దం మాట్లాడ్డం
మొదలుపెడుతుంది
ఓ జీవితకాలంలో ఒక్కసారైనా
మనసుని చూసుకోలేనితనం
గురించి!!

మెట్టా నాగేశ్వరరావు

తరాల మా జాతర



తరాలుగా
మా జాతర
తండోపతండాలుగా మా జనం
రాజ్యంపై విరుచుకుపడ్డ
మా అమ్మల కొలువుకై
మాహక్కులకై
అశువులుబాసిన యోధుల యాదిలో
గద్దెల పై కొలువైనవీరులకై
కదిలివచ్చే అడవిబిడ్డలు
ప్రాంతాలకతీతంగా
విగ్రహారాధన మాకుతెలీదు
చెట్టుకి మొక్కినం
నదిని మొక్కినం
కట్టని మొక్కినం
ప్రకృతియే మాదైవం
మా బతుకుల వెలుగునింపినోళ్ళు
మా కళ్ళల్లో తరాలు మారినా పదిలం
మా బంగారం మాచేతుల్లో
రూవుదిద్దుకున్న బెల్లం
మా తల్లులకు నైవేద్యం
వనంలోనే మాతల్లులు కుశలం
జనారణ్యంలో ఇమడలేక
అడవిదారిన మా తల్లులు
మేమే మోస్తాం
మేమే ఊదుతాం
మేమే ఆడుతాం పాడుతాం
మాభాషలోనే వూజిస్తాం
మా సంస్కృతినే
నాశనం చేసే కుట్రలు
వ్యాపారీకరణ దిశగా
మా జాతరని దారితప్పిస్తుంట్రు
మాజనంలో తారతమ్యాల్లేవు
అందరమూ గల్సి సాగుతాం
విఐపి వివిఐపి లంటూ
ఎవరెవరో మాఇలాకాలో
మమ్మల్నే నిలిపేసి
మా గద్దెలకే రంగులు వూస్తుంట్రు
వనమే మా నెలవు
మాపండుగల మమ్ము చేసుకోనింౌ్రడి
మీ కోట్లకి కోటిదండాలు
సాంస్కృతిక విధ్వంస రచన మేమెరిగినం
వద్దుబాబోయ్ వద్దు
మా జాతరని హైజాక్ చేయకండి
వనజాతర జనజాతర
జనముండే దాకా స్వేచ్ఛగా
సాగు

- గిరిప్రసాద్ చెలమల్లు
9493388201

మనకు తెలియని తిరుమల విశిష్టతలు



గుడి లోపలికి వస్తున్న మహద్వారానికి కుడివైపున వెంకటేశ్వరస్వామి వారిని తలపై అనంతాళ్వారు కొట్టిన గుణపం ఉంది. చిన్నపిల్లాడి రూపంలో ఉన్న స్వామి వారిని ఆ ఇనుప కడ్డీతో కొట్టడంతో స్వామివారి గడ్డంపై గాయమై రక్తమొస్తుంది. అప్పటి నుంచే స్వామి వారి గడ్డానికి గంధం పూయడము అనే సాంప్రదాయం మొదలు అయ్యిందని చెపుతారు

వెంకటేశ్వర స్వామి విగ్రహానికి నిజమైన జుట్టు ఉంటుంది. అస్సలు చిక్కు పడదు అని అంటారు.

తిరుమలలో ఆలయం నుండి 23 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామం నుంచి స్వామికి వాడే వూలు తెస్తారు. అక్కడే తోటలు ప్రత్యేకంగా పెంచుతున్నారు. అలాగే గర్భ గుడిలో ఉండే ప్రతీది ఆ గ్రామం నుండే వస్తుంది. పాలు, నెయ్యి, వూలు, వెన్న తదితర అన్నీ. ఆ గ్రామస్థులకు తప్ప ఇతరులకు ఇక్కడి పూదోటలలోకి ప్రవేశం లేదు. శ్రీవారి సేవల విషయంలో తరతరాల నుంచి వస్తున్న ఆచారాలను నుసరించడంలో ఆ గ్రామస్థులు చాలా పద్ధతిగా ఉంటారు.

స్వామివారు గర్భగుడి మధ్యలో ఉన్నట్టు కనిపిస్తారు కానీ నిజానికి ఆయన గర్భగుడి కుడివైవునకు ఉంటారు. బయటి నుండి గమనిస్తే ఈ విషయం మనకు తెలుస్తుంది. స్వామివారికి ప్రతీరోజూ క్రింద పంచె, పైన చీరతో అలంకరిస్తారు. దాదావు 50 వేల ఖరీదు చేసే సేవ ఒకటి ఉంటుంది. ఆ సేవలో పాల్గొన్న దంపతులకు చీరను స్త్రీకి, పంచె పురుషునికి ఇస్తారు. చాలా తక్కువ టిక్కెట్స్ అమ్మే సేవలివి

గర్భగుడిలో నుండి తీసి వేసిన వూలు అవీ అన్నీ అసలు బయటికి తీసుకురారు. స్వామి వెనకాల జలపాతం ఉంటుంది. అందులో వెనక్కి చూడకుండా విసిరి వేస్తారు. స్వామి వారికి వీవు మీద ఎన్ని సార్లు తుడిచినా తడి ఉంటుంది. అలాగే అక్కడ చెవి పెట్టి వింటే సముద్రవు ఘోష వినిపిస్తుంది.

స్వామివారి గుండె మీద లక్ష్మీదేవి ఉంటుంది. ప్రతీ గురు వారం నిజరూప దర్శనం సమయంలో స్వామివారికి చందనంతో అలంకరిస్తారు. అది తీసివేసినప్పుడు లక్ష్మీ దేవి అచ్చు అలానే వస్తుంది. దాన్ని ప్రత్యేకంగా టిటిడి అమ్మకానికి ఉంచుతుందని, దీని ఖరీదు వేలల్లో పలుకుతుందని భక్తులు చెప్తారు.

చనిపోయినప్పుడు వెనక్కి చూచూడకుండా ఎలా కాలుస్తారో, అలాగే స్వామివారికి తీసేసిన వూలు మరియు అన్ని పదార్థాలూ అదే విధంగా పూజారి వారు వెనక్కి చూడకుండా స్వామి వెనక వేసేస్తారు. ఆ రోజంతా స్వామి వెనక చూడరు అని అంటారు. ఆ వూలు అన్నీ కూడా తిరుపతి నుండి ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉన్న వేర్పేడు (కాలహస్తికి వెళ్ళేదారిలో) దగ్గర పైకి వస్తాయి.

స్వామివారి ముందర వెలిగే దీపాలు కొండెక్కవు. అవి ఎన్నివేల సంవత్సరాల నుండి వెలుగుతున్నాయో కూడా ఎవ్వరికీ తెలీదు.

1800లో గుడిని పన్నెండు సంవత్సరాల పాటు మూసివేసి ఉందని, ఎవరో ఒక రాజు పన్నెండు మందిని గుడి దగ్గర తప్పు చేసినందుకు గానూ హతమార్చి గోడకు వేలాడదీశాడని,. ఆసమయంలోనే విమాన వెంకటేశ్వర స్వామి వెలిసింది అంటారు.



అత్యధిక పారితోషికం అందుకుంటున్న టీవీ నటీమణుల్లోనూ ప్రియాంక

అంతర్జాతీయ స్టార్ ప్రియాంక చోప్రా మరోసారి ప్రపంచంలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న టీవీ నటీమణుల జాబితాలో చోటు సంపాదించింది. ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన జాబితాలో ఈ సారి కూడా ఎనిమిదో స్థానంలో నిలిచి టాప్ 10లో మరోసారి నిలిచింది. జూన్ 1, 2016 నుంచి జూన్ 1, 2017 మధ్య కాలంలో టీవీ కార్యక్రమాల ద్వారా ప్రియాంక 10 మిలియన్ డాలర్లు సంపాదించినట్లు ఫోర్బ్స్ పేర్కొంది. ఇందులో 50 శాతానికి పైగా ఆదాయం ప్రకటనల ద్వారానే పొందినట్లు తెలిపింది. 'క్వాంటికో' టీవీ సిరీస్ ద్వారా హాలీవుడ్ బుల్లితెర మీద అడుగు పెట్టిన ప్రియాంక, కొద్దికాలంలోనే తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.

ప్రస్తుతం ఈ టీవీ సిరీస్‌కు సంబంధించిన మూడో సీజన్ షూటింగ్‌లో ఇటీవల ప్రియాంక పాల్గొంటోంది. ఈ జాబితాలో ఈసారి కూడా కొలంబియా నటి సోఫియా వెర్గారా 41.5 మిలియన్ డాలర్ల సంపాదనతో మొదటి స్థానంలో నిలిచింది. గత ఆరేళ్ల నుంచి సోఫియా వెర్గారా మొదటి స్థానంలో ఉంది. ఈమె నటిస్తున్న 'మోడ్రన్ ఫ్యామిలీ' టీవీ సిరీస్‌కు అమెరికాలో మంచి పేరుంది. ప్రియాంక మరిన్ని హాలీవుడ్ టీవీ సీరియల్స్, రియాల్టీ షోల్లో నటించాలని నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.



రెండంకెల అభివృద్ధి ఎక్కడ?

● మూడేళ్ల క్రితం రెండంకెల వృద్ధి సాధ్యమన్న ఆర్థిక సర్వే ● నాడు సర్వేను తయారు చేసిన అరవింద్ సుబ్రమణియన్ ● 2018 నాటికి 10 శాతం వృద్ధి సాధ్యమని వెల్లడి ● ఇప్పటివరకూ దరిదాపులకు కూడా చేరని ఆర్థిక వృద్ధి రేటు ● అదే విషయాన్ని ఆయన వద్ద ప్రస్తావించిన మీడియా ● 'ష్టఫ్ హ్యాపెన్స్' అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ● బ్యాంకులను అమ్ముకోవాలంటూ ఉచిత సలహా ● అరవింద్‌పై విమర్శలు



న్యూఢిల్లీ: భారత ఆర్థిక సలహాదారుడు అరవింద్ సుబ్రమణియన్ గత సోమవారం పార్లమెంట్‌కు సమర్పించిన 2017-18 ఆర్థిక సర్వే చప్పగా ఉంది. జీడీపీలో రెండంకెల అభివృద్ధి సాధించడం అందుబాటులోనే ఉందని, మరికొంత కాలంలోనే అది సాకారమవుతుందని ఇదే అర్వింద్ సుబ్రమణియన్ 2014-15 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన తన తొలి ఆర్థిక సర్వే నివేదికలో వెల్లడించారు. అది ఇప్పటికి సాధ్యంకాకపోగా వచ్చే ఏడాది జీడీపీ వృద్ధి రేటు ఆశాజనకంగా ఉంటుందని, అది ఏడు నుంచి ఏడున్నర శాతం వరకు ఉండవచ్చని చెప్పారు.

మూడేళ్ల క్రితం చెప్పిన రెండంకెల అభివృద్ధి ఎందుకు సాధ్యం కాలేదని ఆయన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, 'ష్టఫ్ హాపెన్స్' అంటూ బాధ్యతారహితంగా సమాధానం చెప్పారు. ష్టఫ్ హాపెన్స్ అనేది ఆంగ్లంలో క్రూరమైన నానుడి. స్థూలంగా దీని అర్థం 'కొన్ని జరుగుతాయి, కొన్ని జరగవు అంతే. ప్రత్యేక కారణాలంటూ ఉండవు'. బాధ్యతాయుతమైన పదవులో ఉన్న వ్యక్తి నుంచి ఇలాంటి సమాధానాన్ని ఆశించలేం. ఆశించిన ఆర్థికాభివృద్ధి సాధించక పోవడానికి కారణం పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ నిర్ణయాలు బెడిసికొట్టడమేనన్నది అందరికీ తెల్సిందే. అయితే వాటి ప్రభావం మరెంతో కాలం ఉండదని, అప్పటికే ఆర్థిక వ్యవస్థ వాటి ప్రభావం నుంచి బయట పడిందని సుబ్రమణియన్ స్పష్టం చేశారు.

అంతర్జాతీయంగా పెరుగుతున్న చమురు ధరల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై ఉండొచ్చని ప్రధాన ఆర్థిక సలహాదారు చెప్పారుగానీ, దానికి అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించలేదు. పెట్టుబడుదారులకు భారంగా పెరిగిన వడ్డీ రేట్ల గురించిగానీ, భారతీయ బ్యాంకుల్లో ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయిన రుణాల మొత్తాలను ఎలా రాబట్టుకోవాలో సూచించలేదు. ఆర్థికంగా మరీ భారమైన ఇండియన్ ఎయిర్‌లైన్స్‌ను, భారమవుతున్న బ్యాంకులను అమ్ముకోవాలంటూ ఉచిత సలహా మాత్రం ఇచ్చారు. జీఎస్టీతో ఆర్థిక రంగం ముందుకు దూసుకెళుతుందని, జనధన్ యోజన, ఆధార్ లాంటి పథకాలు దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలవుతాయని గతంలో ఊదరగొట్టిన సుబ్రమణియన్ ఈ రోజున వాటి గురించి మాట మాత్రంగాను ప్రస్తావించలేదు. వ్యవసాయంపైనా వాతావరణ పరిస్థితులు ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన వాటిని ఎలా ఎదుర్కోవాలో సూచించలేదు. ఎన్నికల సంవత్సరంలో వస్తున్న ఆర్థిక సర్వే కనుక అన్ని రంగాల అభివృద్ధికి సమతౌల్య ప్రణాళికతో ఆర్థిక సర్వే ఉంటుందని భావించిన భారతీయులకు సుబ్రమణియన్ ఆశాభంగమే కలిగించారు. అప్పటికే చక్రం కింద నలిగిన చెరకు గెడను చప్పరించినట్లుగా చప్పచప్పగా ఉంది ఆయన నివేదిక.

క్రిప్టో కరెన్సీ ప్రకటనలపై ఫేస్‌బుక్ నిషేధం

● బిట్ కాయిన్ బూమ్‌లో సానుకూలత ● ప్రస్తుతం ఇబ్బడిముబ్బడిగా క్రిప్టో కరెన్సీలు ● ప్లే స్టోర్లో కుప్పలుతెప్పలుగా నకిలీ జియో కాయిన్ యాప్‌లు ● వర్చువల్ కరెన్సీ గురించి రిలయన్స్ ప్రకటించగానే పుట్టుకొచ్చిన యాప్‌లు ● ఇన్‌స్టాల్ చేసుకునే ముందు ఒకసారి సరిచూసుకోండి ● ఇంకా విడుదల కాని అధికారిక యాప్ ● ఏడాదిలోగా క్రిప్టో కరెన్సీల వినియోగాన్ని నియంత్రిస్తామంటున్న కేంద్ర ప్రభుత్వం




న్యూఢిల్లీ: ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియని క్రిప్టో కరెన్సీ బిజినెస్‌ను నియంత్రించేందుకు సోషల్ మీడియా దిగ్గజం నడుం కట్టింది. గతంలో బిట్ కాయిన్ బూమ్ సమయంలో వర్చువల్ కరెన్సీ లావాదేవీలకు సానుకూలంగా స్పందించిన ఫేస్‌బుక్ వర్గాలు.. ప్రస్తుతం కుప్పలుతెప్పలుగా వచ్చిపడుతున్న క్రిప్టో కరెన్సీల కారణంగా వారి నిర్ణయాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా దీన్ని నియంత్రించేందుకు ఫేస్‌బుక్‌తో పాటు తమ ఇతర మాధ్యమాలైన ఇన్‌స్టాగ్రామ్ ఆడియన్స్ నెట్‌వర్క్‌లలో కూడా క్రిప్టో కరెన్సీ ప్రకటనలపై నిషేధం విధించేందుకు యత్నిస్తోంది. ఈ మేరకు కొత్త పాలసీ విధానాలను ఫేస్‌బుక్ రూపొందించింది. క్రిప్టో కరెన్సీలను ప్రచారం చేస్తూ వచ్చే అన్ని రకాల ఆర్థిక ప్రకటనలు, తప్పుదోవ పట్టించే పోస్టులపై నిషేధం విధించబోతున్నట్లు ఫేస్‌బుక్ ప్రొడక్ట్ మేనేజ్మెంట్ డైరెక్టర్ రాబ్ లీథర్న్ తెలిపారు.

కాగా, బిట్‌కాయిన్ బూమ్ నేపథ్యంలో తాము కూడా జియో కాయిన్ పేరుతో ఓ వర్చువల్ కరెన్సీ ప్రవేశపెట్టబోతున్నామని రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనను ఆసరాగా తీసుకుని జియో కాయిన్ పేరుతో కుప్పలుతెప్పలుగా అప్లికేషన్లు పుట్టుకొచ్చాయి. ఈ పేరుతో సెర్చ్ చేస్తే ప్లే స్టోర్లో 24కి పైగా యాప్లు కనిపిస్తున్నాయి. ఇవన్నీ జియో లోగోతో, రిలయన్స్ ఇండస్ట్రీస్ పేరుతో ఉండటంతో వినియోగదారులు సులభంగా మోసపోతున్నారు. అయితే ఇవన్నీ నకిలీ యాప్‌లు అనే సంగతి గుర్తుపెట్టుకోవాలి. రిలయన్స్ వారు ఇప్పటివరకు అధికారిక యాప్‌ను విడుదల చేయలేదనే విషయం దృష్టిలో ఉంచుకుని ఈ యాప్లను డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలి. యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలనిపిస్తే రేటింగ్స్, కామెంట్లు ఒకసారి పరిశీలించండి. కొన్ని యాప్లను ఇప్పటికే చాలా మంది డౌన్లోడ్ చేసుకున్నారు. వీటిలో కొన్ని యాప్ల వైరస్లు కూడా అయిఉండొచ్చు. నకిలీ యాప్లపై నియంత్రణలు విధించినట్లు చెబుతున్న గూగుల్కి ఈ యాప్ల కనిపించలేదా? అనే సందేహాన్ని విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

ఏడాదిలోవు క్రిప్టో కరెన్సీల వినియోగంపై నియంత్రణ: క్రిప్టో కరెన్సీల వినియోగంపై ఈ ఏడాది చివరిలోవు నియంత్రణను అమలు చేస్తామని ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ తెలిపారు. క్రిప్టో కరెన్సీ నిషేధంపై ఇప్పటికే ఏర్పాటు చేసిన కమిటీ చర్యలను ఖరారు చేయనుంది. దీనికి న్యాయపరమైన చిక్కులను పరిశీలించి ఈ ఏడాది చివరి నాటికి కచ్చితంగా నియంత్రణ తీసుకొస్తాం. ఇప్పటికే ఉన్న క్రిప్టో కరెన్సీల వ్యాపారం చట్టబద్ధమైన వ్యవస్థలో ఉంటే నేరుగా విచారించవచ్చు. కానీ, ప్రస్తుతం ఉన్న బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజీలకు ఎటువంటి అనుమతులు గానీ, చట్టబద్ధత గానీ లేదు. కనీసం రికార్డులను కూడా వారు నిర్వహించడంలేదు. అని గార్గ్ తెలిపారు.

క్రిప్టో కరెన్సీలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్‌లో తెలిపారు. వీటి వినియోగాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే క్రిప్టో కరెన్సీలను నిషేధిస్తే పడే ప్రభావంపై అధ్యయనం చేయడానికి డిసెంబర్‌లో గార్గ్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. దీనిలో సెబీ ఛైర్మన్ అజయ్ త్యాగి, ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ బి.పి.కనుంగ్‌లు సభ్యులుగా ఉన్నారు.

ముంబైలో ఘనంగా నోబెల్ ప్రైజ్ సీరీస్



పూణె: ప్రతిష్టాత్మక నోబెల్ మీడియా సిరీస్‌ను సైన్స్ ఇంపాక్ట్స్ లైఫ్ పేరిట నోబెల్ మీడియా సిరీస్ 3ఎం సౌజన్యంతో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ గోవా, ముంబై, ఢిల్లీలలో నిర్వహించింది. కార్యక్రమంలో నెబెల్ లిటరేట్స్, ప్రముఖ సైంటిస్టులు, విద్యావేత్తలు, ప్రభుత్వ అధికారులు హాజరై ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న వైజ్ఞానికి శాస్త్రంపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమాన్ని గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారేకర్ ప్రారంభించారు. ఈ సదస్సులో భాగంగా ప్రత్యేక ప్రదర్శనలు కూడా నిర్వహించారు. ఇంధనవనరుల ఉత్పత్తిలో సైన్సు ప్రాధాన్యత తదితర అంశాలపై ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చర్చించారు. శాస్త్రసాంకేతికాంశాలు మానవజీవితంతో ముడిపడివున్నాయని వక్తలు తమ అభిప్రాయం వ్యక్తంచేశారు.

లాభాలకు ఊతమిచ్చే అప్‌స్టాక్స్


హైదరాబాద్: న్యూఏజ్ డిస్కౌంట్ బ్రోకింగ్ ఫర్మ్ అప్‌స్టాక్స్ ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో పెట్టుబడిదారులకు మేలైన పెట్టుబడులకు సహకారం అందిస్తుంది. ట్రేడింగ్‌లో గణాంకాల విశ్లేషణ, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల గురించి సమర్థవంతమైన నిర్వహణను కలిగివుంది. దీనికితోడు అతి తక్కువ బ్రోకరేజ్ ఫీజును వసూలు చేస్తుంది. అత్యాధునిక సాంకేతిక సహాయంతో అప్‌స్టాక్స్ పెట్టుబడిదారులకు మార్గనిర్దేశనం చేస్తుంది. ఈ సందర్భంగా అప్‌స్టాక్స్ వ్యవస్థాపకుడు మార్కెట్‌లో పెట్టుబడుల విషయంలో నష్టభయాన్ని తగ్గించేందుకు అప్‌స్టాక్స్ చేయూతనందిస్తుందన్నారు.

మిస్ ఇండియా ఆడిషన్స్‌కు ఆహ్వానం



విశాఖపట్టణం: దేశంలో ఎంతో ప్రాముఖ్యత వహించిన ఎఫ్‌బీబీ కలర్స్ ఫెమినా మిస్ ఇండియా పోటీలు విశాకపట్టణంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సరికొత్త విధానంలో ఈ 55వ ఎడిషన్ ఫెమినా మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి యువతులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. జాతీయ స్థాయి ఫైనల్ పోటీలు ముంబైలో జరగనున్నాయి. తుదిగా ఎంపికైన విజేతకు మిస్ ఇండియా కిరీటాన్ని బహూకరించనున్నారు. కాగా ఏపీ నుంచి ఎంపికై టాప్ 3 విజేతలు తదుపరి బెంగళూరులో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు. పోటీల్లో పాల్గొనాలనుకునే వారు దరఖాస్తులను పంపుకోవచ్చని ఎఫ్‌బీబీ తెలిపింది.

న్యూక్లియర్ ఎనర్జీపై పెయింటింగ్ పోటీ



హైదరాబాద్: ఎనర్జీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ న్యూక్లియర్ ఎనర్జీకి సంబంధించిన అపోహలను తొలగించేందుకు జాతీయస్థాయిలో కొనసాగుతున్న ఉద్యమంలో భాగంగా యాప్రాల్‌లోని సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్‌లో విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మొత్తం 268 మంది విద్యార్థులు పాల్గొనగా షామలి, ప్రకాష్ రెడ్డి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే ఛారెన్స్ మాట్లాడుతూ చిన్నారులలోని సృజనాత్మకత వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు దోహపడతాయన్నారు. న్యూక్లియర్ ఎనర్జీ వలన ఎలాంటి హాని ఉండదని అన్నారు.

హైదరాబాద్ వర్సిటీతో రన్నర్స్ భాగస్వామ్యం

హైదరాబాద్: నగరంలో ఫిట్‌నెస్ యాక్టివిటీకి ఎనలేని కృషి చేస్తున్న హైదరాబాద్ రన్నర్స్ తాజాగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీనిలో భాగంగా ఫిబ్రవరి 25న క్లబ్ రన్-2018ను నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ కార్యక్రమానికి వర్సిటీ విద్యార్థులు మద్దతుపలకనున్నారు. ముఖ్యంగా యువతకోసం 5కె రన్ నిర్వహిస్తున్నారు. అలాగే క్లబ్ రన్ పేరిట నిర్వహించే కార్యక్రమంలో హాఫ్ మారథాన్ చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ సపోర్టును కేర్ హాస్పిటల్ అందించనుంది. ఈ రన్‌లో పాల్గొనాలనుకుంటున్నవారు ఫిబ్రవరి 10 లోగా రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని హైదరాబాద్ రన్నర్స్ క్లబ్ తెలిపింది.

2017లో దేశాన్ని వీడిన 7,000 మంది కోటీశ్వరులు

● ఏటేటా పెరుగుతున్న వలసలు
● న్యూవరల్డ్ వెల్త్ రిపోర్టులో వెలుగు చూసిన విషయాలు

న్యూఢిల్లీ: మిలియనీర్ల (10 లక్షల డాలర్లు అంతకంటే ఎక్కువ సంపద కలిగిన వారు) వలసల విషయంలో భారత్ ప్రపంచంలోనే చైనా తర్వాత రెండో స్థానంలో ఉంది. గతేడాది 7,000 మంది మిలియనీర్లు దేశాన్ని విడిచిపెట్టి పరాయిదేశానికి తరలిపోయారు. అంతకుముందు సంవత్సరం కంటే వలసలు 16 శాతం పెరిగాయి. న్యూవరల్డ్ వెల్త్ రిపోర్ట్ ఈ మేరకు వివరాలు వెల్లడించింది. 2016లో మన దేశం నుంచి వెళ్లిన మిలియనీర్ల సంఖ్య 6,000. 2015లో 4,000 మంది ఇలా విదేశాలకు వలసపోయారు. ఇక చైనా నుంచి గతేడాది 10,000 మంది వలసపోవడం గమనార్హం. టర్కీ నుంచి 6,000 మంది, బ్రిటన్ నుంచి 4,000 మంది, ఫ్రాన్స్ నుంచి 4,000 మంది, రష్యా నుంచి 3,000 మంది విదేశాలకు తరలిపోయారు.

మార్కెట్లో వీ గార్డ్ కొత్త ఉత్పత్తులు



విశాఖపట్టణం: దేశంలో పేరొందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ సంస్థ వీ-గార్డ్ కిచెన్ అప్లయిన్సెస్‌లో భాగంగా తాజాగా రైస్ కుక్కర్లను ఆవిష్కరించింది. ఈ కుక్కర్లు 1.8 లీటర్లు, 2.2 లీటర్ల కెపాసిటీ కలిగినవని సంస్థ పేర్కొంది. ఈ కుక్కర్లను డబుల్ లేయర్ ఔటర్ బాడీతో రూపొందించినట్లు సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా వీ-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిథున్ చిత్తపల్లి మాట్లాడుతూ వి-గార్డ్ సంస్థ సరసమైన ధరలకు వినియోగదారులకు ఉత్పత్తులను అందించాలని భావిస్తుంటుంది. దీనిలో భాగంగానే రైస్ కుక్కర్లను రూపొందించి, తక్కువ ధరలకు అందిస్తున్నట్లు తెలిపారు.

ఎవరెస్ట్ సాంకేతిక మాన్యువల్



హైదరాబాద్: ప్రీ-ఇంజనీర్డ్ స్టీల్ బిల్డింగ్స్‌కు పెరిగిపోతున్న డిమాండ్‌కు మరింత వేగాన్ని అందిస్తూ ప్రముఖ ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు చెందిన ప్రీ ఇంజనీర్డ్ బిల్డింగ్ విభాగం దేశంలో తొలిసారిగి సాంతకేతిక మన్యువల్‌ను ఆవిష్కరించింది. ఈ తరహాలో మొదటిదైన సాంకేతిక మాన్యువల్‌ను హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్ట్రక్చరల్ కన్సల్టెంట్ నిపుణుల బృందం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఎవరెస్ట్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ మానిష్ సాంఘీ మాట్లాడుతూ ప్రీ ఇంజినీర్డ్ స్టీల్ బిల్డింగ్స్ భావన అనేది ఆధునిక భవనాల నిర్మాణానికి సంబంధించి అత్యంత వేగవంతమైన విధానంగా గుర్తింపుపొందిందన్నారు. దేశంలో పీఈబీ పరిశ్రమ విలువ సుమారు రూ 5 వేల కోట్లు ఉన్నదని అంచనాలున్నాయన్నారు.

పెట్టుబడులకు అనుకూలంగా అసోం



న్యూఢిల్లీ గడచిన మూడున్నరేళ్లకాలంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిందని, వ్యాపార నిర్వహణను మరింత సులభతరం చేసిందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. అసోం ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ పెట్టుబడులకు అసోం అనుకూలమైన ప్రాంతమన్నారు. అలాగే భారత్ పెట్టుబడులకు అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) భారత్‌కు తరలివస్తున్నాయని, గడచిన ఆర్థిక సంవత్సరంలో 6,000 కోట్ల డాలర్ల ఎఫ్‌డిఐ వచ్చినట్టు చెప్పారు. తమ ప్రభుత్వం అధికార యంత్రాంగ పనితీరును మరింత వేగవంతం చేసిందని, నిర్దేశిత లక్ష్యంలోవు అన్ని పథకాలు పూర్తిచేయాలని తాము కోరుకుంటున్నామన్నారు.


జెట్ ఎయిర్‌వేస్‌తో ఆడి ఇండియా ప్రచారం



ముంబై: ప్రముఖ ఆడి ఇండియా మరోమారు తన వినూత్న ప్రచారశైలికి శ్రీకారం చుట్టింది. తాజాగా ఎ5బ్రాట్ ప్యాకే పేరిట జెట్ ఎయిర్‌వేస్ బోయింగ్ 737 విమానాలలో ఎయిర్‌ప్లేస్‌వార్ప్ పేరిట ప్రమోషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపింది. దీనిలో భాగంగా వివిధ దేశీయ విమానాశ్రయాల్లోని జెట్ ఎయిర్‌వేస్ విమానాల బోర్డింగ్ పాంతాల్లో వినియోగదారులకు చేరేలా ఈ ప్రచారాన్ని సాగించనుంది. ఈ సందర్భంగా ఆడి ఇండియా హెడ్ రాహిల్ అన్సారీ మాట్లాడుతూ ఈ నూతన ఎ5 బ్రాట్ ప్యాక్ ప్రచారం యువతను లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్నాం. ఆడి బ్రాండ్ ఉత్పత్తులకు బోయింగ్ 737 విమానాలలో ప్రచారం కల్పించనున్నామన్నారు.

'ఆధార్' చుట్టూ అన్నీ చిక్కు ముడులే!

● ప్రతి భారతీయుడికీ 12 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య ● ప్రతి సంక్షేమ పథకానికీ ఆధార్‌తో లింకు ● తప్పనిసరా? అన్న సందేహాలు ● కోర్టుల ముందు చెల్లుతుందా అన్న విషయమై సందిగ్ధత ● ప్రైవసీ దెబ్బతింటోందంటున్న మానవ హక్కుల సంఘాలు ● రాజ్యాంగ ధర్మాసనం ముందు కేసు



న్యూఢిల్లీ: దేశంలోని ప్రతి పౌరుడికి 12 అంకెలు కలిగిన ప్రత్యేక గుర్తింపు నెంబరు గల ఆధార్ కార్డును తప్పనిసరి చేయడం సమంజసమా? కాదా? అసలు ఇది చట్టం ముందు చెల్లుతుందా, లేదా? ఆధార్ కార్డును బలవంతంగా పౌరులకు అంటగట్టడం పౌరుడి ప్రాథమిక హక్కులకు విరుద్ధమా, కాదా? ముఖ్యంగా పౌరుల ప్రైవసీని దెబ్బతీయడం కాదా? ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు ఆధార్ కార్డును ముడిపెట్టడంలో అర్థం ఉందా? కార్డు లేదన్న కారణంగా ప్రభుత్వ స్కీమ్‌లు వర్తించవని చెప్పడం ఎంత వరకు సమంజం? ఆధార్ పేరుతో పౌరులపై ప్రభుత్వాల నిఘా కొనసాగించడం సబబేనా? తదితర ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నాయకత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసన బెంచీ బుధవారం విచారణ ప్రారంభించింది. ఆధార్ కార్డుకు వ్యతిరేకంగా తొలి పిటిషన్ దాఖలైన ఐదేళ్ల తర్వాత ఈ విచారణ ప్రారంభమైంది. ఇంతకుముందు ఈ కేసును సాధారణ బెంచీ విచారించి ఎటూ తేల్చలేక రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించిన విషయం తెల్సిందే. అసలు ఆధార్ కార్డు ఏమిటీ? 2009లో ఈ ఆధార్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ పథకం కింద ఆధార్ ఫ్లాట్ ఫారమ్‌పై పౌరులు 12 అంకెలు కలిగిన ప్రత్యేక నెంబరును తీసుకోవాలి. ఈ సందర్భంగా వేలు ముద్రలు, నేత్ర ఆనవాళ్లు లాంటి బయోమెట్రిక్ వివరాలతోపాటు ఏ నగరం, ఏ వాడ, ఏ ఇంటిలో ఉండేది? తదితర డెమోగ్రాఫిక్ వివరాలను తప్పనిసరి అందజేయాలి. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయడం కోసం ఆధార్ కార్డును తీసుకొచ్చామని, ఈ కార్డును తీసుకోవడం తప్పనిసరేమీ కాదని, ఐశ్చికం అంటూ కేంద్రం మొదట్లో చెబుతూ వచ్చింది. ఏ గుర్తింపులేని పౌరుడికి ఇది ఒక గుర్తింపు కార్డుగా కూడా ఉంటుందని చెప్పింది.

రేషన్ బియ్యంతో మొదలుకొని అన్ని ప్రభుత్వ స్కీమ్‌లకు ఆధార్ కార్డును తప్పనిసరి చేస్తూ వచ్చాయి కేంద్రంలోని నాటి కాంగ్రెస్, నేటి బీజేపీ ప్రభుత్వాలు. ఆ తర్వాత పాన్ కార్డుకు, ఫోన్ నెంబర్‌కు, బ్యాంక్ అకౌంట్‌కు, పీఎఫ్ నెంబర్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేస్తూ వచ్చాయి. జార్ఖండ్‌లో, యూపీలో ఆధార్ లేకపోవడం వల్ల రేషన్ బియ్యం ఇవ్వక పోవడంతో ఎనిమిదేళ్ల పిల్ల, ఓ వద్ధుడు మరణించడం లాంటి సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీలోనైతే ఆధార్ కార్డు లేని కారణంగా వలస కార్మికుల పిల్లలను బడిలోకి అనుమతించలేదు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయడం కోసం తీసుకొచ్చిన ఆధార్ స్కీమ్ పేదల పొట్టగొట్టడం ఎంత దారుణం? హెచ్‌ఐవీ రోగులకు ఆస్పత్రుల్లో చికిత్సలు నిలిపివేయడం ఎంత ఘోరం?

పైగా మన ఆధార్ కార్డులకు సరైన భద్రత లేదన్న విషయం మొదటి నుంచి తెలుస్తున్నదే. కేవలం ఐదు వందల రూపాయలకు ఆధార్ డేటా బజార్‌లో దొరుకుతోందన్న విషయాన్ని ఇటీవల ఓ ఆంగ్ల పత్రిక బయట పెట్టిన విషయం తెల్సిందే. భగవంతుడు హనుమంతుడి పేరుతోనే కాకుండా కోడి, కుక్క పేరుతో కూడా ఆధార్ కార్డులు పుట్టుకొచ్చి విస్తుగొలిపిన విషయం విదితమే! అలాంటప్పుడు ఒకరి ఆధార్ కార్డును మరొకరి కార్డుగా మార్చడం ఎంత సేపు. దానివల్ల ఎంతటి తీవ్ర విపత్తులు ఉంటాయో మున్ముందు అనుభవంలోకి రావచ్చు. ఆధార్ కార్డు గోప్యతను రక్షించేందుకు పౌరుడికి ఎప్పటికప్పుడు తాత్కాలిక నెంబర్ కేటాయించే పద్ధతిని తీసుకొస్తామని కేంద్రం కొత్తగా చెబుతోంది. ఏ చట్టం భద్రత లేకుండా తీసుకొచ్చిన ఆధార్ స్కీమ్‌కు ఏడేళ్ల తర్వాత అంటే, 2016లో ఆధార్ చట్టాన్ని కేంద్రం తీసుకొచ్చింది. రాజ్యసభ ఆమోదం అవసరం లేకుండా చూసేందుకు లోక్‌సభలో ఆర్థిక బిల్లుగా ప్రవేశపెట్టి పార్లమెంట్ ఆమోదం పొందింది. కొత్తగా తాత్కాలిక నెంబర్ విధానం ఎప్పటి నుంచి అమల్లోకి వస్తోందో? అది ఎంత భద్రంగా ఉంటుందో, ఎలాంటి కొత్త సమస్యలు ఉత్పన్నం అవుతాయో ఇప్పటికి చిక్కు ప్రశ్నలే. వీటన్నింటికి సుప్రీం కోర్టు సమాధానం చెప్పాల్సి ఉంది.

ఏప్రిల్ 20న అమరావతిలో దళిత మహాసభ : మంత్రి జవహర్

రాజమహేంద్రవరం,సూర్యబ్యూరో: రాజధాని అమరావతిలో ఏప్రిల్ 20వ తేదీన లక్ష మందితో తెదేపా దళిత మహాసభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖామంత్రి కె.ఎస్.జవహర్ తెలిపారు. ఆదివారం సూర్యబ్యూరోతోఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి దళితులకు ప్రాధాన్యం కల్పించి వారికి ఉన్నత స్థానాలు కట్టబెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. బాలయోగి, ప్రతిభా భారతిలకూ నాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నత పదవులు కల్పించారన్నారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచారని ఆరోపించారు. టీడీపీ అగ్రవర్ణాలతో సమానంగా దళితుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుండగా, వైసీపీ నాయకులు వారికి కనీసం పక్కన కూర్చునే అవకాశం కూడా లేకుండా చేస్తున్నారని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి ఎన్నో చర్యలు తీసుకుంటారన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ దళితులు విదేశాల్లో చదివేందుకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం దళితవర్గాలకు చేస్తున్న అభివృద్ధికి కృతజ్ఞతగా ప్రతిఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్‌పై తమ పార్టీ నాయకుల్లో పూర్తి అసంతృప్తి నెలకొందన్నారు.

నటి చెత్తగా ఉందని పోస్ట్ : దిమ్మ తిరిగే రిప్లై

ముంబయి : బాలీవుడ్ నటి దిశా పటాని గతంలో ఎంత చెత్తగా కనిపించేదో చూడండని అంటూ ఓ మీడియాలో వచ్చిన కథనంపై ఆమె వినూత్న రీతిలో స్పందించారు. అయితే, తమ అభిమాన నటి దిశాను అందంగా లేదంటారా అంటూ నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. మరో వైపు తన అందంపై వచ్చిన కామెంట్లపై దిశా ట్వీట్ చేశారు. 'మీరు చాలా నిజమే చెప్పారు. ఏడో తరగతి చదవబోయే విద్యార్థిని ఎంతో అందమైన డ్రెస్సులు ధరించి, అందంగా కనిపించేలా మేకప్, హెయిర్‌స్టైయిల్‌తో కనిపించలేదు. మీకు ఇంత కంటే బెటర్ బ్రేకింగ్ న్యూస్ ఏదీ దొరకలేదా' అని తన ట్వీట్ ద్వారా సున్నితంగా విమర్శించారు దిశా. తాను అందంగా లేదంటూ వచ్చిన మీడియా కథనంపై దిశా స్పందించిన తీరుపై నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

అధికార పార్టీకి ప్రత్యామ్నాయం ఏవరు?

- తామంటే- తామంటున్న కాంగ్రెస్, బీజేపీ
- ప్రభుత్వ విధానాలపై దూకుడుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్
- పార్టీ పటిష్ఠతపై దృష్టి సారించిన బీజేపీ నాయకత్వం
- తమకు ప్రత్యామ్నాయమే లేదంటున్న అధికార టీఆర్ఎస్
- మరింత బలోపేతం దిశగా అడుగులు







హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో అధికార టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం తామంటే తామేనని విపక్షాలన్నీ చెబుతున్నాయి. అయితే అసలు ప్రత్యామ్నాయం ఎవరన్నదానిపై రాజకీయవర్గాల్లో వాడివేడిగా చర్చ కొనసాగుతోంది. టీఆర్ఎస్‌ను అసలు, సిసలైన ప్రత్యామ్నాయం తామేనని భావిస్తోన్న ప్రధానప్రతిపక్షం కాంగ్రెస్‌పార్టీ, ప్రభుత్వ విధానాలపై దూకుడుగా వ్యవహరిస్తుంటే, పార్టీ ఫిరాయింపుల ద్వారా రాష్ట్రంలో బలపడేందుకు బీజేపీ నాయకత్వం సన్నాహాలను చేసుకుంటోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం, 2019లో తెలంగాణలో అధికారమే లక్ష్యమని చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తోంది. అధికార, ప్రధానప్రతిపక్షం నుంచే కాకుండా, ఇతర విపక్షాలకు చెందిన కీలకనేతల్ని తమ పార్టీలో చేరుతారంటూ కమలనాథులు చేసిన ప్రచారమంతా తేలిపోయింది. విపక్ష పార్టీలకు చెందిన పలువురు అగ్రనేతలు, తమతో టచ్‌లో ఉన్నట్లు బీజేపీ నాయకులు చెబుతూ వచ్చారు. సమయం వచ్చినప్పుడు వార్ని పార్టీలోకి ఆహ్వానిస్తామని పేర్కొంటూ వచ్చారు. అయితే బీజేపీలో చేరేందుకు ప్రస్తుతం ఎవరు సిద్ధంగా ఉన్నట్లు కనిపించడం లేదన్న వాదనలు రాజకీయవర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే ఎన్నికల నాటికి ఇతర పార్టీల నుంచి తమపార్టీలోకి వలసలుంటాయని కమలనాథులు చెబుతున్నారు. ఇతర పార్టీలకు చెందిన పలువురు నేతలు, సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీలో చేరే అవకాశాలున్నాయని జాతీయనాయకత్వం పేర్కొంటున్నట్లుగా, రాష్ట్ర బీజేపీ వర్గాలంటున్నాయి. ఎన్నికల్లో పార్టీ నేతలు అవసరం మేరకు సర్దుబాటు చేసుకోవాలని జాతీయనాయకత్వం సూచించిందని వెల్లడిస్తున్నారు. ఇతర పార్టీలకు చెందిన పలువురు కీలకనేతలు త్వరలోనే బీజేపీలో చేరే అవకాశాలుండడంతో, రాష్ట్రంలో అధికారపార్టీకి అసలు, సిసలైన ప్రత్యామ్నాయం తామేనని కమలనాథులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దల ఆకాంక్షను నెరవేరుస్తూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీనేనంటున్న ఆపార్టీ నేతలు, వచ్చే ఎన్నికల్లో తమ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2014 సాధారణ ఎన్నికల్లోనే ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి పట్టం కట్టేవారని, కాకపోతే తెలంగాణను ఇచ్చిన విషయాన్ని ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకువెళ్లడంలో తమ పార్టీ నాయకత్వం విఫలమయిందని చెబుతున్నారు. దాని వల్ల అప్పటి వరకూ ఉద్యమపార్టీగా కొనసాగిన టీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని, కానీ ఈమూడున్నర ఏళ్లలో ఆపార్టీ పాలనను చూసిన తరువాత ప్రజలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టంకట్టడం ఖాయమంటున్నారు. రాష్ట్రంలో అధికార టీఆర్ఎస్‌కు అసలు, సిసలు ప్రత్యామ్నాయం కాంగ్రెసేనన్న విషయం ఇప్పటికే పలుమార్లు రుజువయిందని చెబుతున్నారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్‌పార్టీ నిర్విరామంగా పోరాడుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని గుర్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలపై తమ పార్టీ నాయకత్వం రాజీలేని పోరాటం చేస్తోందంటున్నారు. ఎంసెట్ లీకేజీ, రాజధాని భూకుంభకోణం, రైతు ఆత్మహత్యలు, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు, ఖమ్మంలో రైతుల చేతికి సంకేళ్లు వేసిన ఘటన, నేరెళ్ల దళిత, బీసీలపై పోలీసు దమనకాండ ఇలా ఒక్కటేమిటి ప్రతి అంశంపై ధీటుగా స్పందిస్తూ, అధికార టీఆర్ఎస్ అసలైన ప్రత్యామ్నాయపార్టీగా నిరూపించుకున్నామని కాంగ్రెస్‌నేతలు చెబుతున్నారు. అయితే కాంగ్రెస్, బీజేపీలు తమకు ప్రత్యామ్నాయమని భావించడం లేదని అధికారపార్టీ నేతలంటున్నారు. మరో 20 నుంచి 25 ఏళ్లపాటు తమదే అధికారమని మంత్రులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో గతంలో ఎప్పుడూ జరగని అభివృద్ధి ప్రస్తుతం జరుగుతోందని, ప్రజలంతా సంతృప్తికంగా ఉన్నారంటున్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వనివాటిని అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలతోపాటు, చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రజలంతా హర్షాతిరేకాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా తిరిగి టీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఆనందపు అంచులను చూసిన ఉద్వేగంలో గుండె ఆగి మరణించిన 16 ఏళ్ల యువతి

ఫ్రెండ్స్‌తో కలసి బీచ్‌కు వెళ్లి ఎంజాయ్ చేసిన యువతి

మెక్సికో సిటీ : తన స్నేహితులతో కలసి విహార యాత్ర నిమిత్తం బీచ్‌కు వెళ్లిన 16 ఏళ్ల యువతి ఉన్నట్టుండి హార్ట్ ఎటాక్ కారణంగా మరణించడం కలకలం రేపింది. ఆమె గుండె పోటుతో మరణించిందని పోస్టుమార్టం నివేదిక రాగా, 16 ఏళ్ల అమ్మాయికి గుండె పోటు రావడం ఏమిటన్న కోణంలో పోలీసుల విచారణ మొదలైంది. విచారణలో భాగంగా స్నేహితులను ప్రశ్నించిన పోలీసులకు విస్తుపోయే విషయాలు తెలిశాయి. మెక్సికోకు చెందిన లానా హేమన్ అనే యువతి ఫ్రెండ్స్‌తో కలసి బయటకు వెళ్లింది. ఆ సమయంలో వారు ఎంతో ఆనందాన్ని అనుభవించారు. ఎనర్జీ డ్రింక్స్ తీసుకుని మరీ ఆనందించారు. చనిపోవడానికి కొన్ని నిమిషాల ముందు లానా చాలా ఆనందంగా ఉందని, అదే విషయాన్ని తమకు వెల్లడించిందని చెప్పారట. ఆ యాంగ్జయిటీలోనే ఆమె కుప్పకూలి క్షణాల్లో మరణించిందని తేల్చారు. లానా చాలా ఎక్కువగా ఎనర్జీ డ్రింక్స్ తీసుకుందని, శరీరంలో కెఫిన్ చాలా అధికంగా చేరడం వల్లే గుండె పోటు వచ్చిందని డాక్టర్లు తేల్చారు.

మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీంకు బ్రిటన్ వ్యాప్తంగా ఆస్తులు బయటపెట్టిన పత్రిక

లండన్ : ఇండియా మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంకు బ్రిటన్ వ్యాప్తంగా ఆస్తులు ఉన్న విషయం వెలుగులోకి వచ్చింది. 1993 ముంబయి బాంబు పేలుళ్ల ఘటన సూత్రధారి అయిన దావూద్‌కు మిడ్‌ల్యాండ్స్, ఆగ్నేయ బ్రిటన్, భారత్, యూఏఈ, స్పెయిన్, మొరాకో, టర్కీ, సైప్రస్, ఆస్ట్రేలియాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్నట్టు బయటపడింది. ఈ మేరకు 'ది టైమ్స్' పత్రిక తన కథనంలో పేర్కొంది. బ్రిటన్‌లోని కంపెనీస్ హౌస్, ల్యాండ్ రిజిస్ట్రీ నుంచి సేకరించిన సమాచారంతో భారత్ తయారుచేసిన దావూద్ ఆస్తుల జాబితాను మీడియా సంస్థ పోల్చి చూసి ఈ వివరాలు వెల్లడించింది. తన సన్నిహితులైన ముహమ్మద్ ఇక్బాల్, మిర్చి మీనన్ సాయంతో ఈ ఆస్తులు సమకూర్చుకున్నట్టు పేర్కొంది. ఆయన ఆస్తుల్లో విలాసవంతమైన హోటళ్లు, భవంతులు ఉన్నట్టు తెలిపింది. దావూద్‌పై ఇప్పటికే ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు జారీ అయింది. బ్రిటన్ ట్రెజరీ ఆంక్షల జాబితాలో ఏళ్లుగా దావూద్ పేరు ఉంది. మహారాష్ట్రలో పుట్టి అండర్‌వరల్డ్ డాన్‌గా ఎదిగిన దావూద్ ప్రస్తుతం పాక్‌లో ఉంటున్నట్టు సమాచారం.

మొదటి పేజీ తరువాయి

కర్నాటక నుంచి కాంగ్రెస్‌ను తరిమేస్తాం



విషయాలపై ప్రజలు దృష్టి సారించాలని కోరారు. కేంద్ర బడ్జెట్‌లో బెంగళూరు మెట్రోకు రూ. 17,000 కోట్లు కేటాయించామని, దీని ద్వారా 15 లక్షల మంది నగర ప్రయాణికులకు లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం ఆపరేషన్ గ్రీన్‌ను చేపట్టామని, ఇది డెయిరీ రైతులకు అమూల్ తరహాలో మెరుగైన ప్రయోజనాలు అందిస్తుందని మోడీ చెప్పారు. మోడీ కన్నడంలో మాట్లాడి అందరినీ ఆశ్చర్యపరిచారు. కన్నడ ప్రజల హుషారు చూస్తుంటే ముచ్చట వేస్తుంది. త్వరలోనే ఇక్కడ కాంగ్రెస్ ఓడిపోతుంది. బీజేపీ ప్రభుత్వం ఇక్కడకు రావడానికి ఎంతో సేపు పట్టదు. దేశ పరిస్థితులు మారుతున్నాయి. ఈ దేశానికి కాంగ్రెస్ వారి పాలన అక్కర్లేదు. రాష్ట్ర వికాసానికి బీజేపీ ప్రభుత్వం కర్ణాటకలో రావాలి అని కోరుకుంటున్నాను. కర్ణాటకలో 1.16 కోట్లమంది నేడు బ్యాంకు అకౌంట్లు పొందారు. అలాగే 1.085 కోట్లమందికి ఉచిత విద్యుత్ కనెక్షన్ ఇవ్వడమైనది. అలాగే స్వచ్ఛ భారత్ ప్రోగ్రామ్‌లో భాగంగా 34 లక్షల టాయిలెట్లను మా ప్రభుత్వం ఈ రాష్ట్రంలో నిర్మించింది. ప్రస్తుతం కర్ణాటకలోని 7 లక్షల కుటుంబాలు... అలాగే దేశంలోని 4 కోట్ల కుటుంబాలు ఇప్పటికీ విద్యుత్ లేక మగ్గిపోతున్నాయి. ఈ రాష్ట్రంలో ఇప్పటి వరకు కాంగ్రెస్ పాలకులు చేసింది వ్యాపారం మాత్రమే. ఆ ప్రభుత్వం ఎలా పాలించిందో మీరే చూశారు. కాంగ్రెస్ కేంద్రంలో ఉన్నప్పుడు కేవలం 73,000 కోట్లు మాత్రమే రాష్ట్రానికి ఇచ్చారు. కానీ మేము 2 లక్షల కోట్లు ఇచ్చాం. అయితే ఆ డబ్బులను రాష్ట్రం ఏం చేసిందో మీ రాష్ట్ర కాంగ్రెస్ పాలకులను ఓసారి అడగండి. ఈ బడ్జెట్‌లో కర్ణాటకకు సంబంధించి ఓ సమస్యను మేము తీర్చాము. 160 కిలోమీటర్ల పొడవుతో సబ్ అర్బన్ రైల్వే నెట్‌వర్కు ఇక్కడ నిర్మించాలని భావించామని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వానికి కర్ణాటకలో 9000 కిలోమీటర్ల వరకు నేషనల్ హైవే కట్టే ఆలోచన ఉంది. అలాగే భారతమాల పరియోజన క్రింద 35 వేల కిలోమీటర్ల వరకు రోడ్లను 5,25,000 కోట్లను ఖర్చు పెట్టి నిర్మించడానికి పూనుకుంటున్నాము. ఈ బడ్జెట్‌లో రైతులకు తాము పండించే పంటలకు గాను కనీస ధర లభించేలా ప్రయత్నాలు చేశాము. ఎడ్యూరప్ప కూడా ఓ రైతు కుమారుడే. ఓ రైతు కొడుకు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే వారికి ఎంతో మంచి చేయగలుగుతాడు అన్నది వాస్తవం. ఆయనకు ఆ విధమైన మంచి మనసు ఉందన్నారు. ఎప్పుడైతే పల్లెలు కూడా పట్టణాలకు పోటీకి ఇవ్వగల స్థాయికి చేరుకుంటాయో.. అప్పుడు వలసలు తగ్గిపోతాయి. ఆ విధంగా పల్లెలను మనం తయారుచేయాలి. పండ్లు, కూరగాయలు ఉత్పత్తి చేసే రైతులను నేను వర్గానికి చెందిన రైతులని అంటాను. అంటే టోమాటో, ఆనియన్, పొటాటో.. అంటే టోమోటోలు, ఉల్లిగడ్డలు. బంగాళాదుంపలు. ఇలాంటి రైతుల కోసం మేము ఆపరేషన్ గ్రీన్ అని ఓ పథకం ప్రారంభించాము. ఒకప్పుడు పాల డైరీ అమూల్ ఎంత పెద్ద విజయం సాధించిందో.. అలాగే ఆపరేషన్ గ్రీన్ కూడా అంతే విజయం సాధిస్తుందన్నారు. నిన్ననే భారత అండర్ 19 జట్టు క్రికెట్ ప్రపంచ కప్ గెలిచింది. రాహుల్ ద్రావిడ్ లాంటి గొప్ప కోచ్ లేకపోతే ఇది సాధ్యం అయ్యేది కాదు. ఆయన నుండి మనం ఇచ్చిన పనిని ఎంత నిజాయతీగా చేయాలో నేర్చుకోవాలని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్లమెంటులో ట్రిపుల్ తలాక్ బిల్లు రాకుండా చేస్తోంది. ఓబీసీ బిల్లు అమలు కూడా ఆపడానికి ఆ పార్టీ చూస్తోందని మోడీ ఆరోపించారు.

13 మంది బాలికా వధువుల లేఖ

ప్రజాహిత వ్యాజ్యంగా స్వీకరించిన రాష్ట్ర హైకోర్టు

బాల్య వివాహాలను సమర్థంగా అరికట్టాలి



హైదరాబాద్ : బాల్య వివాహాలతో బాధితులుగా మారిన 11 మంది బాలికలు హైదరాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రాసి, అందులో తమ వంటి వారి పరిస్థితిని ఏకరవు పెట్టారు. దీన్ని ప్రజాహిత వ్యాజ్యంగా స్వీకరించి కోర్టు విచారణ చేపట్టింది. బాల్య వివాహాలను సమర్థవంతంగా నియంత్రించాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందని, అలాగే, ఈ తరహా వివాహాల్లో పట్టుబడిన బాలికలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యల గురించి వివరించాలని సూచించింది. ఈ లేఖ రాసిన బాలికలు 15, 19 ఏళ్ల మధ్య వయసున్నవారే. వీరంతా తమ మానవ హక్కులను కోల్పోయి, వివాహం తరువాత పడుతున్న కష్టాలను చెప్పుకోలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నట్టు కోర్టు గుర్తించింది. చిన్న వయసులోనే గర్భం దాల్చడంతో ప్రసవం సమయంలో ప్రాణాలు కోల్పోతున్నారని, జీవించి ఉన్నా, వారికి పుట్టే పిల్లలకు అనారోగ్య సమస్యలు ఎదురవుతున్న పరిస్థితులు ఉన్నాయని కోర్టు పేర్కొంది. ప్రభుత్వ పరంగా ప్రయోజనాలు అందక, కోర్టులను ఆశ్రయించే శక్తి లేకపోవడాన్ని గుర్తించింది. దీంతో వీరి లేఖను ప్రజాహిత వ్యాజ్యంగా భావించి విచారణ చేపట్టింది.

మొదటి పేజీ తరువాయి


వైశ్య ద్రోహి బాబు

ఇచ్చారు. నవంబర్ 1వ తేదీని పొట్టి శ్రీరాములు గౌరవార్థం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహిస్తామని చెప్పారు. రానున్న కొద్ది రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో రాజన్న క్యాంటీన్లను తీసుకొస్తామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ఫలాలు ఆర్యవైశ్యులకు కూడా అందాలని అన్నారు. నంద్యాల ఉప ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని పునరుద్ఘాటించారు.

మా జోలికొస్తే ఖబడ్దార్

భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. శ్రీనివాస్ హత్యతో ప్రభుత్వం ప్రతిష్టను దిగజారిందన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ నేతలంతా ఐక్యమత్యంతో ఉన్నారనడానికి శ్రీనివాస్ సంతాప సభ సంకేతమే పేర్కొన్నారు. శ్రీనివాస్ హత్యపై ముఖ్యమంత్రిని అసెంబ్లీలో నిలదీస్తామని అన్నారు. ప్రభుత్వ చర్యలు శృతి మించిపోతున్నాయని, ప్రశ్నించే నాయకులపై కేసులు పెడుతున్నారని కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసునని అన్నారు. రాజకీయ హత్యను చిల్లర హత్యగా చిత్రీకరించిన జిల్లా ఎస్పీ, డీఎస్పీలు పోలీసు శాఖకే మచ్చ తెచ్చారని మండలి విపక్ష నేత షబ్బీర్‌అలీ విరుచుకుపడ్డారు. తెలంగాణ ద్రోహుల పార్టీ టీఆర్ఎస్ పార్టీ మారిందని ఆయన మండిపడ్డారు. ఏఐసీసీ కార్యదర్శి వీ.హన్మంతరావు మాట్లాడుతూ వ్యూహం ప్రకారమే శ్రీనివాస్‌ను హత్యచేశారని ఆరోపించారు. కేసీఆర్ రౌడీ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేకే అధికార పార్టీ నేతలు హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. పోలీసులు టీఆర్ఎస్ పార్టీకి ఏజెంట్లుగా మారారని ఆయన నిప్పులుచెరిగారు. టీఆర్ఎస్ పతనం నల్గొండ జిల్లా నుంచే ప్రారంభమైందన్నారు. బొడ్డుపల్లి శ్రీనివాస్‌ను ప్రభుత్వమే హత్య చేయించిందని కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి దాసోజు శ్రావణ్ ఆరోపించారు. ఇంత ఘోరం జరిగినా, జిల్లా ఎస్పీ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. జిల్లా ఎస్పీ టీఆర్ఎస్ కండువా కప్పుకున్నారా? అంటూ తీవ్రస్థాయిలో శ్రవణ్ మండిపడ్డారు. రాష్ట్రంలో రాక్షస పరిపాలన నడుస్తోంది టీ–పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. శ్రీనివాస్ హత్యపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. హత్యారాజకీయాలు చేసే కేసీఆర్‌కు ప్రభుత్వాన్ని నడిపే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ఇచ్చి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసింది మా కార్యకర్తలను చంపడానికా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తే, కేసీఆర్ కుటుంబం బతికేదా? అంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, పోలీస్ వ్యవస్థ బతికే ఉందా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. టీఆర్ఎస్‌పై పోరాటం చేసినందుకే శ్రీనివాస్‌ను హత్య చేయించారన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే వీరేశంది మొదటి నుంచి నేరచరిత్రేనని, రంజిత్, సుధీర్ కాల్ డేటా బయటపెడితే ఎమ్మెల్యే వీరేశం కుట్ర బయటపడుతుందన్నారు.

కేవీపీ పోరాటంతో కాంగ్రెస్‌లో కొత్త ఆశ



ఎట్టిమ ఆ పార్టీకి ఎంతగానో కలిసోస్తుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కంటే ఒక అడుగు ముందుకేసి ఏపి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ప్రజా సమస్యలపైస్పందిస్తోందని రాజకీయ వర్గాల విశ్లేషణ. తద్వారా తన ఉనికిని తిరిగి కాపాడుకొనే ప్రయత్నాలను ఏపి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చేపట్టింది. మొన్నటి వరకు రాష్ట్ర విభజన అపవాదు ఆ పార్టీకి పెద్ద శాపంగానే పరిణమించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విభజన పాపం కాంగ్రెస్‌దేనన్న ముద్రను ఎలా పోగొట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సమాలోచనలు చేస్తున్న తరుణంలో కెవిపి రామచంద్రరావు ఏపీకి ప్రత్యేకహోదా కోసం ప్రవేశపెట్టిన ప్రైవేటు మెంబర్ బిల్లు ఆ పార్టీకి ప్రాణ వాయువుగా ఉపయోగపడిందని రాజకీయవర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఏపీలో తిరిగి ఒకప్పటి పూర్వవైభవం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు కొనసాగిస్తోంది. మరోవైపు రాష్ట్ర విభజన నిర్ణయంతో నైరాశ్యం చెందిన ఏపి కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రస్తుతం పార్టీ నాయకత్వం పోరాట చర్యలపట్ల సంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. ఇదే దూకుడును పార్టీ నాయకత్వం కొనసాగిస్తే మాత్రం కచ్చితంగా తమ పార్టీకి పూర్వ స్థితి తిరిగి వస్తుందని వారు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.


విభజన హామీల నుంచి రాష్ట్ర సమస్యల వరకు పోరు...?

రాష్ట్ర విభజన అనంతరం ఏపిలో పార్టీ ఉనికినే కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ తిరిగి కోలుకొనేందుకు విశ్వప్రయత్నాలు సాగిస్తోంది. పలు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న ఆ పార్టీ ప్రస్తుత పరిస్థితుల్లో కాస్త కోలుకొంటున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్ర విభజన హామీలు అమలు, ఏపికి ప్రత్యేక హోదాపై నిరంతరం ఏపి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గళం విప్పింది. రాజ్యసభలో ఆ పార్టీ సీనియర్‌నేత, ఎంపీ కెవిపి రామచంద్రరావు పలుమార్లు ఏపికి ప్రత్యేక హోదాపై కేంద్రంలోని ఎన్‌డిఏ సర్కార్‌ను నిలదీశారు. ఏపికి ప్రత్యేక హోదా కోరుతూ ఏపి కాంగ్రెస్ నాయకత్వం పలు రూపాల్లో ఉద్యమాలు చేసిన విషయం తెలిసిందే. ఒకానోక దశలో ఏపికి ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటంతోనే రాష్ట్రంలోని ఇతర ప్రతిపక్షాలు ఉద్యమ కార్యచరణలోకి దిగాయని చెప్పవచ్చు. ఏపికి ప్రత్యేక హోదా కోసం చేసిన పోరాటంతో జనం మద్దతు కూడగట్టుకొన్న కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏపిలో జరిగిన తొలి ఉప ఎన్నిక అయిన నందిగామా ఉప ఎన్నికల్లో పోటీచేసి డిపాజిట్ దక్కించుకోగలిగింది. తద్వారా కాంగ్రెస్ పార్టీకి జనం మద్దతు పెరుగుతోందన్న సంకేతాలను ఆ పార్టీ పంపింది. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో అన్ని ప్రతిపక్షాల కంటే ఒక అడుగు కాంగ్రెస్ పార్టీ ముందుకేసి గళం ఎత్తింది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులనిర్మాణంతో ఏపికి అందులోనూ రాయలసీమ ప్రాంతానికి తీవ్ర నష్టం ఏర్పడుతుందని శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ఇటీవల ఏపి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. రైతు, డ్వాక్రా గ్రూపుల రుణ మాఫి అంశం, ఇంటికో ఉద్యోగం వంటి టిడిపి ఎన్నికల హామీలపైనా కాంగ్రెస్ పార్టీ గళం ఎత్తింది.

ఆ అపవాదును దాటినట్లేనా...?

ఏపి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ప్రజా సమస్యలపై జనంలోకి ఎంతగా వెళ్తున్నా రాష్ట్ర విభజన పాపం మాత్రం మొన్నటి వరకు ఆ పార్టీని వెంటాడుతునే వచ్చిందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విషయాన్ని అంతర్గతంగా ఏపి కాంగ్రెస్ నేతలు సైతం ధృవీకరిస్తున్నారు. ఏపిలో టిడిపి సర్కార్ వచ్చాక ఎన్నో ప్రజా సమస్యలు తెరపైకి వచ్చాయి. రాష్ట్ర విభజన బిల్లులోని హామీల అమలు, ఏపికి ప్రత్యేక హోదా అన్నది ప్రతిపక్షాలకు అస్త్రాలుగా మారాయి. ఈ విషయాలన్నింటిపైనా గళం ఎత్తిన కాంగ్రెస్ పార్టీ కొంతమేర జనం మద్దతు సంపాధించిందని రాజకీయ వర్గాల అంచనా. అయితే వాస్తవానికి దక్కాల్సిన క్రెడిట్ మాత్రం దక్కడంలేదని, దీనికి రాష్ట్ర విభజన అపవాదు ఆ పార్టీపై ఉండటమేనని రాజకీయ వర్గాలు సైతం పేర్కొంటున్నాయి. ఈ విషయాన్ని ఏపి కాంగ్రెస్ నేతలు సైతం అంతర్గతంగా ధృవీకరిస్తున్నారు. ఉమ్మడి ఏపి రాష్ట్రాన్ని కేంద్రంలోని కాంగ్రెస్ సర్కార్ రెండుగా చీల్చిందన్న కోపాన్ని ఇప్పటికీ ఏపి ప్రజానికం జీర్ణించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాలే ధృవీకరిస్తున్నాయి. కానీ ఇటీవల తమ పార్టీ సీనియర్‌నేత కెవిపి రామచంద్రరావు ఏపీకి ప్రత్యేకహోదా కోసం ప్రవేశపెట్టిన ప్రైవేటు మెంబర్ బిల్లుతో రాష్ట్ర విభజన అపవాదు తమపై నుంచి క్రమక్రమంగా తొలిగేందుకు మార్గం సుగుమమైందని ఏపీ కాంగ్రెస్ పార్టీ వర్గాలు ధీమా వ్యక్తంచేస్తున్నాయి. కెవిపి ప్రైవేటు మెంబర్ బిల్లుయే ఏపీలో తమకు తిరిగి ఊపిరి పోస్తుందన్న ధీమాను హస్తం పార్టీ నేతలు వ్యక్తంచేస్తున్నారు.

పంచాయతీలకు మహర్దశ



నీతూప్రసాద్, ల్యాండ్ రికార్డ్స్ ప్రత్యేకాధికారి వాకాటి అరుణ, ఐటీ సీఈఓ వెంకటేశ్వరరావు, సీఎంఓ అధికారులు నర్సింగ్‌రావు, శాంతికుమారి, స్మితా సబర్వాల్ తదితరులు పాల్గొన్నారు. పంచాయితీరాజ్ చట్టాన్ని బడ్జెట్ సమావేశాలకు ముందే, శాసనసభను ప్రత్యేకంగా సమావేశపరిచి బిల్లును ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. ముసాయిదా బిల్లు పురోగతిపై, కొత్త పంచాయితీల ఏర్పాట్లపై, కొత్త నగరపంచాయితీల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. గ్రామ పంచాయితీల జనాభా ప్రాతిపదికన రూ ఐదు లక్షలకు నుంచి 30 లక్షల వరకు ప్రతి ఏటా నిధులిచ్చేందుకు బడ్జెట్‌లో ఏర్పాటు చేయాలని ఆర్థికశాఖ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామ పంచాయితీలకు సరేగా నిధులు, ఫైనాన్స్ కమిషన్ నిధులు, రాష్ట్ర బడ్జెట్‌నుంచి నిధులు, ఆస్తి పన్నుల వసూలు ద్వారా వచ్చే నిధులు సమకూర్చే విధి, విధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు కాబోతున్న పంచాయితీలకు ఫైనాన్స్ కమిషన్ నిధులు ఏవిధంగా పొందవచ్చో అధ్యయనం చేయాలని పంచాయితీరాజ్ కమిషనర్‌కు సీఎం సూచించారు. మార్చి 11న రాష్ట్ర వ్యాప్తంగా పట్టదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని నిర్ణయించిన నేపథ్యంలో పాస్ పుస్తకాల ముద్రణ పురోగతి, ధరణి వెబ్‌సైట్ ఏర్పాటు పురోగతి, రెవిన్యూ, ఐటీ అధికారులతో సీఎం సమీక్షించారు. ఇవన్ని త్వరితగతిన అనుకున్న సమయంలోపల పూర్తయ్యేటట్టు చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా నేత్ర శిబిరాలు : రాష్ట్ర వ్యాప్తంగా అన్నిగ్రామాలలో నేత్ర శిబిరాలు నిర్వహించి, కళ్ల పరీక్షలు జరిపి అవసరమైన వారికి కళ్లద్దాలు ఉచితంగా సరఫరా చేయాలని శనివారం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో విధి, విధానాల గురించి అధికారులతో సమీక్షించారు. ఈకార్యక్రమంలో అమలుకు ప్రభుత్వేతర సంస్థలు, ఎన్‌జీవోలను ఆసక్తికల ఇతర వ్యక్తులను కలుపుకుపోయి వారిని భాగస్వాములను చేయాలని సీఎం అన్నారు.



వామ పక్షాల పార్టీల ఆధ్వర్యంలో 8న ఎపి బంద్ : సి.పి.ఐ.

విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలకు, అభివృద్ధికి పూర్తిగా తూట్లు పొడిచే విధంగా ఉందని, విభజన చట్టంలోని హామీల ఊసే లేకుండా పోయిందని, రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన జరిగే రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని సి.పి.ఐ.నగర కార్యదర్శి దోనేపూడి శంకర్, సి.పి.ఎం.సిటీ కోఆర్డినేటర్ డి.కాశీనాథ్‌లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దోనేపూడి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రానికి నూతనంగా రాజధాని ఏర్పాటు చేసుకుని నిధులలేమితో ఇబ్బందులు పడుతుంటే కేంద్రం బడ్జెట్‌లో పిడికెడు మట్టి, బిందెడు నీళ్ళు తప్ప ఏమీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను అవమానానికి గురి చేసిందన్నారు. దేశమంటే ఉత్తర భారతదేశమే కాదని, దక్షిణ భారత దేశం ఉందన్న విషయాన్ని ప్రధాని మోడీ గుర్తుంచకపోవడం బాధాకరమన్నారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణానికి నయా పైసా రాల్చకపోయినా, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎం.పి.లు, కేంద్రంలోని మంత్రులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, ఇప్పటికైనా తమిళనాడు రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని కేంద్రం పై పోరాటం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా బంద్‌లో పాల్గొంటుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు కుటుంబరావు,పి.ప్రసాద్, జి.కోటేశ్వరరావు, పల్లా సూర్యారావు, డి.విష్ణువర్ధన్, బోజెడ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు హక్కుల కొరకు ఐక్యంగా పోరాడాలి

శాసనసభ డిప్యూటీ స్పీకర్ నేతి

సూర్యాపేటప్రతినిధి,మేజర్‌న్యూస్: మున్నూరుపు కాపుల హక్కుల కొరకు ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరు ఐక్యంగా పోరాడి సాదించుకోవాలని శాసనసభ డిప్యూటీ స్పీకర్ నేతి విద్యాసాగర్ అన్నారు. ఆదివారం చివ్వెంల మండలంలోని దురాజ్‌పల్లిలోని మున్నురుకాపు ట్రస్ట్ భవన్‌లో ఏర్పాటు చే సిన



మున్నూరు కాపు ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో మున్నూరు కాపుట్రస్ట్ ని ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలిపారు. యదాద్రిలో 13కోట్లతో నిర్మిస్తున్న మున్నూరు కాపు ట్రస్ట్ భవన్ మాదిరిగా సూర్యాపేటలో కూడా మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో మూన్నూరు కాపు ట్రస్ట్ భవన్ ఏర్పాటు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ముఖ్యమంత్రి అన్ని కూలాలకు సమానంగా మున్నూరు కాపులకు 10ఎకరాల స్థలం 10కోట్లు మంజూరు అయ్యేలా సియం కేసీఆర్‌ను కోరనున్నట్లు తెలిపారు. మున్నూరు కాపు ట్రస్ట్ స్థలంలో పేద విద్యార్థుల కొరకు వసతి గృహం మరియు సూర్యాపేట జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు స్మశానవాటిక ఏర్పాటు కృషి చేసేలా మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళుతానని అన్నారు. మున్నూరు కాపులు చిన్నచిన్న సమస్యలను పక్కన పెట్టి ఐక్యమత్యంతో కలిసి కట్టుగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మున్నూరు కాపులకు ఎల్లావేళాల నా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈసందర్భంగా ఎంఎల్‌సీ పూల రవీందర్ మాట్లాడుతూ మున్నూరు కాపుల కొరకు భవన నిర్మాణం, పేద విద్యార్థుల కొరకు వసతిగృహం ఏర్పాటు కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే పెద్ద ఎత్తున మున్నూరుకాపుల సమావేశం ఏర్పాటు చేసి మంత్రి జగదీష్‌రెడ్డి మున్నూరుకాపు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. మున్నూరుకాపు అత్మీయ సమావేశానికి ముఖ్యఅతిధిగా కాపులు సూర్యాపేట




పట్టణం ఎస్వీ కళాశాల నుండి దురాజ్‌పల్లి వరకు భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు కాశెట్టి ఆనంద్‌కుమార్, మున్నూరుకాపు ట్రస్ట్ కన్వీనర్ ఉప్పు శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, కనకదుర్గ ఆలయ బోర్డు సభ్యులు పెద్దిరెడ్డి రాజా, ముఖ్యమంత్రి పిఆర్ఓ హజారి రమేష్, బండి అశోక్, మిర్యాల కృష్ణమూర్తి, గాలి శ్రీనివాస్, గాలి వెంకటేశ్వర్లు, నల్లకుంట్ల అయోధ్య, మానేపల్లి లక్ష్మయ్య, ఎడేబోయిన శ్రీనివాస్, మట్టేపల్లి రాధాకృష్ణ, సారంగుల కరుణశ్రీ, డేగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో జాప్యంతోపాటు బడ్జెట్‌పై అసంతృప్తి

- ప్రజాభిప్రాయం మేరకు మేము నడచుకోవాలి
- సీఎం చంద్రబాబు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. ఆదివారం నుంచి మూడు సార్లు ఫోన్ చేశారు. అయితే చంద్రబాబు తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఉండడంతో ఆయనతో మాట్లాడలేకపోయారు. టీడీపీపీ సమావేశం ముగిసిన తర్వాత రాజ్‌నాథ్‌తో ఆయన మాట్లాడారు. ఎటువంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దని రాజ్‌నాథ్ చెప్పగా, ఎంతకాలం ఎదురుచూడాలని చంద్రబాబు ప్రశ్నించారు. టీడీపీపీ సమావేశాన్ని బీజేపీ నిశితంగా పరిశీలించింది. ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు చేస్తున్న వ్యాఖ్యలు చంద్రబాబు దష్టికి వెళ్లాయి. నేతలు కొంతమంది తీవ్రంగా స్పందిస్తామని చెప్పగా, సీఎం వారించారు. ఇదే సమయంలో రాజ్‌నాథ్ ఫోన్ చేయటంతో ఆయనతో చంద్రబాబు 15 నిమిషాలు మాట్లాడారు. పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని, బాబును నచ్చజెప్పే ప్రయత్నం



చేశారు. ఇది ప్రధాని మాటగా పరిగణించాలని సూచించారు. అన్ని హామీలు నెరవేర్చుతామని చెప్పగా, ఎంతకాలం ఎదురుచూడాలని సీఎం ఎదురు ప్రశ్నవేశారు. కేంద్ర బడ్జెట్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఏపీ ప్రస్తావన లేకపోవటంతో అందరూ అసహనంగా ఉన్నారని, ప్రజాభిప్రాయం మేరకు తాము నడుచుకోవాల్సి ఉందని రాజ్‌నాథ్‌కు చంద్రబాబు నిర్మోహమాటంగా చెప్పారు. సోమవారం నుంచి పార్లమెంట్ తమ పార్టీ ఎంపీల ఆందోళన కొనసాగుతోందని స్పష్టం చేశారు. ప్యాకేజీకి చట్టబద్ధత, రైల్వే జోన్ ప్రకటన వచ్చే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని చంద్రబాబు తెగేసిచెప్పారు. ఉభయసభల్లో రేపటి నుంచి ఆందోళన చెపడుతామని బాబు చెప్పగా, ఇది ఎన్టీయేకు ఇబ్బందికరంగా మారుతుందని రాజ్‌నాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ప్రజల నుంచి కూడా ఇబ్బందులు ఎదురవుతాయని, తాను పునర్విభజన చట్టాన్ని మ్రామే అమలు చేయాలని కోరుతున్నామని చంద్రబాబు వివరించారు. రాజధాని నిర్మాణం కోసం తాము డీపీఆర్ ఇవ్వలేదని, బీజేపీ నేతలు కొంతమంది వ్యాఖ్యానించడాన్ని చంద్రబాబు ప్రస్తావిస్తూ రెండు డీపీఆర్‌లు ఇచ్చి, మీకు చెప్పామన్న విషయాన్ని రాజ్‌నాథ్‌కు చంద్రబాబు గుర్తుచేశారు. అవగాహన లేక ఎవరైనా అలా మాట్లాడి ఉండవచ్చని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించినట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.



ఈ నెల 10న మహాధర్నా

సి.పి.ఎస్ రద్దుకై 'చలో విజయవాడ'

విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సి.పి.యస్) రద్దు కొరకు చేపడుతున్న ఉద్యమంలో భాగంగా పెన్షన్ సాధన సమితి పిలువు మేరకు ఈ నెల 10వ తేదిన నిర్వహిస్తున్న ఛలో విజయవాడ మహాధర్నా కార్యక్రమానికి భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనేలా ఉద్యోగ సంఘాల నాయకులు కృషి చేయాలని ఎ.పి.ఎన్.జి.వో ఆసోసియేషన్ మరియు పెన్షన్ సాధన సమితి జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తెలిపారు. ఈ నెల 10వ తేదిన విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమం విజయవంతానికి చేప్పటవలసిన చర్యలపై ఆదివారం ఎ.పి.ఎన్.జి.వో ం నందు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ సిపియస్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా రద్దు చేసే వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రయత్నంలో రాష్ట్ర జె.ఎ.సీ, జాక్టో, పేప్‌క్టో, సిపియస్ మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు సంయుక్తంగా ఈ నెల 10వ తేదిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఛలో విజయవాడ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ఉద్యోగులు తరలివచ్చేలా అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు కృషి చేయాలన్నారు. ధర్నా విజయవంతం ద్వారా ప్రభుత్వానికి ఉద్యోగుల వాణిని వినిపించి సిపియస్ రద్దుకై సమైఖ్య పోరాటం ద్వారా నాయకత్వ పటిమను చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎం.డీ ఇక్బాల్, డి.శ్రీను, మనోహర్, టి.పూర్ణచంద్రరావు, గోపిచంద్, శ్రీనివాసరావు, సాయిరామ్, కె.నాగరాజు, బాబికమలా, గోగినేని హర్షవర్దన్, కోనేరు రవి, జె.స్వామి తదితర ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

స్నేహపూర్వక విధానాలతో బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేద్దాం

విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు సంక్షేమ పధకాలు, చట్టాల అమలుతో పాటు బాలల హక్కుల పరీరక్షణఖూ అన్ని శాఖల స్థాయిలో బాలల స్నేహపూర్క విధానాల అమలుకు కృషి చేస్తూ బాధ్యతగల పౌరసమాజం రూపొందీకరణకు కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ ఆసెంబ్లీ స్పీకర్ డా.కోడెల శివప్రసాదరావు పేర్కొన్నారు. ఆదివారం విజయవాడ ప్రభుత్వ అతిధి గృహంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్, యూనిసెఫ్, పంచాయతీరాజ్ కేంద్ర మంత్రిత్వ శాఖల భాగస్వామ్య నేచర్ క్రియారీల సంస్థ రూపొందించిన బాలల స్నేహపూర్వక గ్రామాలు, పంచాయతీలు రూపొందికరణకు జాగృతి కార్యక్రమాల చైతన్య ప్రచార గోడ పత్రికలను ఆయన అవిష్కరించారు. బాల్య వివాహాల నిషేదం, బాలకార్మికుల నిర్మూలన, లైంగిక వేధింపుల వ్యతిరేకత, విద్యాసంస్థలో దండనలు, వేధింపులు నిషేధం, బాలల ఆక్రమరవాణా నిలువుదల, వీధి బాలలు, వలస సంచార తెగలు మరియు నిర్లక్ష్యం సమూహాల పిల్లల సంరక్షణ, గర్భస్తపిండ నిర్ధారణ పరీక్షల నిషేదం మరియు నేరము వంటి బాలల హక్కుల ఉల్లంఘనలపై చర్యలకు అందుబాటులో గల ప్రభుత్వ సేవలు, ప్రభుత్వ శాఖల ప్రా వివరాలు తెలిపేలా జాగృతి పరిచేందుకు ఈ గోడ పత్రికలు దోహదపడతాయని ఈ సందర్భంగా నేచర్ క్రియాశీల సంస్థను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరీరక్షణ కమీషన్ చైర్‌పర్సన్ గంట హైమావతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ పెమ్మసాని నరసింహారావు, నేచర్ సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ ఎస్.బి బాల రాజు, వివిధ జిల్లాల నేచర్ క్రియాశీల సంస్థ క్షేత్ర సమన్వయకర్తలు గౌరిశంకర్ నాయక్, సకల రామకృష్ణరావు, కోనబంగారుబాబు, ఈశంశెట్టి నూకరత్నం, ఎస్ మోహన్‌రావు పాల్గొన్నారు.



కమ్మ సంఘ ఎన్నికలకు రాజకీయ రంగు

- రాష్ట్ర స్థాయిలో సమీకరణల మార్పునకు నాంది
- చక్రం తిప్పిన తుమ్మల అనుయాయులు
- ఎన్నికలకు ఎమ్మెల్యే అజయ్ దూరం
- ఇదే స్ఫూర్తితో మిగతా కులాలు ఎన్నికలక సమాయత్తం
- అన్ని పార్టీలలోని వ్యక్తులను కలిపిన కులం
- రానున్న కాలంలో రంజుగా మారనున్న కుల రాజకీయాలు

(ఖమ్మం-స్యూర్యబ్యూరో) : ఇటీవల ఖమ్మంలో జరిగిన కమ్మ సంఘ ఎన్నికలకు ఎన్నడు లేని విధంగా ఈసారి రాజకీయరంగు పులుముకున్నది. అనువ్యంగా పోటి ఎర్పడటంతో రాజకీయ జోక్యం తప్పనిసరైంది. నేరుగా రాజకీయపార్టీల నేతలు రంగంలోకి దిగనప్పటికి వారి అనుయాయిలు కథ నడిపించారు. తమకు ఏలాంటి ప్రమేయం లేదని వారు చెబుతున్నప్పటికి అందులో నుంచి బయట పడలేక పోతున్నారు. జిల్లాలో ఇప్పటి వ రకు కమ్మ సంఘం అవగహనతో తమ సంఘ అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఆఫీస్ బేరర్స్‌ను కార్యవర్గ సభ్యులను ఏకగ్రీంగా ఎన్నుకుంటు వస్తుంది. ఈ సారి ఏకగ్రీవానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఫలితంగా ఎన్నికలు అనివార్యమైయ్యాయి. రెండు ప్యానళ్లగా వీడిపోయి హోరాహోరి పోటిపడ్డాయి. సాదారణ ఎన్నికలను తలపించే విధంగా క్యాంపు రాజకీయాలు ఓటర్లను ప్రలోభపెట్టడాలు యధావిధిగా జరిగాయి. కమ్మ సామాజికవర్గం ఖమ్మంజిల్లాలో బలంగానే ఉన్నప్పటికి ఓటర్లు మాత్రం కేవలం 1300 మంది మాత్రమే ఉన్నారు. పోటిలో ఉన్న రెండు ప్యానళ్లు తమ తమ ప్యానళ్ల గెలుపుకోసం రంగంలోకి దిగాయి. ఓటర్ల కలిసేందుకు పోటి పడ్డాయి.గ్రూపు మీటింగ్‌లు పెట్టాయి. రహస్య సమావేశాలు జరిగాయి. అయితే విచిత్ర మేమంటే రాజకీయరంగు పులుము కున్నప్పటికి అన్ని రాజకీయపార్టీలు కలిసి ఒకే ప్యానల్‌లో పోటి చేయటం విశేషం. ఇదోక రకమైన రాజకీయంగా చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్‌లోని రేణుకావర్గం, టిఆర్‌యస్‌లోని తుమ్మల వర్గం, టిడిపిలోని నామా అనుయాయిలు, వామపక్షాలు అన్ని ఇందులో ఉన్నాయి. ఓటర్లలో కూడా మోజార్టీ కాంగ్రెస్, టిడిపికి చెందిన వారే ఉన్నారు.కాని గెలిచింది మాత్రం టిఆర్‌యస్ కు చెందిన మంత్రి అనుయాయిడైన వెజళ్ళ సురేష్ ప్యానల్. సురేష్ మంత్రికి అంత్యంత సన్నిహితుడైనందున మంత్రి ప్రమేయం ఏమాత్రం లేనప్పటికి ఆయనే చక్రం తిప్పాడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అవతలి ప్యానల్‌లో టిఆర్‌యస్ వారే అధికంగా ఉన్నప్పటికి అన్ని పార్టీలు కలిసిన ప్యానల్ ఎన్నికైంది. ఈ ఎన్నికలకు ముందు కొంత మంది పెద్దలు ఏకగ్రీవానికి చేసిన కృషి బెడిసి కొట్టింది. రెండు ప్యానళ్ళ వారిని చేరికొన్ని స్దానాలు తీసుకుని ఏకగ్రీం చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. అందుకు అంగీకరించిన రెండు ప్యానళ్ళు అధ్యక్షులుగా వెజళ్ళ సురేష్‌తో పాటు కార్యదర్శిగా అవతలి ప్యానల్‌కు చెందిన సంపత్‌ను అంగీకరించారు. ఆ విధంగా రెండు ప్యానళ్ళ వారు చెరిసగం తీసుకునేందుకు అంగీకారానికి వచ్చారు. దాదాపు ఏకగ్రీవం అవుతుందని చాలా మంది సంతోషించారు. కాని ట్రెజరర్ దగ్గరనే చిక్కొచ్చింది. దీనికి రెండు ప్యానళ్ళు పట్టుబట్టటంతో ఏవరికి వారు బిగుసుకున్నారు. తమకు కావలంటే తమకే కావలని భీష్మించుకున్నారు. దీంతో ఎన్నికలు అనివార్యమైయ్యాయి. రాష్ట్ర స్ధాయిలో కమ్మ సంఘం రెండుగా చీలిపోయి ఉంది. ఒక దానికి గాంధీ నాయకత్వం వహిస్తుండగా మరో దానికి మాగంటి గోపి , సత్యనారాయణలు నాయకత్వం వహిస్తున్నారు. గతంలో ఈ జిల్లా నుంచి రాష్ట్ర కార్యవర్గంలో ఉన్న ప్రతినిధులు గాంధీకి అనుకులంగా ఉన్నారు. గాంధీకి మంత్రి తుమ్మలకు మధ్య సంబంధాలు సరిగాలేవని తెలుస్తుంది. దీంతో ఏలాగైనా గాంధీని దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో సమీకరణలు మారాయి. మంత్రి నేరుగా జోక్యం చేసుకోలేదు. కాని ఆయన మనుషులంతా సురేష్ ప్యానల్‌ను సపోర్టు చేశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఖమ్మంతో పాటు కొత్తగూడెం, వైరాలలో కమ్మ సంఘాలు ఉన్నాయి. ఖమ్మంలో కమ్మ సంఘం సభ్యత్వం పొందాలంటే 3 వేల రూపాయాలు రుసుం చెల్లించాలి. గతంలో వేయి రూపాయాలే ఉండేది దాన్ని రెండు వేల మూడు వేలుగా చేర్చారు. కామన్ ఫండును పేద విధ్యార్థులకు ఇతరత్రా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చుచేస్తుండే వారు. గతంలో ఖమ్మంలో కమ్మ హాస్టల్ ఉండేది. అది విద్యార్థి సంఘాల రాజకీయ కార్యాకలాపాలకు వేదికగా మారింది. తరువాత కళ్యాణమండపం, కట్టించారు. దీనికి నామ ముత్తయ్య మోమోరియల్ ట్రస్టు నుంచి నామా నాగేశ్వరావు నిధులు సమకూర్చారు. ఖమ్మంలో జరిగిన కమ్మ సంఘ ఎన్నికల ప్రభావం రాష్ట్రంలో ఉన్న మీగతా సంఘాలపై కూడా పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కమ్మ



సామాజిక వర్గంలో కూడా సంపన్న వర్గానికి చెందిన వారు సంఘ ఎన్నికల్లో పాల్గొనేవారు కాదు . ఎన్టీఆర్ రాజకీయాల్లో వచ్చిన తరువాత కమ్మసామాజిక వర్గం రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటుంది. ఎన్టీఆర్ కమ్మ సామాజికవర్గాన్ని పోత్సహించనప్పటికి కమ్మ కులస్థులు మాత్రం ఆయన్ను సపోర్టుచేశారు. తమవాడిగా భూజాన వేసుకున్నారు. అప్పటి వరకు ఒకరో ఇద్దరో కాంగ్రెస్ మంత్రివర్గాల్లో బిక్కుబిక్కుమంటూ ఉన్న కమ్మ సామాజిక వర్గం రాష్ట్రాన్ని శాసించే స్థాయికి వచ్చింది. మిగతా కూలలతో పోల్చితే ఇప్పటికి కమ్మ సామాజిక వర్గం జనాభా రిత్యా తక్కువగానే ఉంది. ఎన్టీఆర్ అనంతరం చంద్రబాబు వచ్చారు. ఎన్టీఆర్‌కు కమ్మ సామాజికవర్గం అవసంరలేకున్నా చంద్రబాబు రాజకీయాల్లో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకునేందుకు కమ్మ సామాజికవర్గం అవసరమైంది. దీంతో కమ్మ సామాజికవర్గం రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తుంది. గతంలో కుల సమీకరణలు అంతగా ఉండేవి కావు. ఇటీవల కాలంలో కుల లెక్కలపై ఆధారపడి అన్ని రాజకీయపార్టీలు రాజకీయాలు చేస్తున్నాయి. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే కులాల వారీగా సమావేశాలు పెడుతున్నారు. భవనాలు నిర్మాణాలకు స్థలంతో పాటు నిధులు వాగ్దానాలు చేస్తున్నారు. ఒకప్పుడు కుల రాజకీయాలకు దూరంగా ఉన్న రాజకీయపార్టీలు సైతం అటువైపు చూస్తున్నాయి. ఇదే మంటే భారత రాజకీయాల్లో కులం అనివార్యమంటున్నాయి. కుల రాజకీయ ఉచ్చులో బలహీనడు బలి అవుతాడా? లేచి నిలబడతాడా అనేది వేచి చూడాల్సిందే.

'ఎస్ఆర్ఎస్‌పి కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలి'



తిరుమలగిరి, మేజర్‌న్యూస్: ఎస్ఆర్ ఎస్‌పి కాల్వద్వారా నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ తిరుమలగిరి మండల మహాసభను తొండగ్రా మంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్‌కాకతీయ పనులతో చెరువుల పూడికలు తీపించామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం చెరువులను ఎస్ఆర్ఎస్‌పి కాల్వ నీటిని వదిలి ఎందుకు నింపడంలేదని ప్రశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదప్రజానీకం పొట్టలు కొడుతన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను మరిచి పేపర్ ప్రకటలకె పరిమితమైనారని చెప్పారు. అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూాం ఇండ్లు, దళితులకు 3ఎకరాలభూమి ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా అద్యక్షులు ఎల్లంల యాదగిరి, ఎండి యాకుల్, ఊడుగు సుధాకర్, బోడ వెంకన్న, ఎల్లంల శభులింగం, గట్టుమ్మ, ఎర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన



భానుపురి,మేజర్‌న్యూస్: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రభుత్వ జూనియర్‌కళాశాల ఆవరణలో జవహర్ బాలకేంద్రం నందు "హోప్ స్వచ్ఛంద సేవా సమితి" అధ్యక్షులు దైద వెంకన్న ఆద్వర్యంలో " క్యాన్సర్ భూతాన్ని తరిమికోడుదాం-సంపూర్ణ ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం" అనే క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి సబ్‌జైలర్ నెహ్రూ ముఖ్యఅతిథిగా విచ్చేసి "క్యాన్సర్ అవగాహన ప్లేకార్డు" విడుదల చేసి మాట్లాడుతూ పరిశుభ్రమైన ఆహారపు అలవాట్లు ముఖ్యమైనవి, మద్యపానం, ధూమపానం, గుట్కాలు, కలుషితమైన వాతావరణం మొదలగునవి వాటి వలన క్యాన్సర్ సంభవిస్తుందని ప్రజలందరు అవగాహన కలిగి ఉండలన్నారు. కి మెధేరపి, రేడియోధేరపి, శస్త్రచికిత్సల ద్వారా క్యాన్సర్‌ను జయించవచ్చున్నారు. ఈకార్యక్రమంలో సామాజిక కార్యకర్త గుండా వెంకటప్పయ్య, రోహిత్, సాయికుమార్, టి. గౌతమి, వినిత, రాజేశ్వరి, స్వాతి, విద్యారాణి, మౌనిక, అశ్విని, మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

జాతుల అభివృద్ధికి కృషి చేస్తా

ఎంబిసి జిల్లా అధ్యక్షులు వంటిపులి నాగరాజు



కోదాడ రూరల్,మేజర్‌న్యూస్: సంచార జాతుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంబిసి జిల్లా అధ్యక్షుడు వంటిపులి నాగరాజు అన్నారు.ఆదివారం సంచార జాతుల సంఘం ఆధ్వర్యం లో ఎంబిసి అధ్యక్షులు నాగరాజును సన్మానించిన సంధర్బంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి లు ఎంబిసిల, సంచార జాతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు. అందరు ఐక్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల జిల్లా ఇంచార్జు వెన్నెల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుకుంట్ల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల ఉపేందర్,గౌరవ సలహాదరులు హుస్సేన్, పసుపులేటి వెంకన్న, గణేష్, అరుణ్, వీరస్వామి, నాగేశ్వరావు, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


బొడ్రాయి ప్రతిష్ఠకు కుర్రి సీతారాములు జ్ఞాపకార్థం రూ.50 వేల విరాళం



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలో మార్చి 8న జరుగన్ను బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవానికి గాంధీనగర్‌కు చెందిన కుర్రి సీతారాములు జపకార్థం ఆయన కుమారులు, కుటుంబ సభ్యులు రూ.50 వేల విరాళం అందజేసారు. ఈ సంధర్భంగా కమిటీ వారు దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి యర్నేని వెంకట్ రత్నం బాబు, గంధం రంగయ్య, ఆవుల రామారావు, నాగభూషణం, సోమపంగు రంగయ్య,తోట శ్రీను, చలిగంటి లక్ష్మయ్య, చీం శ్రీను, కర్ల కాంతారావు, నాగభూషణం, కటుంబ సభ్యులు కుర్రి వెంకన్న, నాగరాజు, శ్రీను, బాలేంద్ర, నవ్య, గంధం పాండు, కమల్ తదితరులు పాల్గొన్నారు.


టి జేఏసి సమావేశానికి భారీగా తరలి వెళ్లిన అంజియాదవ్ బిసి తెలంగాణ యువజన సంఘం

ర్యాలీని ప్రారంభిస్తున్న రాష్ట్ర కోఆర్డినేటర్ యరగాని కృష్ణ



కోదాడ,మేజర్‌న్యూస్: టి జేఏసి సమావేశానికి భారీగా తరలి వెళ్ళిన అంజియాదవ్ బిసి తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్ళారు. కాగ వాహనాల ర్యాలీని రాష్ట్ర కోఆర్డినేటర్ యరసాని కృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. రైతాంగ సమస్యల పై టిజెఎసి ఛైర్మన్ కోదండ రామ్ కార్యాచరణ, రాజకీయ పార్టీ ఆవిర్వావం తదితర అంశాల పై ఈ సమావేశంలో స్పష్టత వస్తుందన్నారు. ఈ సమావేసంలో తెలంగాణ బిసి యువజన సంఘం అధ్యక్షులు అంజి యాదవ్ హాజరు కాన్నుట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొలిచలం శ్రీను, జిల్లా కన్వినర్ ఎ కృష్ణ,డివిజన్ అధ్యక్షులు బొమ్మసాయి క్రిష్ణ, ఉపాధ్యక్షుడు రిషి యాదవ్, కోదాడ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దాసరాజు వీరబాబు,చింతలపాలెం మండల అధ్యక్షుడు దేశగాని రాజశేఖర్, హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులుచిర్రా శ్రీను, భాస్కర్, వెంకన్న, నాగరాజు, కమలాకర్, వెంకటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపరాష్ట్రపతి 3 రోజుల పర్యటన



విజయవాడ, సూర్య బ్యూరో : మూడు రోజుల పాటు జిల్లా పర్యటనకు వచ్చిన భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఆదివారం మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా విమానాశ్రయం వద్ద ఉపరాష్ట్రపతికి మంత్రులు నక్కా ఆనందబాబు, దేవినేని ఉమామహేశ్వరరావు, డి.జి.పి మాలకొండయ్య, ప్రోటోకాల్ సెక్రటరీ శ్రీకాంత్, డైరెక్టర్ కర్నల్ ఆశోక్, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గౌతం సవాంగ్, కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, ఎయిర్ పోర్టు డైరెక్టర్ మధుసూధనరావులు తదితరులు వీడ్కోలు పలికారు.

ఏప్రిల్ 2తో చిరంజీవి రాజ్యసభ సభ్యత్వం పూర్తి



ఏలూరు, సూర్య బ్యూరో : మెగాస్టార్, కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి రాజ్యసభ సభ్యునిగా 2012, ఏప్రియల్ 3వ తేదీన ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం ఆనాడు ఆయనను రాజ్యసభకు పంపించి, అనంతరం కేంద్ర మంత్రి పదవిని కూడా కట్టబెట్టింది. దాదావు 6 సంవత్సరాల పాటు ఆయన పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రియల్ 2వ తేదీతో ఆయన రాజ్యసభ సభ్యత్వం ముగుస్తుంది. అయితే ఆయన మళ్ళీ క్రియాశీలక రాజకీయాలలో కొనసాగుతారా? సినీ రంగానికే పరిమితమవుతారా? అనే విషయంలో ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఆయన కాంగ్రెస్‌లోనే కొనసాగుతారా? లేక ఇతర పార్టీలో చేరతారా? అనే విషయం కూడా ఇంకా స్పష్టం కావల్సి ఉంది. పశ్చిమగోదావరిజిల్లా మొగల్తూరు మండం, మొగల్తూరు గ్రామానికి చెందిన కొణిదల శివ శంకర వరప్రసాద్ (చిరంజీవి)గా సినీ రంగ ప్రవేశం చేసి, స్వశక్తితో, కష్టపడి ఎన్నో ఉత్తమ చిత్రాలలో అద్భుతంగా నటించి, రాష్ట్రంలోను, దేశంలోను, అంతర్జాతీయంగా కూడా అభిమాన కోటిని సంపాదించుకున్న ఆయన మళ్ళీ ఇటీవల ఖైదీ నెంబర్150 సినిమాలో నటించి ఒక యువకుడి వలే అందరినీ రంజింపచేసారు. ఆయన మళ్ళీ సైరా నరసింహారెడ్డి అనే సినిమాలో ప్రస్తుతం నటిస్తున్న విషయం విధితమే. వినయం, నమ్రత, నిగర్విగా, నిరాడంబరంగా, అందరితో కలిసిపోయే మనస్తత్వం కలిగిన ఆయన సినీ రంగానికే పరిమితం అవుతారా? లేక రాజకీయాల్లో కొనసాగుతారా ? కొనసాగితే ఏ పార్టీలో ఉంటారు? అనే అంశాలు త్వరలోనే వెల్లడి కానున్నట్లు సమాచారం.

పంచాయతీ ఎన్నికలు జరిగేనా?

- సహకార సంఘాల పాలక వర్గాలు కొనసాగించినట్టే చేస్తారా?
- 'పశ్చిమ' గ్రామీణ ప్రాంతాల 'రాజకీయం'పై చర్చోపచర్చలు



ఏలూరు, సూర్య బ్యూరో : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా స్థానిక సంస్థల రాజకీయ నాయకుల, ప్రజా ప్రతినిధుల, రాజకీయ పార్టీలలో రకరకాలుగా గ్రామ పంచాయితీలపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. గ్రామపంచాయితీల కాలపరిమితి ముగియగానే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందా? లేక స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తారా అనే అంశంపై అటు రాజకీయ పార్టీలలో, ఇటు పంచాయితీ రాజ్ శాఖ ఉద్యోగులలో చర్చ జరుగుతోంది. సహకార సంఘాల పాలక వర్గాల కాలపరిమితిని పొడిగించిన పంచాయితీల పాలక వర్గాలనుకూడా కొనసాగించే అవకాశాలు ఉన్నాయా?అనే అంశంపై రకరకాల రాజకీయ చర్చలు జరుగుతున్నాయి. ఈ ఏడాది జనవరి 31వ తేదీతో సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలం ముగియకముందే ప్రభుత్వం వాటిని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

'దేశం' వెంటే సహకార సంఘాలు

కాగా జిల్లాలోని, ఆ మాటకు వస్తే రాష్ట్రంలోని అత్యధిక శాతం సహకార సంఘాలు అధికార తెలుగుదేశం పార్టీ నేతల చేతుల్లో ఉన్నాయి. 2013లో సొసైటీ పాలక వర్గాలను అత్యధికంగా ఆ పార్టీ నేతలే కైవసం చేసుకున్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సహకార ఎన్నికలను ఊరించి ఊరించి చివరకు హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలు నిర్వహించింది. దీనితో జిల్లాలోని 256 సహకార వ్యవసాయ పరపతి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. ఆనాడు దాదావుగా 186కు పైగా సంఘాలు తెలుగుదేశం పార్టీ కైవశం చేసుకుంది. అనంతరం 2013 ఆగస్టు 1వ తేదీ నాటికి మూడు విడతలు గా జరిగిన 909 గ్రామ పంచాయితీలకు జరిగిన ఎన్నికల్లో ఎక్కువగా కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆ పార్టీల సానుభూతి పరులు గ్రామ పంచాయితీ సర్పంచ్‌లుగా తెలుగుదేశం పార్టీకి ధీటుగా గణనీయంగా సాధించారు. ఆ తరువాత 2014లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ సాధారణ ఎన్నికల్లో అన్ని స్థానాలు తెలుగు దేశం పార్టీ కైవసం చేసుకోవడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌కు ఎక్కువ మంది చేరిపోయారు. గ్రామ పంచాయితీల అభివృద్ధికి ప్రభుత్వం, ఎమ్ఎల్ఏలు, ఎమ్పిలు నిధులు కేటాయిస్తారనే భావనతో ఎక్కువ మంది సర్పంచ్‌లు అధికార పార్టీలోకి ఫిరాయించారు.

సమైక్యాంధ్ర ఉద్యమం వలన చెక్ పవర్ జాప్యం

జిల్లాలోని గ్రామ పంచాయితీలకు రాష్ట్రంలో జరిగిన పంచాయితీ ఎన్నికలు పూర్తయ్యాక 2013, ఆగస్టు 2వ తేదీన ఆయా పంచాయితీల పాలక వర్గాలు ప్రమాణ స్వీకారం చేసాయి. అయితే ఆగస్టు 11వ తేదీ నుండి రాష్ట్రంలో దాదావుగా 4 నెలల పాటు సమైక్యాంధ్ర ఉద్యమం ఉవ్వెత్తున లేచింది. దీక్షలు, బందులు, రస్తారోకోలు, సభలు, సమావేశాలు పేరుతో ఆందోళనలు తీవ్రంగా జరగడంతో సర్పంచ్‌లకు అప్పటి కిరణ్‌కుమార్ రెడ్డి చెక్ పవర్ జారీ చేయడంలో జాప్యంచేసింది. కాగా ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీ నాటికి గ్రామ పంచాయితీల కాలపరిమితి ముగుస్తుండగా ముందుగానే స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తారనే వాదన వినిపిస్తుంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు 2018 డిసెంబర్‌లో జరిగే అవకాశాలు ఉంటే, పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తారనే ప్రచారం కూడా జరుగుతుంది. అదేవిధంగా 2019 మార్చిలో ఎన్నికలు జరిగితే అప్పటికి ముందుగా రెఫరండంగా పంచాయితీ ఎన్నికలు జరువుతారా? లేక మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నిర్వహిస్తారా, లేక స్పెషల్ ఆఫీసర్లను ఇప్పుడు నియమిస్తారా అనే విషయం గ్రామీణ ప్రాంతాలలో చర్చలకు దారి తీసింది. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరాన్ని కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీగా ప్రకటించినందు వలన సమీప గ్రామాలు విలీనం కావలసి ఉంది. ఆ పంచాయితీలు ఏలూరులో విలీనం అయితే ఇక నగర సంస్కృతిలోనే భాగం అవుతాయి. ఇక ప్రభుత్వ నిర్ణయంపైనే పంచాయితీల పాలన ఆధారపడి ఉంది.

కొల్లేరులో కన్నుల పండువగా పెలికాన్ పక్షుల పండుగ ప్రారంభం



విజయవాడ, సూర్య బ్యూరో : పెలికాన్ పక్షుల పండుగకు ప్రపంచ ఖ్యాతి తెస్తామని పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ చెప్పారు. అతి పెద్ద మంచినీటి సరస్సు అయిన కొల్లేరుకు అతిథుల్లా వచ్చే పెలికాన్ పక్షులు అభయారణ్యానికి వన్నెతెస్తున్నాయని అభివర్ణించారు. కష్ణాజిల్లా ఆటపాకలో పర్యాక శాఖ ఏర్పాటు చేసిన పెలికాన్ పక్షుల పండుగను మంత్రి భూమా అఖిలప్రియ లాంఛనంగా ప్రారంభించారు. గాలిలోకి బెలూన్లు వదిలి మంత్రి అఖిలప్రియ, కష్ణా కలెక్టర్ లక్ష్మీకాంతం పక్షుల పండుగకు స్వాగతం పలికారు. అంతకు ముందు కైకలూరు నుంచి ఆటపాక వరకు మంత్రి భూమా అఖిల ప్రియ కాలినడకన శోభా యాత్ర నిర్వహించారు. మంత్రితోపాటు కలెక్టర్, స్థానిక నాయకులు పాల్గొన్న ఈ యాత్రలో పెద్ద ఎత్తున నగర ప్రముఖులు, విద్యార్థులు కదం తొక్కారు. డప్పులు, మేళ తాళాలు, కళాకారుల నృత్యాలతో పాదయాత్రసందడిగా సాగింది. ఆటపాకలో గల కొల్లేటి సరస్సుకు నైజీరియా, ఆస్ట్రేలియా,ఆఫ్రికా,వంటి దేశాల నుండి కొన్ని వేల మైళ్ళు ప్రయాణంచేసి పెలికాన్ పక్షులు వస్తున్నాని, విదేశీ యాత్రికుల రాకకు ఇవి నిదర్శనాలని మంత్రి అఖిల ప్రియ అన్నారు. ఆటపాకలో డ్వాక్రా మహిళలు, యువకులు ఏర్పాటు చేసిన స్టాళ్ళను మంత్రి సందర్శించారు. కైకలూరు మహిళల ముగ్గుల పోటీలను, కబడ్డీ ఆటల పోటీలను తిలకించారు. అనంతరం టూరిజం బోటులో ఆటపాక పక్షుల కేంద్రాన్ని సందర్శించారు. పక్షుల కిలారావాల మధ్య ఎంతో ఆహ్లాదంగా ఉందని, కొల్లేరుకు తాను మొదటి సారి వచ్చానని మంత్రి అఖిల ప్రియ తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివద్ధి చేస్తామన్నారు.

మున్నూరుకాపులు ఐక్యంగా కదలాలి



భానుపురి, మేజర్‌న్యూస్: మున్నూరు కాపులు విచ్చిన్నాని అదిగమిస్తూ ఐక్యంగా ముందుకు కదలాలని స్వాతంత్ర సమరయోదులు ఉక్కరాజు పాండు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ కార్యలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్నూరుకాపులకు ప్రభుత్వం అందించే భవనాన్ని నిర్మించేందుకు మున్నూరుకాపులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రలో భవన శంఖుస్థాపన కార్యక్రమానికి గ్రామలు, మండలాల నుంచి మున్నూరుకాపులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టా కిశోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు డేగల జనార్ధన్, టి. శ్రవన్, ఎ. శ్రావన్, డిసియంఎస్ చైర్మన్ జేవిఆర్, చామల అశోక్, డి. వీరయ్య, మేదరపు మట్టయ్య, ఎస్. మనోహర్‌బాబు, హజారి రంగయ్య, మహెందర్ తదితరులు పాల్గోన్నారు.

డ్రామాలు టిడిపికే సాధ్యం

ఎమ్మెల్యే ముస్తఫా, మాజీ ఎమ్మెల్యే రావి

సూర్య జనరల్ బ్యూరో అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండ్గ కో పార్టీ చేసే డ్రామాలు ఎవరు చేయలేరని గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ముస్తఫా లు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఎంపీల సమావేసంలో కొత్త నాటకానికి తెర దీశారు. సమావేశం జరుగుతుండగానే కేంద్ర మంత్రి రాజనాధ్ సింగ్ , జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఫోన్ చేశారంటూ ప్రచారం చేశారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని వారు సలహా ఇచ్చారని మీడియా కు లీకులు ఇవ్వడం చూస్తుంటే నాటకాన్నీ ఎంత రంజింప చేశారో అర్ధమవుతుంది. నిధులు రాక పోయిన కేంద్రంతో సఖ్యత ఉంటూనే కేసుల నుంచి బయట పడటానికి ఎన్ని డ్రామాలు చేస్తున్నారో ప్రజలకు అర్ధమవుతుంది. రాష్ట్ర ప్రయోజనాలను కాలరాస్తూ మరో వైపు కేంద్రంతో జత కడుతున్నామని నిసిగ్గుగా ప్రకటన చేస్తున్నారని వారు మండిపడ్డారు. ప్రత్యేక హోదా వద్దు ప్రత్యేక ప్యాకేజీ ముద్దు అని చెప్పిన టిడిపి నేతలు బిజెపితో అంతర్గత ఒప్పందం చేసుకుని ప్రజలను మభ్య పెడుతున్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకుని రాలేని టిడిపి కేంద్ర మంత్రులు తమ పదవులకు రాజీనామా చేసి బయటకు రావాలని వారు డిమాండ్గ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానిజి అన్యాయం జరిగిందని టిడిపి నేతలు చెబుతూనే తన అసమర్ధతను కప్పి వుచుకుంటు జగన్ గారిపై విమర్శలు చేయడం వారికే సాధ్యమైందని వారు ధ్వజమెత్తారు. గత నాలుగుఏళ్లుగా ప్రత్యేక హోదా వస్తే రాష్ట్ర అభివద్దే జరుగితుందని జగన్ గారు చెప్పారని వారు గుర్తు చేశారు.



వైసిపి రాష్టఆ కార్యదర్శి కిలారి రోశయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు అఖిల పక్ష సమావేశాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. మీ వైఫ్యల్యాలను కప్పి వుచ్చుకుని ప్రతిపక్షంపై బురద చల్లాలని చూసురున్నారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంల మందపాటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు

బంద్‌కు రాజకీయ, ప్రజాసంఘాల మద్దతు



విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం రాష్ట్రం పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును నిరశిస్తూ ఈనెల 8వ తేదీన వామపక్షాలు నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు రాజకీయ పార్టీలతోపాటు ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, జి ఓబులేసుతో కలసి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై రాష్ట్ర ప్రజలందరూ ఏకాభిప్రాయంతో ఉన్నారనే సంకేతాన్ని ఢిల్లీకి చేర్చడమే ఈ బంద్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. కేంద్రం తాను చేస్తున్న తప్పిదాలను గుర్తించి, బడ్జెట్‌ను సరిదిద్దే కార్యక్రమాన్ని వూనుకునే రీతిలో బంద్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలతోపాటు వ్యాపార, వాణిజ్య వర్గాలు కూడా బంద్‌కు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా సీఎం తన వైఖరిని మార్చుకోవాలని లేదంటే ప్రజలు క్షమించరని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం, కేంద్రం నుంచి ఏమి కోరుతున్నాం, విభజన చట్టంలో ఏం చెప్పారనే విషయాలపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా డిమాండు చేశారు. అవసరమైతే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లే విధంగా ముఖ్యమంత్రి స్పందించాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

బుద్ధిజం సమాజంలో మార్పుకు దోహదం చేస్తుంది



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రపంచ శాంతికి సోదర భావంతో బుద్ధిజం పనిచేస్తూ సమాజంలో మంచి మార్పులు తీసుకొచ్చేందుకు దోహదపడుతుందని శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. ఆదివారం నగరంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విశ్వశాంతి కోసం ఏర్పాటు చేసిన అమరావతి బౌద్ధ వారసత్వ మహోత్సవము కార్యక్రమంలో రెండో రోజు ముఖ్యఅతిధిగా శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బౌద్ధ భిక్షువులు గ్లోబల్ శాంతి కోసం నగరంలో చేపట్టిన ర్యాలీనీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ప్రపంచ శాంతి కోసం అమరావతి బౌద్ధ వారసత్వ మహోత్సవము విజయవాడ కేంద్రంగా మూడు రోజులు పాటు నిర్వహించటం మన సంస్కృతీ, వారసత్వాలకు నిదర్శనమన్నారు. గ్లోబల్ శాంతికి ప్రపంచం నలుమూలల నుంచి వేలాది మంది బౌద్ధ బిక్షువులు అమరావతి ర్యాలీలో పాల్గొనటం శుభపరిణామమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బుద్ధిజానికి ప్రసిద్ధిగాంచిన ధరణికోట, భట్టిప్రోలు, ఘంటసాల, జగ్గయ్యపేట లాంటి అనేక పేరొందిన స్థలాలు ఉన్నాయన్నారు. బుద్ధునికి బోధనలకు సంబంధించి శాంతి సందేశాలను రాష్ట్ర ప్రజలకి అందించటమే కాకుండా ప్రభుత్వం వాటిని ఆచరణలో పెట్టి ప్రజలకు మేలు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతి రాజధానిలో గ్లోబల్ శాంతికోసం అర్ధవంతమైన చర్చలు ఈ మూడు రోజులు కొనసాగి అవి మానవాళికి ఉపయోగకరంగా ఉండేలా కొనసాగాలన్నారు. బద్దిజం అంటేనే అంకిత భావం, క్రమశిక్షణకు మారుపేరని తెలియజేశారు. రాష్ట్ర ప్రజల శాంతి, సౌఖ్యాల కొరకు రాష్ట్రంలో ఉన్న వురాతన బౌద్ధ స్థలాలను ఒక వేదికగా ఉపయోగిస్తామన్నారు. గ్లోబల్ శాంతికి దోహదం చేసేందుకు బుద్ధిజం ఒక సాధనంగా ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటూ ప్రపంచ వారసత్వవేదికగా భారతదేశం ఉండేలా కృషి చేస్తామన్నారు. పీడబ్ల్యూడీ గ్రౌండ్గ నుంచి హోటల్ మనోరమ వరకు నిర్వహించిన శాంతి ర్యాలీ అనంతరం పీడబ్లూడీ గ్రౌండ్గ కు బౌద్ధ భిక్షువులు చేరుకుని మెడిటేషన్‌ను నిర్వహించారు. గ్లోల్ శాంతి ర్యాలీ కార్యక్రమంలో టూరిజం శాఖ ఆర్డీ మరియు ఈడీ మల్లిఖార్జున్, కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ, అమరావతి సీఈవో నాగిరెడ్డి, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన ఉపాసక, ఉపాసికలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

న్యాయపోరాటానికి సిద్ధమవుతున్న టీడీపీ ఎంపీలు



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : టీడీపీ ఎంపీలు కేంద్రంపై పోరాటానికి సిద్ధం కాకుంటే ఏపీకి న్యాయం జరగదనే అభిప్రాయానికి వచ్చారు. ఏపీకి జరుగుతున్న అన్యాయంపై గొంతెత్తడానికి వారు సిద్ధమవుతున్నారు. "నన్ను ఆవేశపరుడన్నారు. అందరూ నా అభిప్రాయంతో ఏకీభవించారు. నిరసనలు, ఆందోళనలకు దిగిరాకపోతే చివరి అస్త్రం రాజీనామా. పార్లమెంట్ సమావేశాలు ముగిసే లోవు నిర్ణయం. మా ఎంపీలందరూ నా అభిప్రాయంతో ఏకీభవించారు" అని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి చెప్పారు. పోరాటాలకు కేంద్రం దిగిరావాల్సిందేనని, దిగిరాకపోతే మ్రాం ఆందోళనలు ఉధతం చేస్తామని ఎంపీ టీజీ వెంకటేష్ హెచ్చరించారు. ఆత్మగౌరవ నినాదం తమకు గుర్తుందని, ఊరుకోమని, తాడో పేడో తేల్చుకునే దిశగా చర్చలు జరిగాయని టీజీ వెంకటేష్ చెప్పారు. ఏపీ ప్రయోజనాల కోసం పోరాటం తప్పదని, కొనసాగుతూనే ఉంటుందని, వెనక్కి తగ్గేది లేదని ఎంపీ నిమ్మల కిష్టప్ప స్పష్టం చేశారు. తాడే పేడో తేల్చుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, పార్లమెంట్‌లో ఆందోళనలు, నిరసనలు ఉధతం చేస్తామని క్రిష్టప్ప హెచ్చరించారు. పార్లమెంట్‌లో యుద్ధానికి టీడీపీ సిద్ధంకావాలని, ఎవరు ఏం చెప్పినా తగ్గొద్దని ఎంపీలకు సీఎం చంద్రబాబు టీడీపీపీ సమావేశంలో దిశానిర్దేశం చేశారు. చంద్రబాబు పిలువుతో ఎంపీలు కేంద్రంపై పోరాటానికి సమాయత్తమవుతున్నారు.

మొదటి దశలోనే కాన్సర్‌ను గుర్తించటం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చు

స్పీకర్ కోడెల శివప్రసాదరావు

విజయవాడ, సూర్య బ్యూరో : మొదటి దశలోనే కాన్సర్‌ను గుర్తించటం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చునని ప్రతిఒక్కరూ క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు ముందస్తుగా చేయించుకుంటే మంచిదని శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. ఆదివారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలోప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు క్యాన్సర్ గురించి అవగాహన కలిగించడానికి తానా ఫౌండేషన్ మరియు రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యములో 5 కే వాక్ కార్యక్రమాన్ని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు నిర్వహించారు. ఈ 5 కే వాక్ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ముఖ్యఅతిధిగా పాల్గొని 5 కే వాక్ ను లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించాల్సి ఉందని అప్పుడే దీనిని నివారించగలుగుతామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల సహాయంతో క్యాన్సర్ పై అవగాహన కల్పించటానికి ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎంతో బాగా దోహదపడతాయన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఫిబ్రవరి 4, 5 తేదిలలో మొబైల్ ఆసుపత్రి ద్వారా ఇందిరాగాంధీ స్టేడియంలో చేస్తున్నారన్నారు. క్యానర్స్‌ను మొదటి దశలోనే గుర్తించడం ద్వారానే నివారించవచ్చని ప్రతిఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ముందస్తుగా చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ క్యాన్సర్ పై ప్రజలలో అవగాహన కల్పించడానికి 5కే రన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్యాన్సర్‌కు సంబంధించిన అత్యాధునిక వైద్యపరికరాలు నేడు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. నేడు ఆధునిక వైద్యపరికరాల వలన క్యాన్సర్ నుంచి ప్రజలను రక్షించివచ్చన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను రూవుమాపేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున ప్రజలకు వైద్యసదుపాయాలు కల్పిస్తూ, ప్రజలకు అవగాహనకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటానికి తోడ్పాటు అందిస్తుందన్నారు. క్యాన్సర్ వ్యాధిని జయించిన విజేత పి.జ్యోతి ప్రసంగిస్తూ తనకు ఉన్న రొమ్ము క్యాన్సర్ ఉందని ముందుగా గుర్తించడం వలన ముందుగా మందులు వాడటం వలన క్యాన్సర్ పూర్తిగా నయమైందని, పూర్తిగా ఆరోగ్యవంతంగా ఉన్నానని పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మురళీమోహన్, గోకరాజు గంగరాజు, డి.జి.పి మాలకొండయ్య, మేయర్ కోనేరు శ్రీధర్, కమీషనర్ ఆఫ్ పోలీస్ గౌతమ్ సవాంగ్, శాసనసభ్యులు బోడేప్రసాద్, రూట్స్ సంస్థ అధ్యక్షులు డా.పి.వి.యస్ విజయబాస్కర్, తానా అధ్యక్షులు నిరంజన్, కోఆర్డినేటర్ సురేష్, వివిధ కళాశాలలకు చెందిన 600 మంది విద్యార్థినీ, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




వివాహ పరిచయ వేడుకలను సద్వినియోగం చేసుకోవాలి



భానుపురి, మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యలు వివాహ పరిచయ వేడుకలను సద్వినియోగం చేసుకొని జీవిత భాగస్వాములను ఎంచుకోవాలని సూరాయపేట ఆర్య వైశ్య మ్యారేజ్‌లైన్ అసోసియోషన్ అధ్యక్షులు బండారు రమేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రలోని స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆర్యవైశ్య అసోసియోషన్ ఆద్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆర్యవైశ్యవివాహ పరిచయ వేదికను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆంద్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వివాహ పరిచయ వేదికలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వివాహక పరిచయ వేదికకు 450 మంది అబ్బాయిలు, 250 మంది అమ్మాయిలు హాజరయినట్లు తెలిపారు. వీరిలో 14 మందికి వివాహం కుదిరిందని తెలిపారు. ఈ కార్యకరమంలో అసోసియోషన్ సభ్యులు పబ్బతి హన్మంతరావు, తాటికొండ వెంకన్న, బండారు సుధాకర్, ఈగ సోమయ్య, గజ్జి రమేష్, బెలిదే శ్రీనాద్, ఉప్పు వెంకటేశ్వర్లు, నూనె పాండయ్య తదితరులు పాల్గోన్నారు.

రంగస్థల కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

జిల్లా అధ్యక్షుడు ధర్మూరి వెంకటేశ్వరావు



మునగాల,మేజర్‌న్యూస్: రంగస్థల కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మూరి వెంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రం లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడరు. రంగస్థల కళాకారులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, పింఛన్ సౌకర్యం, బస్సు, ట్రైన్ పాసలు ఇవ్వాలన్నారు.అనంతరం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా పోతుగంటి రవి ప్రధాన కార్యదర్శిగా అనంతు బిక్షం, ఉపాధ్యక్షునిగా గోపిరెడ్డి వెంకట్ రెడ్డి, కోశాధికారి కూచిపూడి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఉపేందర్ , కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు జగన్ మోహన్ రావు, కోదాడ మండల అధ్యక్షులు తిరుమలగిరి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ క్యాన్సర్ డే అవగాహన సదస్సు

విజయవాడ, సూర్య బ్యూరో : ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా క్యాన్సర్‌పట్ల మరింత అవగాహనను కలిగించడానికి, క్యాన్సర్ త్వరగా కనుగొనవలసిన ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడానికి చేయూత ట్రస్ట్, శుభాకర్ ట్రస్ట్‌వారి భాగస్వామ్యంలో ఆదివారం మణిపాల్ కాంప్రహెన్సివ్ క్యాన్సర్ సెంటర్ అనే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తులతోపాటు 300 మంది క్యాన్సర్ బారి నుండి బయటపడిన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ దర్శకులు శ్రీకాంత్ అడ్డాల జెండా ఊపి వాక్‌థాన్‌ను ప్రారంభించారు. ప్రముఖ గీత రచయిత, కవి భువనచంద్ర క్యాన్ సర్వైవర్స్ క్లబ్‌ను ప్రారంభించారు. శుభాకర్ ట్రస్ట్‌కు చెందిన ఎం.ఎస్.సి. బోస్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ యనిట్‌హెడ్గ డాక్టర్ కంటివూడి సుధాకర్ మాట్లాడుతూ తమ హాస్పిటల్స్‌లోని అంకాలజీ విభాగం రాష్ట్రంలోనే అత్యుత్తమైన సదుపాయాలు కలవని, ఇందులో స్క్రీనింగ్, ఎవాల్యూయేషన్, డయాగ్నసిస్, చికిత్స ఇంకా రీహ్యాబిలిటేషన్ మొదలగు అన్ని క్యాన్సర్‌కు సంబంధించినవి అందిస్తూ క్యాన్సర్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను అందరికీ వివరిస్తున్నామన్నారు. మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ చికిత్సవలన వచ్చే ఇబ్బందుల నుంచి త్వరితగతిన వాటి నుంచి విముక్తి పొందడానికి మిస్ సమర మహేంద్రతో కలిసి క్యాన్సర్ రికవరీ, రీహ్యాబిలిటేషన్‌ను ప్రారంభించారు. ఇందులో ఆహార నియమాలు, న్యూట్రిషియన్ సలహాలు, మెడిటేషన్, యగాథెరపీ, శిక్షణ మొదలగు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రముఖ మోడల్, సినీ నటి లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ మణిపాల్ హాస్పిటల్స్ వారి కార్యక్రమంలో భాగమైనందుకు ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ ప్రచారం క్యాన్సర్ పట్ల గల అపోహలు భయాలను తొలగించడానికి, అవగాహన కలగడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్య జీవనసరళి, క్యాన్సర్ జబ్బుని త్వరగా కనుగొనడం, దీని గురించి చక్కగా తెలుసుకుని వుండటం అనేవి క్యాన్సర్‌ను ఓడించడానికి ముఖ్యమన్నారు. వాట్సప్ గ్రూప్ ప్రారంభం అనేది రక్తం అవసరమయ్యే రోగులకు సహాయపడటానికి, దీని ద్వారా క్యాన్సర్‌తో పోరాడే వారికి ఒక క్రొత్త ఆశను కలిగించడానికి పెద్ద ప్రభావాన్ని కలిగిచేందుకు ఒక చిన్న అడుగు మ్రామేనన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్లు ధర్మేంద్రకుమార్, పి.శరత్‌చంద్ర, వి.రామకృష్ణ, ఎస్.ప్రతాప్‌రెడ్డి, డి.మాధవ్ తదితరులు సహాయ సహకారాలు అందించారు.






మనసుల్ని కలిపే మనోహరాలు

మన రైల్వే వంతెనలు

వెంబనాడ్ వంతెన

దేశంలోనే అత్యంత పొడవైన రైల్వే బ్రిడ్జిగా పేరుగాంచిన వెంబనాడ్ బ్రిడ్జి (దీనిని వల్లార్పాదం బ్రిడ్జి అని కూడా పిలుస్తారు)ని కొచ్చి (కేరళ) వద్ద ఎడపల్లి-వల్లార్పాదం ఏరియాలను కలుపుతూ వెంబనాడ్ లేక్‌పై నిర్మించారు. ఈ బ్రిడ్జి నిర్మాణ వ్యయం 350 కోట్ల రూపాయలు. పొడవు నాలుగున్నర కిలోమీటర్లు. అత్యా,ధునిక సిగ్నలింగ్ వ్యవస్థతో అద్భుత ఇంజనీరింగ్ నైపుణ్యంతో ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగింది. ఈ వంతెనకు మరో రికార్డు కూడా ఉంది. అదేంటంటే.. అతి తక్కువ కాలంలో నిర్మాణం పూర్తయిన విశేషం దీని సొంతం. కేవలం ఒకటిన్నరేళ్లలో దీన్ని పూర్తి చేశారు. మొత్తం 231 పిల్లర్లపై ఈ వంతెన నిర్మా ణం జరిగింది. జూన్ 2007లో నిర్మాణం ప్రారంభించబడి 31 మార్చి 2010 లో పూర్తయింది. 11 ఫిబ్రవరి 2011న ఈ బ్రిడ్జిని అధికారికంగా జాతికి అంకి తం చేశారు.



రహదార్లను ఎంత చక్కగా నిర్మించినా అవి నదుల దగ్గర తపీమని ఆగిపోతే ప్రయోజనముండదు. రోడ్లు ఎంత ముఖ్యమో వంతెనలు కూడా అంతే అవసరం అని గ్రహించాలి మనం. మన దేశంలో నదుల మీద, చెరువుల మీద ఎన్నో రైలు వంతెనలు ఉన్నాయి. అయితే పొడవులో, ప్రత్యేకతలో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన రైలు వంతెనలు కొన్నే ఉన్నాయి. అవి ప్రస్తుతం పర్యాటకుల చేత విశేషంగా ఆకర్షించబడుతున్నాయి. ఇప్పుడు మీకు తెలపబోయే దేశంలోని రైలు వంతెనలు అతి పొడవైనవి , అలాగే ఎన్నో ప్రత్యేకత గలవి. ! వంతెన (బ్రిడ్జ్) వివిధ అవసరాల కోసం మనిషి నిర్మించిన కట్టడం. వంతెనను సంస్కృతంలో 'సేతువు' అంటారు. వంతెనలు ఎక్కువగా నదులు, రహదారి, లోయలు మొదలైన అడ్డంకుల్ని అధిగమించడానికి ఉపయోగిస్తాం. అనేక ప్రాంతాలను కలిపే ఇండియాలోని మొదటి పది రైల్వే వంతెనల వివరాలేమిటో ఒకసారి చూసేద్దామా !

హేవ్లాక్ బ్రిడ్జ్

రాజమండ్రి నుండి కొవ్వూరు వైపు రైళ్ళ రాకపోకలకు అప్పటి మద్రాసు గవర్నరు హేవలాక్‌చేప్రారంభింపబడింది. ఇంతటి పెద్ద వంతెనను సాంకేతిక పరిజ్ఞానం అంతగా లేని ఆ రోజుల్లోనే కేవలం మూడు సంవత్సరాలలోపే (1897 నవంబరు 11వ తేది నిర్మాణం మొదలై 1900 ఆగష్టు 6వ తేదీ నాటకి) నిర్మించడం ఒక విశేషమైతే అనుకొన్నదానికంటే తక్కువ ఖర్చు అవటం మరో విశేషం. నిర్మాణానికి 50,40,457 రూపాయలు అంచనా వేస్తే ఖర్చయింది 46,89,849 రూపాయలట! ఈ బ్రిడ్జ్ పై చిట్ట చివరగా కోరమాండల్ ఎక్స్ ప్రెస్ 1997 మార్చి 12న వెళ్ళిన తరువాత రాకపోకలను శాశ్వతంగా ఆపి వేసారు. పాత బ్రిడ్జికి సమీపంలో మరో కొత్త బ్రిడ్జిని అర్ధవలయాకారవు డిజైన్ తో ప్రస్తుత ఆర్చి బ్రిడ్జి నిర్మాణం జరిగింది.



నరనారాయణ సేతు

బ్రహ్మపుత్ర నదిపై నిర్మించి ఈ వంతెన దేశంలో నాలుగో అది పొడవైన వంతనెగా గుర్తింపు పొందింది. అస్సాంలోని జోఘిగోపా - పంచరత్నల మధ్య నిర్మించిన ఈ వంతెన పొడవు రెండు కిలో మీటర్లు. 15 ఏప్రిల్ 1998లో అప్పటి భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయి ఈ వంతెనను ప్రారంభించారు. కోచ్' రాజ్య వంశానికి చెందని నర నారాయణ్ పేరుమీదుగా ఈ వంతెనకు నరనారాయణ సేతుగా నామకరణం చేశారు. డబుల్ డెక్ మోడ ల్లో నిర్మించిన ఈ వంతెన నిర్మాణానికి 300 కోట్ల రూపాయలు ఖర్చయింది.

విద్యాసాగర్ సేతు

ప్రముఖంగా దీనిని రెండవ హౌరా వంతెన అని పిలుస్తారు. ఇది కొత్త టోల్ వంతెన కేబుల్ ఉండి ఆసియాలోనే పెద్దది గా ఉన్నది. వంతెన యొక్క పరిపూర్ణ మహత్వము స్ఫూర్తిని`స్తూ విస్మయం మరియు రాత్ర దీపాల వెలుగులో అద్భుతం గా ఉంటుంది. విద్యాసాగర్ సేతు చూడటానికి వెళ్ళినప్పుడు వంతెన మరియు నది యొక్క మంత్రముగ్ధులను చేసే వీక్షణను నదిలో పరావర్తనం ద్వారా చూడవచ్చు.

మహానది రైల్వే వంతెన

ఈవంతెన మహానది నదిపై సుమారు 2.100 కి. మీ .పొడవున నిర్మించినారు. ఈ బ్రిడ్జ్ కటక్ సమీపాన ఒరిస్సా రాష్ట్రము లో ఉన్నది. మహానది పై మొదటి బ్రిడ్జ్ భూత్ముండై సమీపాన కలదు. ఈ బ్రిడ్జ్ రెండవది. భారత దేశంలో కెల్ల పొడవైన రైలు వంతెనలలో ఈ వంతెన కూడా ఒకటి మరియు ఒరిస్సా రాష్ట్రంలో కెల్ల పెద్ద వంతెన. వేగంగా వెళ్లే రైలులో ఈ నదిపై నిర్మించిన వంతెన మీద వెళితే భలే థ్రిల్లింగా ఉంటుంది. ఈ నది పైనే నిర్మించిన దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన హీరాకూడ్ డ్యామ్ సంబల్ పూర్ జిల్లాలో చూడవచ్చు.

నెహ్రూ సేతు

వెంబనాడ్ బ్రిడ్జి మొదటిస్థానం కైవసం చేసుకునేంతవరకు నెహ్రూ సేతుదే మొదటి స్థానం. ప్రస్తుతం రెండవస్థానంలో కొనసాగుతున్న ఈ బ్రిడ్జి 1900 సంవ త్సరంలో బ్రిటీష్ వారిచే నిర్మించబడింది. బిహార్‌లోని డెహ్రి- సోన్ టౌన్లను కలుపుతూ బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన ఈ వంతెన పొడవు మూడున్నర కిలోమీటర్లు. మొత్తం 93 పిల్లర్లపై నిర్మించిన ఈ బ్రిడ్జి నిర్మించినవుడు దేశంలో అత్యంత పొడవైన రైలు వంతెనగా, ప్రపంచంలో రెండవ అత్యంతం పొడవైన రైలు వంతెనగా గుర్తింపు కలిగివుంది.







గోదావరి ఆర్చి బ్రిడ్జి

ప్రస్తుతం దేశంలో 3వ అతిపెద్ద రైలు వంతెనగా, ఆసియాలోనే 2వ అతిపెద్ద రైలు-రోడ్డు బ్రిడ్జిగా కొనసా గుతున్న గోదావరి ఆర్చి బ్రిడ్జి. ఇక్కడ ఇప్పటివరకు నిర్మిం చిన మూడు బ్రిడ్జిలలో కొత్త వంతెన. 1997 నుండి వాడుక లోకి వచ్చిన ఈ వంతెన అంతకుముందు గోదావరి బ్రిడ్జి'గా పేరుతో ఉండేది. ఈ వంతెన పొడవు రెండన్నర కిలోమీటర్లు. రాజమండ్రి నుండి కొవ్వూరు వరకు గోదావరి నదిపై ఈ వంతె న నిర్మించారు.






కొణార్క్ రైల్వే వంతెన

కొనార్క్ రైల్వే వంతెన జువారి నదిపై నిర్మించినారు. ఈ వంతెన పొడవు 1.319 కి. మీ. ఉంటుంది. ఈ రైల్వే వంతెన చూడటానికి చూడముచ్చటగా ఉంటుంది. ఈ వారధి మహారాష్ట్ర మరియు గోవా రాష్ట్రాలను కలువుతుంది. కార్బుడే అనే టన్నెల్ ఇక్కడ అదికూడా మహారాష్ట్రలోని రత్నగిరి సమీపంలో ఉంది. ఈ టన్నెల్ దేశంలోని పొడవాటి రైల్వే టన్నెల్ గా ప్రసిద్ధి చెందింది.

శరావతి రైలు వంతెన

శరావతి నది కర్నాటక రాష్ట్రం నందలి ప్రవహిస్తుంది. ఇది పశ్చిమాన ఉన్న అరేబియా సముద్రంలో ఉత్తర కర్నాటక జిల్లాలలోని హొన్నవర్ సమీపాన కలుస్తుంది. ఈ వంతెన పొడవు 2.060 కి. మీ. పశ్చిమాన వుట్టి పశ్చిమాన నే సముద్రంలో కలిసే నదిగా ఖ్యాతి గడించింది. ఈ నది పై సాగర తాలూకాలో ఉన్న లింగనమక్కి ఆనకట్ట కట్టినారు. ఈ నది 253 మీటర్ల ఎత్తునుంచి దూకుతుంది. దేనినే జోగ్ జలపాతంగా పిలుస్తాము. ఇక్కడ వృక్ష సంపద అధికంగా ఉంటుంది. ఈ జలపాతం వద్దనే ఎన్నో సినిమా షూటింగ్‌లు జరుగుతుంటాయి.








పంబన్ బ్రిడ్జి

భారత దేశవు తొలి సముద్రవు వంతెన అయిన పంబన్ బ్రిడ్జికి దేశంలో ఏ బ్రిడ్జికీ లేనన్ని ఎన్నో ప్రత్యేకతలున్నాయి. తమిళనాడులోని రామేశ్వరానికి వెళ్ళేదారిలో కనిపిస్తుంది ఈ పంబన్ రైలు మరియు రోడ్ బ్రిడ్జి. ఈ వంతెన రామేశ్వరం ద్వీపాన్ని - భారత ప్రధాన భూభాగాన్ని కలువుతుంది. ఈ పంబన్ బ్రిడ్జి భారతదేశవు తొలి సముద్రవు వంతెన, దీని నిర్మాణం బ్రిటీ ష్ వారికాలంలో 1887లో మొదలయి 1912లో పూర్తయింది. భారతదేశం లో ఉన్న సముద్రవు వంతెనలలో ఇది రెండవ అతి పెద్ద సముద్రవు వంతెన. ఈ వంతెన దాదావు 2 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఇది సముద్రం మీద జలసంధి మీద నిర్మించారు కాబట్టి ఓడల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఈ బ్రిడ్జి మధ్య భాగం రెండుగా విడివడి పైకి లేవడం ఈ వంతెన ప్రత్యేకత. ఈ బ్రిడ్జికి 143 స్థంబాలున్నాయి. మీకొక విషయం తెలుసా ?? ఈ వంతెన ప్రవేశం వద్ద ఒక వ్యక్తి ఏడుస్తూ కొన్ని శరీర అవయవాలు పట్టుకుని నిలబడ్డట్లు ఉంటుందట.


సూర్య
హైదరాబాద్
సోమవారం
5 ఫిబ్రవరి 2018
10
cinema@suryaa.com
సూర్య సినిమా

ఒత్తిడికి తలొగ్గేనా?



ఇకపై సినిమాల్లో నటించనని అంటూ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్టేట్మెంటుతో ఫ్యాన్స్ తీవ్ర ఆశాభంగానికి లోనుకావడం తెలిసిందే. ఈనేపథ్యంలో ఎన్నికలకు తేరా తీసేలోపు పవన్ కనీసం ఒక సినిమా అయినా చేసి తీరాల్సిందేనని పవన్ సన్నిహితులు ఒత్తిడి చేస్తున్నారని సమాచారం. పవన్ కూడా ఈ విషయమై మెల్లగా మెత్తపడుతున్నారని.. త్వరలోనే పవన్ నటించే సినిమా వివరాలు వెల్లడి కానున్నాయని పవన్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఏ.ఎం.రత్నంకు ఒక సినిమా, మైత్రి మూవీస్‌కి ఒక సినిమా చేసేందుకు పవన్ కమిటై ఉన్నారు. మరి ఈ రెండిట్లో ఏ సినిమా ముందు మొదలవుతుందో వేచి చూడాల్సిందే!

సంక్రాంతి బరిలో సాహో



తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఏక కాలంలో సుమారు 200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న 'సాహో' చిత్రం 2019 సంక్రాంతి బరిలో దిగుతోందని సమాచారం. సంక్రాంతికి కొంచెం ఆలశ్యంగా వచ్చి 'భాగమతి'తో బిగ్గెస్ట్ హిట్ కొట్టిన యూవీ క్రియేషన్స్ వచ్చే సంక్రాంతిని ఇప్పటినుంచే రిజర్వ్ చేసుకోవడం విశేషం. ప్రభాస్ సరసన శ్రద్ధ కపూర్ నటిస్తున్న ఈ చిత్రానికి సుజిత్ దర్శకత్వం వహిస్తున్నారు.

మహేష్‌బాబు మనసు దోచుకున్న ఆ మగువ ఎవరంటే..?




మెయిల్, పేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి మాధ్యమాలు రాజ్యమేలుతున్న నేటి తరుణంలో తన అభిమాన నటుడు మహేష్ బాబుకి ఉత్తరం రాసి, దానిని పోస్టులో పంపడం ద్వారా మనసు దోచుకుంది నేహా అనే అభిమాని. తన అభిమానాన్ని అక్షర రూపంలో వ్యక్తీకరించిన తీరుతోపాటు.. దానిని తనకు చేరవేసిన విధానం మహేష్ బాబును అమితంగా ఆకట్టుకుంది. దాంతో ఆయన నేహా రాసిన లెటర్‌ని ట్విట్టర్‌లో పోస్ట్ చేసి మరీ నేహాకు బదులిచ్చారు. దీంతో ఇకపై మహేష్ బాబు ఫ్యాన్స్ అంతా ఇకపై ఉత్తరాలు రాసి పోస్ట్ చేయడం ఖాయం. అదే జరిగితే పోస్ట్‌మాన్‌లకు చాలా కాలం తర్వాత చేతి నిండా పని దొరకడం ఖాయం!

ఇప్పట్లో వేడి చల్లారనిచ్చేలా లేదు

దీపిక పదుకొనె రూట్ చాలా డిఫరెంట్ అని చెప్పాలి. ప్రేమ కథల నుంచి యాక్షన్ కామెడీ అన్ని వేరియేషన్స్‌లో కనిపించి చివరికి హిస్టారికల్ సినిమాల్లో కనిపించి శబాష్ అనిపించుకుంది. ముఖ్యంగా ఎమోషన్ సీన్స్ పండించడంలో దీపికకు ఎవరు సాటిరారని చెప్పవచ్చు. పద్మావత్ సినిమాల్లో ఆమె నటనకు ఫిదా కానివారు లేరంటే అది అతిశయోక్తి కాదు. ముఖ్యంగా దీపిక గ్లామర్ వరల్డ్‌లో చేస్తోన్న ప్రయోగాలు నిజంగా ఒక ట్రెండ్ సెట్టర్ అని చెప్పాలి. పద్మావత్ సినిమాలో ఆమె కనిపించిన తీరు ఒక ఎత్తు అయితే ప్రస్తుతం మ్యాగజైన్‌లపై మెరుస్తోన్న తీరు మరొక ఎత్తు. ఇంతకుముందు కూడా ఈ హాట్ బ్యూటీ చాలాసార్లు ఫ్యాషన్ లుక్‌లో చాలా హాట్‌గా కనిపించింది. కానీ ప్రస్తుతం ఇస్తోన్న లుక్స్ అయితే షాకింగ్ అని అందరి నోటా వినిపిస్తోంది!!



అమర్ అక్బర్ ఆంథోని
కాజల్ నివేదా అంజలి



రవితేజ-శ్రీనువైట్ల కాంబినేషన్‌లో ఇంతకుముదు 'నీకోసం, వెంకీ, దుబాయి శీను' చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు తాజాగా వీరిద్దరి కలయికలో మరో చిత్రం తెరకెక్కనుంది. 'అమర్ అక్బర్ ఆంథోని' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రి ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో రవితేజ త్రిపాత్రాభినయం చేస్తున్నారు. అందువల్ల ముగ్గురు రవితేజలకు ముగ్గురు హీరోయిన్లు అవసరం కాబట్టి.. గత కొన్ని రోజులుగా హీరోయిన్ల వేటలో ఉన్న చిత్ర బృందం ఇప్పటికే ఇద్దరు హీరోయిన్స్‌ను ఫైనలైజ్ చేసిందని సమాచారం. రవితేజతో ఇప్పటికే రెండు సినిమాలు (వీర-సారొచ్చారు) చేసిన కాజల్‌ను మెయిన్ హీరోయిన్‌గా ఎంపిక చేయగా.. రైజింగ్ హీరోయిన్ నివేదా థామస్‌ను మరో హీరోయిన్‌గా సెలక్ట్ చేశారని తెలుస్తోంది. కాగా.. మూడో హీరోయిన్‌గా.. ఇదివరకు రవితేజతో 'బలుపు' చిత్రంలో నటించిన అంజలిని తీసుకొనే అవకాశముందన్నది అనధికారిక వర్గాల సమాచారం.







అర్చన పెళ్లి త్వరలో



అర్చన అలియాస్ వేదం అలియాస్ వేదా శాస్త్రి త్వరలో పెళ్లి పీటలెక్కనుంది. ఈ విషయాన్ని అర్చన స్వయంగా వెల్లడించింది. సినిమాల ద్వారా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయిన అర్చన.. ఇటీవల పాల్గొన్న 'బిగ్ బాస్' ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అర్చన పెళ్లాడనున్న అదృష్టవంతుడి పేరు తనయ్. హైదరాబాద్‌కి చెందిన తనయ్‌కి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది!

రంగంలోకి దిగుతున్న రచయిత

విద్యాసాగర్ రాజు స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తూ నటించిన చిత్రం "రచయిత". దుహర మూవీస్ పతాకంపై కళ్యాణ్ ధూలిపల్ల ఈ థ్రిల్లింగ్ లవ్ స్టోరీని నిర్మిస్తున్నారు. సెన్సార్ సహా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకొన్న "రచయిత" చిత్రాన్ని ఫిబ్రవరి 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తుండగా.. ఫిబ్రవరి 10న ఒంగోలులో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నిర్మాత కళ్యాణ్ ధూలిపల్ల మాట్లాడుతూ.. "స్వచ్ఛమైన-అందమైన ప్రేమకథగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. 1950 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ ఇది. పీ సంచితా పదుకోనే ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. ప్రీ రిలీజ్ వేడుక ఫిబ్రవరి 10న ఒంగోలులోని మినీ స్టేడియంలో నిర్వహించనున్నాం" అన్నారు.





సుష్మా స్వరాజ్ ఆలోచన అంతా ఎన్నికలపైనే ఉంటే ఇంతే మరి

న్యూఢిల్లీ : కర్నాటక సహా పలు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం ఎలా అన్న విషయాన్నే ఆలోచిస్తు ఉన్నారేమో విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ 'పరీక్షలు' అనడానికి బదులుగా 'ఎన్నికలు' అనేశారు. ఒకసారి కాదు. మొత్తం మూడు సార్లు 'ఎగ్జామ్స్' అనాల్సిన చోట 'ఎలక్షన్స్' అని తప్పులో కాలేశారు. ప్రధాని నరేంద్ర మోడీ రచించిన 'ఎగ్జామ్ వారియర్స్' పుస్తకాన్ని మరో కేంద్ర మంత్రి ప్రకాష్ జావదేకర్‌తో కలిసి సుష్మా ఆవిష్కరించిన వేళ ఈ ఘటన జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేలా మాట్లాడే క్రమంలో సుష్మా పలు మార్లు ఎన్నికలను ప్రస్తావించడంతో ఆహూతులంతా విస్మయానికి లోనయ్యారు. 'మార్చి నెల పరీక్షలకు సమయం' అనబోయి, 'మార్చి నెల ఎన్నికల సమయం' అన్నారు. అలా మూడు సార్లు తప్పు మాట్లాడిన ఆమె తం'ను తాను సమర్థించుకుంటూ తమ మనసులలోకి తరచు ఎన్నికలు వస్తూనే ఉంటాయని చెప్పారు. విద్యార్థుల జీవితాల్లో అత్యంత క్లిష్టమైన సమయం పరీక్షలేనని మంత్రి అంటూ, వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు ఇచ్చారు. ప్రధాని మోడీ విద్యార్థుల కోసం 25 సూత్రాలను ఈ పుస్తకంలో వివరించారని, వాటిని ఫాలో కావాలని కోరారు. ఇక సుష్మా ఆలోచన అంతా ఎన్నికల చుట్టూనే తిరుగుతూ ఉంటే ఇంతే కదా అని అక్కడికి వచ్చిన వారు చర్చించుకోవడం కనిపించింది.

అల్లర్లు సృష్టించినందుకు రూ. 70 కోట్లు

- ఉగ్ర మూకలకు నిధుల కేసులో ఆసక్తికర విషయాలు వెల్లడి
- 12 కోట్ల వరకు కాశ్మీర్‌లోని హుర్రియత్ నేతలకు అందజేత
- బిట్టా కరాటేకు కాశ్మీర్ వ్యాప్తంగా అనుచరులు
- నిజంగా బుర్హాన్ వనీ కోసమే అల్లర్లు జరగలేదు



శ్రీనగర్ : కాశ్మీర్ లోయలో అల్లర్లు సృష్టించినందుకు బిట్టా కరాటే అనే అత్యంత క్రూరమైన వేర్పాటువాదికి పాకిస్తాన్ నుంచి రూ. 70 కోట్లు అందినట్లు తేలింది. కాశ్మీర్‌లో ఉగ్ర నిధుల కేసులో పలు కీలక విషయాలను ఎన్ఐఏ తన చార్జిషీట్‌లో పేర్కొంది. ఇటీవల పటియాలా హౌస్‌కోర్టులో ఈ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఇందులో పలు ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. 2016 జులైలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిజ్బుల్ కమాండర్ బుర్హాన్ వనీ మృతి అనంతరం పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి. ఈ అల్లర్లను ఎగదోస్తున్నందుకు దాదాపు రూ. 200 కోట్ల నగదు వేర్పాటువాదులకు అందినట్లు తేలింది. భారత మోస్ట్ వాంటెడ్ జాబితాలోని హాఫీజ్ సయీద్ కూడా రూ. 12 కోట్ల వరకు కాశ్మీర్‌లోని హుర్రియత్ నేతలకు అందజేసిన విషయం కూడా బయటకు వచ్చింది. కాశ్మీర్‌లో అల్లర్లు సృష్టించేందుకు వేర్పాటువాదులు ప్యాకేజీలు కూడా పెట్టారు. బిట్టా కరాటే అనే వేర్పాటవాదిని విచారించినప్పుడు ఎన్ఐఏకు నిర్ఘాంత పోయే నిజాలు తెలిశాయి. కాశ్మీర్‌లో అల్లర్లు సృష్టించేందుకు పాక్‌కు ఒక ఆఫర్ కూడా ఇచ్చినట్లు తెలిసింది. రూ. 70 కోట్లు ఇస్తే ఆరు నెలల పాటు అల్లర్లు సృష్టిస్తానని అతను ప్రతిపాదించినట్లు ఎన్ఐఏ తెలియజేసింది. బిట్టా కరాటేకు కాశ్మీర్ వ్యాప్తంగా అనుచరులు ఉన్నారు. దీనిని అవకాశంగా తీసుకొని అతను ఈ ప్రతిపాదన చేసినట్లు సమాచారం. కాశ్మీర్‌లో పాక్ పారించిన రూ. 200 కోట్లలో అతనికే అత్యధికంగా నిధులు అందాయి. బిట్టా కరాటే అసలు పేరు ఫరూఖ్ అహ్మద్ దార్. జమ్ము కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ చైర్మన్. 1990లో కాశ్మీరీ పండిట్లను తుడిచివేసిన వ్యక్తి అతనేనని ఆరోపణలు ఉన్నాయి. కాశ్మీర్ లోయలో అత్యంత క్రూరుడిగా అతనికి పేరు ఉంది. 1998లో 38 రోజుల పాటు పాకిస్తాన్‌లో శిక్షణ పొందాడు. అల్లర్లు సృష్టించడంలో, భారత్‌పై వ్యతిరేకతను ఎగదోయడంలో అక్కడే నైపుణ్యం సాధించాడు. 2016 జూలై 8 బుర్హాన్ వనీ ఎన్‌కౌంటర్ తరువాత బిట్టా మళ్లీ రంగంలోకి దిగాడు. కాశ్మీర్‌లోని ఉన్న తన అనుచరులు మొత్తాన్ని ఏకం చేశాడు. పాక్, హుర్రియత్‌కు అనుసంధాన కర్తగా వ్యవహరించాడు. అప్పటికే సిద్ధం చేసుకున్న అల్లర్ల ప్రణాళికను అమలులో పెట్టాడని ఎన్ఐఏ తేల్చింది. బుర్హాన్ వనీ ఎన్‌కౌంటర్‌కు కొన్ని నెలలకు ముందే బిట్టా పాక్‌తో కలసి భారీ ఎత్తున అల్లర్లకు ప్రణాళిక రచించాడు. దీనిలో ఉగ్ర సంస్థ లష్కరే తోయిబా కూడా కీలక పాత్ర పోషించింది. బుర్హాన్ వనీ ఎన్‌కౌంటర్‌ను ఈ అల్లర్లకు సాకుగా వాడుకున్నాడు. అదే సమయంలో ఉగ్రనేత హాఫీజ్ సయీద్ రూ. 12 కోట్ల నగదును దుబాయి నుంచి చాందినీ చౌక్‌కు పంపించాడు. ఈ నిధుల తరలింపునకు హవాలా మార్గాన్ని ఎంచుకున్నారు. తొలుత నిధులను దుబాయి, అబు ధాబీలకు తరలించారు. అక్కడి నుంచి బాలిమరన్, ఢిల్లీలోని చాందినీ చౌక్‌లకు చేర్చి పంపిణీ చేశారు. ఈ నిధులు అందుకున్న వారిలో కాశ్మీర్‌లోని ఆల్ పార్టీ హుర్రియత్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఎస్ఎఎస్ గిలానీ, మిర్వాయిజ్ ఉమర్ ఫరూఖ్, యాసిన్ మాలిక్ వంటి నేతలు ఉన్నారు. వారికి నిధులు అందజేయడంలో ఢిల్లీలోని పాక్ హైకమిషన్ కార్యాలయ సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ఈ విషయాలన్నీ కాశ్మీర్‌లోని వేర్పాటువాది నయిమ్ ఖాన్‌ను ప్రశ్నించినప్పుడు బయటకు వచ్చాయి.

సుఖోయ్-25పై క్షిపణి దాడి

క్షిపణి దాడిలో కుప్పకూలిన సుఖోయ్-25 యుద్ధ విమానం



మాస్కో : అంతర్యుద్ధంలో రాజ్యమేలుతున్న సిరియాలో తిరుగుబాటుదారులు శనివారం రష్యా వార్ జెట్‌ను కూల్చేశారు. పారాచూట్ ద్వారా ప్రమాదం నుంచి తప్పించుకున్న పైలట్‌ను దారుణంగా కాల్చి చంపారు. సిరియాలోని నార్త్ ఇడ్లిబ్ ప్రావిన్స్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. హయత్ తెహ్రిర్ అల్-ష్యామ్ (హెచ్‌టిఎస్) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. పోర్టబుల్ యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ మిస్సైల్‌ను ఉపయోగించి సుఖోయ్-25ను కూల్చివేసినట్లు సమాచారం. ఈ దురదృష్ట సంఘటనపై రష్యా రక్షణ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. సిరియా తిరుగుబాటుదారులు జెట్ విమానాన్ని నేలకూల్చినట్లు చెప్పింది. సిరియాలో రష్యా వాయు సేన చేస్తున్న దాడులకు వ్యతిరేకంగానే జెట్‌ను నేలకూల్చినట్లు హెచ్‌టిఎస్ ప్రకటించింది.

ఉత్తర కొరియా నుంచి పారిపోయి అమెరికా వచ్చిన ఆరుగురు



వాషింగ్టన్ : ఉత్తర కొరియాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏ తీరుగా మండిపడుతున్నారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇటీవల అమెరికా కాంగ్రెస్‌ను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగంలోనూ ఉత్తర కొరియా తీరును ఎండగట్టారు. ఆ దేశం వల్ల అమెరికాకు ముప్పు ఉందని కూడా అన్నారు. కాగా, ఉత్తర కొరియా నుంచి పారిపోయి వచ్చిన ఆరుగురు శరణార్థులు అమెరికా అధ్యక్షుడి కార్యాలయమైన ఓవల్ ఆఫీస్‌కు వచ్చారు. వారికి ట్రంప్ స్వయంగా స్వాగతం పలకడం విశేషం. దక్షిణ కొరియాలో శీతాకాల ఒలింపిక్స్ ప్రారంభం కానున్న సమయంలో ట్రంప్ ఇలా ప్రవర్తిచడం గమనార్హం. ట్రంప్ చర్య ఉత్తర కొరియాను రెచ్చగొట్టే విధంగా ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతకు ముందు దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌తో ఫోన్‌లో మాట్లాడిన ట్రంప్ ఉత్తర కొరియాలో మానవ హక్కుల ఉల్లంఘన గురించి కూడా చర్చించారు.

అభిమాని మృతి లారెన్స్ అనూహ్య నిర్ణయం



చెన్నై : తన అభిమాని మృతి చెందడంతో ప్రముఖ నటుడు, కొరియోగ్రాఫర్ రాఘవా లారెన్స్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల శేఖర్ అనే అభిమాని లారెన్స్‌ను కలిసి, ఫోటో తీసుకోవడానికి ఇంటి నుంచి బయలుదేరాడు. మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అతను ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయాన్ని లారెన్స్ సోషల్ మీడియా ద్వారా తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై తనే స్వయంగా అభిమానుల దగ్గరికి వెళతానని తెలిపారు. 'నా వీరాభిమాని ఆర్. శేఖర్ ఇటీవల నాతో ఫోటో దిగడానికి వస్తూ ప్రాణాలు కోల్పోయాడని అందరికీ తెలుసు. నేను అతడి అంత్యక్రియలకు హాజరయ్యాను. ఇది చాలా బాధాకర సంఘటన. అప్పుడే నేను నిర్ణయించుకున్నా. ఫోటో కోసం అభిమానులు ప్రయాణాలు చేసి నా దగ్గరకు రావాల్సిన అవసరం లేదని. ఇకపై నేనే వారి దగ్గరికి వెళతాను. సమయం దొరికినప్పుడల్లా అభిమానులు ఉండే స్థలానికి వెళ్లి, వారితో ఫోటోలు దిగుతా. ముందుగా నేను సేలంకు ఈ నెల 7న వస్తున్నా. శేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా' అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ ఫోటోను పోస్ట్ చేశారు. లారెన్స్‌కు అభిమానుల్లో మంచి క్రేజ్ ఉంది. చిన్నారులకు గుండె సంబంధిత శస్త్రచికిత్సలను లారెన్స్ ఉచితంగా చేయిస్తుంటారు.

అత్యాచారాలకు తెగబడేవారిని చంపేయండి

- మోడీకి లేఖ రాసిన ఢిల్లీ మహిళా కమిషన్
- మీ దృష్టిని ఇటు వైపు మరల్చడానికే లేఖ
- చాలా లేఖలు రాసినా ఒక్క దానికీ సమాధానం లేదు
- మహిళలు, చిన్నారులకు మీరే దిక్కు
- లేఖలో డీసీడబ్ల్యూ చైర్‌పర్సన్ స్వాతి మాలివల్




న్యూఢిల్లీ : ఢిల్లీలో చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలపై ఆందోళన వ్యక్తం చేసిన ఢిల్లీ మహిళా కమిషన్ (డీసీడబ్ల్యూ) ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసింది. అభం శుభం తెలియని చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారికి మరణ శిక్ష విధించాలని డీసీడబ్ల్యూ చైర్‌పర్సన్ స్వాతి మాలివల్ ఆ లేఖలో కోరారు. గత వారం ఢిల్లీలో ఎనిమిది నెలల చిన్నారిపై జరిగిన అత్యాచారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో ప్రధానికి లేఖ రాసిన స్వాతి చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడేవారికి మరణ శిక్ష విధించాలని, అటువంటి విధానాన్ని రూపొందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కామాంధుడి అఘాయిత్యానికి తీవ్రంగా గాయపడిన చిన్నారి ఎయిమ్స్‌లో ప్రాణాలతో పోరాడుతోందని, ప్రధాని దృష్టిని అటు వైపు మళ్లించాలనే ప్రధానికి ఈ లేఖ రాశానని స్వాతి తెలిపారు. గత రెండేళ్లుగా ప్రధాని మోడీకి చాలా లేఖలు రాశానని స్వాతి తెలిపారు. వాటిలో ఏ ఒక్కదానికీ సమాధానం లేదని విమర్శించారు. 'ఇది చిన్నపిల్లపై జరుగుతున్న అత్యాచారం కాదు.. నాపైన. ఇప్పటికే మీకు చాలా లేఖలు రాశా. కానీ సమాధానం మాత్రం లేదు. సర్! నాతో సహా మహిళలు, బాలికలందరికీ మీరే దిక్కు. వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మీపై ఉంది' అని లేఖలో పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా నెల రోజుల పాటు సత్యాగ్రహం చేయనున్నట్టు స్వాతి ఇటీవల ప్రకటించారు. ఈ 30 రోజుల్లో తాను ఇంటికి వెళ్లబోనని, పగలు ఆఫీసులోనే ఉంటానని, రాత్రిళ్లు వివిధ ప్రాంతాలకు వెళ్లి పర్యవేక్షిస్తుంటానని వివరించారు.

అమెరికాలో రెండు రైళ్లు ఢీ



న్యూయార్క్ : అమెరికాలో జరిగిన రైలు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా 70 మందికి పైగా గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదం తెల్లవారు జామున 2:30 గంటల ప్రాంతంలో (భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం ఒంటి గంట) చోటు చేసుకుంది. 8 మంది సిబ్బంది, 139 మంది ప్రయాణికులతో వెళుతున్న రైలు ఎదురుగా వస్తున్న గూడ్స్ రైలును ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. న్యూయార్క్ నుంచి మియామికి ప్యాసింజర్ ట్రెయిన్ వెళుతుండగా దక్షిణ కరోలినా వద్ద ఒక గూడ్స్ రైలును ఢీకొట్టినట్లు అధికారులు తెలిపారు. ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో 5 వేల గ్యాలన్ల ఇంధనం లీకయింది. స్థానికులకు దీని ద్వారా ఎలాంటి ప్రమాదమూ లేదని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఒకే ట్రాక్‌పైకి రెండు రైళ్లు ఎలా వచ్చాయన్న దానిపై అధికారులు సమావేశమై చర్చించారు.

మృతదేహాన్ని లాక్కెళ్లిన కర్నాటక ఆర్టీసీ బస్సు



బెంగళూరు : కర్నాటక రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్‌కు చెందిన ఓ ఆర్టీసీ బస్సు ఓ మనిషి ప్రాణాన్ని బలి తీసుకోవడమే కాకుండా, మృతదేహాన్ని 70 కిలో మీటర్లు లాక్కువెళ్లింది. ఈ ఘటనలో బెంగళూరు శాంతినగర్ డిపో ఆర్టీసీ డ్రైవర్ మోహినుద్దీన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాన్ ఏసీ స్లీపర్ బస్సు తమిళనాడులోని కూనూరు నుంచి శుక్రవారం అర్ధరాత్రి సమయంలో మైసూరు, మాండ్య, చెన్నపట్న మార్గంలో బెంగళూరుకు వెళుతోంది. బెంగళూరుకు చెన్నపట్న 70 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ బస్సు ఓ రాయిని ఢీకొన్నట్టు డ్రైవర్ గుర్తించాడు. అద్దంలో నుంచి చూడగా వెనుక ఏమీ కనిపించలేదు. దాంతో బస్సును ఆపకుండా అలానే ముందుకు పోనిచ్చాడు. తెల్లవారు జామున 3 గంటల సమయంలో బస్సు బెంగళూరులోని మైసూర్ శాటిలైట్ బస్ స్టేషన్‌కు చేరుకుంది. ఆ తరువాత మేజిస్టిక్ సెంటర్‌కు, అక్కడి నుంచి శాంతినగర్ డిపోకు చేరింది. డ్రైవర్ బస్సును పార్క్ చేసి వెళ్లిపోయాడు. ఉదయం 8 గంటల సమయంలో బస్సును శుభ్రం చేస్తున్న సమయంలో సిబ్బంది బస్సు కింది భాగంలో మృతదేహం ఉన్నట్టు గుర్తించారు. ఈ సమాచారం పోలీసులకు అందించడంతో వారు డ్రైవర్ మోహినుద్దీన్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.

'పద్మావత్'ను పొగిడిన ఫలితం వైస్ ప్రెసిడెంట్‌పై వేటు



జైపూర్ : 'పద్మావత్' సినిమాపై నెలల తరబడి ఆందోళనలు చేసి, సినిమాను నిషేధించాలని ధర్నాలు, రాస్తా రోకోలు చేసిన కర్ణి సేన ఒక్కసారిగా యూ టర్న్ తీసుకుని సినిమా చాలా బాగుందని ప్రకటించింది. సినిమాపై చేస్తున్న ఆందోళనలను విరమిస్తున్నట్టు శ్రీ రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ణి సేన మహారాష్ట్ర యూనిట్ ప్రకటించింది.

మహారాష్ట్ర యూనిట్ ప్రకటనపై కర్ణి సేన జాతీయ అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి మాట్లాడుతూ, సినిమా చూసిన వారు తమ వ్యక్తిగత అభిప్రాయం చెప్పారని, సినిమాపై ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కర్ణి సేనలో మొత్తం 8 గ్రూపులు ఉండగా, రెండు గ్రూపులు 'పద్మావత్'పై ఆందోళనలు చేపట్టాయి. లోకేంద్ర సింగ్ కల్వి శ్రీ రాజ్‌పుత్ కర్ణి సేనకు చెందిన వారు గోగమేడి. 'పద్మావత్'పై తొలుత ఆందోళనలు చేపట్టిన ఆయన తరువాత తన సొంతంగా ఓ కర్ణి సేనను ప్రారంభించారు.

కాగా, గోగమేడి ఆదేశాలతోనే తమ సభ్యుడు సినిమాను చూసినట్టు మహారాష్ట్ర యూనిట్ ప్రకటించింది. సినిమా చాలా బాగుందని, రాజపుత్‌ల గురించి గొప్పగా చూపించారని మహారాష్ట్ర యూనిట్ నేత యోగేంద్ర సింగ్ కటార్ ప్రశంసించారు. ఆయన ప్రకటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన కర్ణి సేన జాతీయ యూనిట్ యోగేంద్ర సింగ్‌ను సస్పెండ్ చేసినట్టు ప్రకటించింది.

మాల్దీవుల్లో సంక్షోభం



మాలె : మాల్దీవుల్లో సంక్షోభం నెలకొంది. ప్రతిపక్ష నాయకులను విడుదల చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశాధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ అమలు చేయలేదు. దీంతో ఆయనను అధ్యక్ష పదవి నుంచి అభిశంసించే ఆలోచనలో సుప్రీం కోర్టు ఉంది. ఒక వేళ సుప్రీం కోర్టు అధ్యక్షుడిని అభిశంసిస్తూ ఆదేశాలు ఇస్తే వాటిని గౌరవించవద్దని అటార్నీ జనరల్ అన్ని జాతీయ సంస్థలను, రక్షణ విభాగాలను కోరారు. 'జరుగుతున్న పరిణామాలు జాతీయ భద్రత సంక్షోభానికి దారి తీస్తాయన్న సమాచారం మాకు అందింది' అని అటార్నీ జనరల్ అనిల్ మాలేలో ఆదివారం మీడియాకు తెలిపారు. సుప్రీం కోర్టు అధ్యక్షుడిని అభిశంసిస్తూ ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉందన్నదే ఆ సమాచారంగా పేర్కొన్నారు. రాజ్యాంగ పరిధిలో ఈ ఆదేశాలను అమలు చేసేందుకు ఏ ప్రభుత్వం సంస్థకు అధికారం ఇవ్వలేదని స్పష్టం చేశారు.

ప్రాణాలు తీసిన 'ఒక్క రూపాయి' గొడవ

ముంబయి : ముంబయిలోని థాణెలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఒక్క రూపాయి కోసం గొడవ పడి మనోహర్ గమ్నే (54) అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆయన తమ ఇంటికి దగ్గరలోని ఓ దుకాణానికి వెళ్లి, కోడిగుడ్లు కొనుక్కున్నాడు. ఈ విషయంపై వారిద్దరు దుర్భాషలాడుకున్నారు. ఈ వివాదం మరింత చెలరేగడంతో షాపు యజమాని కొడుకు మనోహర్ గమ్నేపై పిడిగుద్దులు కురిపించడంతో ఆయన అక్కడిక్కడకే మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

పాక్‌పై బులెట్ల వర్షం కురిపించండి: రాజ్‌నాథ్



అగర్తలా : తాము పాకిస్తాన్‌తో శాంతి పూర్వకంగానే ఉంటున్నప్పటికీ, ఆ దేశం మాత్రం అందుకు సిద్ధంగా లేదని వ్యాఖ్యానించిన కేంద్ర హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సరిహద్దులకు ఆవలి నుంచి ఒక్క బులెట్ వచ్చినా లెక్క లేనన్ని బులెట్ల వర్షాన్ని కురిపించాలని సైన్యానికి సలహా ఇచ్చినట్టు తెలిపారు.

త్రిపుర రాజధాని అగర్తలాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజ్‌నాథ్ ప్రసంగిస్తూ, ఓ పొరుగు దేశంగా పాకిస్తాన్‌పై తొలి దాడికి తాము దిగబోమని స్పష్టం చేశారు. శాంతినే తాము కోరుకుంటున్నామని, అయితే దురదృష్టవశాత్తూ పాకిస్తాన్ దాడులను కొనసాగిస్తోందని వెల్లడించారు. గడచిన పాతికేళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న వారు ప్రజలను ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేయలేక పోయారని, పేదరికాన్ని నిర్మూలించలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు రావాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. పశ్చిమ బెంగాల్‌లో 35 ఏళ్ల పాటు రాజ్యమేలిన వామపక్షాలు రాష్ట్రాన్ని నాశనం చేశాయని, ఈ నెల 18 తరువాత వారికి మరోసారి త్రిపురలో అవకాశం ఇస్తే భవిష్యత్తు నాశనమైనట్టేనని అన్నారు. బీజేపీ ప్రస్తుతం ఇండియాలో 19 రాష్ట్రాలను పాలిస్తోందని గుర్తు చేసిన రాజ్‌నాథ్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు.

గాయనిని కాల్చి చంపిన మాజీ పోలీసు అధికారి



ఇస్లామాబాద్ : సెలబ్రిటీల పార్టీల్లో తప్ప సాధారణ ప్రజల ఇంటికి వచ్చి తాను కచేరీలు ఇవ్వలేనని చెప్పిన ఓ గాయనిని దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన పాకిస్తాన్‌లోని మర్దన్ ప్రాంతంలో జరిగింది. తన ఇంటిలో పార్టీ నిర్వహించిన నయీమ్ ఖత్తక్ అనే వ్యక్తి పాటలు పాడాల్సిందిగా ప్రముఖ గాయని సుంబుల్ ఖాన్ (25)ను ఆహ్వానించాడు. ఆమె నిరాకరించడంతో ఆగ్రహించిన నయీమ్ తొలుత మరి ఇద్దరితో కలసి ఆమె ఇంటిలోకి చొరబడి కిడ్నాప్ చేసి తీసుకువెళ్లి బలవంతంగానైనా కచేరీ చేయించాలని భావించాడు. ఆమె తీవ్రంగా ప్రతిఘటించడంతో తుపాకితో కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సుంబుల్ ఖాన్ అక్కడికక్కడే మరణించింది. దాడి జరిపిన నయీమ్‌ను మాజీ పోలీసు అధికారిగా గుర్తించిన పోలీసులు అతనిని అరెస్ట్ చేశామని, మిగతా ఇద్దరి కోసం గాలిస్తున్నామని తెలిపారు.

ఎన్డీయేకు దండం పెట్టే దిశగా మిత్రపక్షాలు

- ఎన్డీఏ కాపురంలో చిచ్చు రేపిన బడ్జెట్
- బీజేపీతో కలిసి వెళ్లబోమని ఇప్పటికే ప్రకటించిన శివ సేన
- తమిళనాట మరో కొత్త కూటమి ఏర్పాటు
- చేతులు కలిపిన శరత్ కుమార్, శీమాన్



న్యూఢిల్లీ : ఎన్డీయేతో కాపురానికి ఇక రాం.. రాం చెప్పేందుకు మిత్రపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఆశించిన స్థాయిలో లేని బడ్జెట్ వీరి కాపురంలో చిచ్చు పెట్టింది. బడ్జెట్ నిరాశాజనకంగా ఉండడంతో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు తెగ తెంపులకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే బడ్జెట్‌పై తెలుగు దేశం పార్టీ, శివ సేన బహిరంగంగా తమ అసంతృప్తి వ్యక్తం చేశాయి. పంజాబ్‌లోని శిరోమణి అకాలీ దళ్, బీహార్‌లోని రాష్ట్రీయ లోక్ సమతా పార్టీలు బయటకు రావాలా? వద్దా? అన్న మీమాంసలో ఉన్నాయి. బడ్జెట్ బాగుందని ప్రకటించినప్పటికీ జేడీయూ కూడా తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నట్టు సమాచారం. విభజన సమస్యల పరిష్కారం కోసం బడ్జెట్‌లో ఏమాత్రం చొరవ చూపలేదని టీడీపీ, మహారాష్ట్రలో రైతు ఆత్మహత్యల నిరోధానికి ఎటువంటి చర్యలూ ప్రకటించలేదని శివ సేన రగిలిపోతున్నాయి. ఇక బడ్జెట్‌పై శిరోమణి అకాలీ దళ్, జేడీయూలకు కూడా నిరాశ ఎదురవడంతో జీర్ణించుకోలేకపోతున్నాయి. బడ్జెట్‌పై శివ సేన ఎంపీ సంజయ్ రౌత్ మాట్లాడుతూ, ఎన్డీయే ప్రవేశపెట్టిన బడ్జెట్ చదవడానికి బాగుందని ఎద్దేవా చేశారు. గుజరాత్ ఎన్నికలను ట్రైలర్‌గా పేర్కొన్న ఆయన రెండు రోజుల క్రితం విడుదలైన రాజస్థాన్ ఉప ఎన్నికల ఫలితాన్ని ఇంటర్వెల్‌గా అభివర్ణించారు. ఇక్కడ జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ మూడు సిట్టింగ్ స్థానాలనూ కోల్పోయింది. మరో వైపు తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్వయంగా బీజేపీ ఎంపీలే పెదవి విరుస్తున్నారు. దీనిని చూపించి ప్రజల్లోకి ఎలా వెళ్లాలో తెలియక మథనపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్డీయేతో కలసి వెళితే మొదటికే మోసం వస్తుందని గ్రహించిన మిత్రపక్షాలు ఒక్కొక్కటీ బీజేపీకి దండం పెట్టి తమ దారి తాము చూసుకోవాలని భావిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో బీజేపీతో కలసి పోటీకి వెళ్లబోమని శివ సేన ఇప్పటికే ప్రకటించింది. బీజేపీతో తెగతెంపులకు అకాలీ దళ్, రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ, హిందుస్థానీ అవామ్ మోర్చా కూడా సిద్ధమవుతున్నట్టు సమాచారం.

తమిళనాడు రాజకీయాల్లో మరో మార్పు ఇది. సమత్తువ మక్కళ్ కట్చి, నామ్ తమిళర్ కట్చి పార్టీలు కలసి ఓ కొత్త కూటమిని ఏర్పాటు చేశాయి. ఈ విషయాన్ని ఎస్ఎంకే అధ్యక్షుడు, హీరో శరత్ కుమార్ స్వయంగా వెల్లడించారు. ఆదివారం ఉదయం మదురై విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడిన శరత్ కుమార్ ఇక ఎన్టీకే అధినేత శీమాన్‌తో కలసి తాము కలసి పోరాడతామని తెలిపారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చెయ్యి చూపించారని ఆరోపించిన ఆయన, అంశాల వారీగా తమ పోరాటం ఉంటుందని అన్నారు. జయలలిత మృతితో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. కాగా, రజనీ, కమల్‌కు వ్యతిరేకంగా తరచు మాట్లాడుతూ ఉండే శరత్ కుమార్, శీమాన్ చేతులు కలపడం చర్చనీయమైంది.

గెలుపు కోసం బీజేపీ క్షుద్ర పూజలు



బెంగళూరు : త్వరలో రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కర్నాటకలో ఇప్పటి నుంచే రాజకీయ వేడి రగులుతోంది. గోవుల సంక్షేమం కోసం రాష్ట్ర నేతలు 24 గంటల గో యజ్ఞం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ బెంగళూరు పర్యటనకు ముందు ఈ యజ్ఞం నిర్వహించడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే అది గో యజ్ఞం కాదని, క్షుద్ర పూజలని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. కర్నాటకలో ఎలాగైనా అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో మంత్ర తంత్రాలను ఉపయోగిస్తోందని కాంగ్రెస్ మండిపడింది. 'అది యజ్ఞం కాదు. బీజేపీ క్షుద్ర పూజలు చేస్తోంది. రాజస్థాన్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో ఓడిపోయిన బీజేపీకి కర్ణాటకలో గెలవలేమని తెలుసు. అందుకే వారు క్షుద్ర పూజలతో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తారు. ప్రజలు ఇటువంటి మంత్ర తంత్రాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. బీజేపీతో అప్రమత్తంగా ఉండండి' అని కాంగ్రెస్ ఎంపీ బీకే హరిప్రసాద్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆరోపణలపై బీజేపీ అంతే ఘాటుగా బదులిచ్చింది. కాంగ్రెస్ మద్దతుదారులు గోవులను చంపేస్తున్నారని బీజేపీ కర్నాటక ఇన్‌చార్జ్ మురళీధర్ రావు ఆరోపించారు.

నిలిచిపోయిన బీసీసీఐ వెబ్‌సైట్

న్యూఢిల్లీ: ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక సంపన్నబోర్డు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బీసీసీఐ). ఇందులో ఎటువంటి సందేహం లేదు. ఏ దేశ క్రికెట్ బోర్డు ఆర్జించని రాబడి బీసీసీఐ సొంతం. అయితే భారీ రాబడి కల్గిన బీసీసీఐకి చెందిన వెబ్‌సైట్ కార్యకలాపాలు తాజాగా నిలిచిపోవడం క్రికెట్ వరల్డ్‌ను షాక్‌కు గురిచేసింది. సెంచూరియన్‌లో భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఆదివారం జరిగిన రెండో వన్డే నుంచి బీసీసీఐ వెబ్‌సైట్ పనిచేయడం లేదు. బ్రౌజర్‌లో వెబ్‌సైడ్ అడ్రస్ కొట్టిన ప్రతిసారీ వెబ్‌సైట్ రిజిస్ట్రార్ అయిన రిజిస్ట్రార్. కామ్ లేదా నేమ్‌జీత్. కామ్ వెబ్‌సైట్లకు రీ డైరెక్ట్ అవుతోంది. బీసీసీఐ వెబ్‌సైడ్ డొమైన్ 2-2-2006 నుంచి 2-2-2019 వరకు మాత్రమే పనిచేస్తుంది. 2018, ఫిబ్రవరి 3న ఈ డొమైన్‌ను అప్‌డేట్ చేయాల్సి ఉంది. ఇది జరగకపోవడంతో వెబ్‌సైట్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. దాంతో భారత్, దక్షిణాఫ్రికా రెండో మ్యాచ్ ట్విటర్‌లో అప్‌డేట్స్ ఇచ్చిన ప్రతిసారీ వెబ్‌సైట్ లింక్‌ను ఇచ్చారు. కాగా, పనిచేయకపోవడంతో వేలమంది అభిమానులు నిరుత్సాహానికి గురయ్యారు. ఈ క్రమంలోనే రిజిస్ట్రార్. కామ్ కు వెళ్లిన కొంతమంది బీసీసీఐ వెబ్‌సైట్‌ను కొనుగోలు చేసేందుకు సరదాగా 7 బిడ్డింగులు వేశారు. ఇందులో ఒకరు అత్యధికంగా 270 డాలర్లకు బిడ్ వేశారు.



సఫారీలపై ఘన విజయం

- సౌతాఫ్రికాలో అత్యధిక బంతులు మిగిలి ఉండగానే విజయం
- టీమిండియా కొత్త రికార్డు
- 2-0తో వెనుకంజలో ఉన్న దక్షిణాఫ్రికా జట్టు
- భారత్ బౌలింగ్ ధాటికి సఫారీలు కుదేలు
- 118 పరుగులకే ఆలౌట్
- సునాయాసంగా ఛేదించిన భారత్
- కుల్దీప్, రోహిత్, కోహ్లి సంబరాలు
- విజయానికి రెండు పరుగుల దూరంలో లంచ్ బ్రేక్
- ఆశ్చర్యం వ్యక్తం చేసిన కోహ్లి



సెంచూరియన్: దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన భారత్ మరో రికార్డును కూడా సొంతం చేసుకుంది. సఫారీ గడ్డపై ఆ జట్టుతో జరిగిన వన్డేలో అత్యధిక బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని నమోదు చేసిన రికార్డును టీమిండియా సాధించింది. ఫలితంగా 2000లో కేప్‌టౌన్‌లో ఆసీస్ సాధించిన అత్యధిక బంతుల విజయాన్ని భారత్ బ్రేక్ చేసింది. అప్పుడు దక్షిణాఫ్రికాపై ఆసీస్ 153 బంతులు మిగిలి ఉండగా విజయం సాధించగా, దాన్ని టీమిండియా బద్ధలు కొట్టింది. తాజాగా భారత్ 177 బంతులు ఉండగా దక్షిణాఫ్రికాను వారి గడ్డపై ఓడించి కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఓవరాల్‌గా దక్షిణాఫ్రికాపై బంతులు పరంగా సాధించిన విజయాల్లో భారత్ నాల్గో స్థానంలో నిలిచింది. 2008లో ట్రెంట్ బ్రిడ్జిలో ఇంగ్లండ్ 215 బంతులు ఉండగా సఫారీలపై విజయం సాధించి తొలి స్థానంలో ఉండగా, 2002లో సిడ్నీలో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 188 బంతులుండగా దక్షిణాఫ్రికాను మట్టికరిపించింది. 2003లో లార్డ్స్‌లో జరిగిన వన్డేలో ఇంగ్లండ్ 178 బంతులు ఉండగా గెలుపును అందుకుంది. లంచ్ బ్రేక్‌పై కోహ్లి ఆశ్చర్యం: కాగా, దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో భారత్ విజయానికి రెండు పరుగుల దూరంలో ఉండగా లంచ్ బ్రేక్ ఇవ్వడం కెప్టెన్ విరాట్ కోహ్లిని ఆశ్చర్యానికి గురిచేసింది. సఫారీలు నిర్దేశించిన 119 పరుగుల విజయలక్ష్యంలో భాగంగా భారత్ జట్టు 117 పరుగుల వద్ద ఉండగా ఆటగాళ్లు లంచ్‌కు వెళ్లాల్లివచ్చింది. భారత జట్టు ఇన్నింగ్స్‌లో 19 ఓవర్లు పూర్తయ్యేసరికి ఫీల్డ్ అంపైర్లు లంచ్ బ్రేక్ అంటూ డిక్లేర్ చేశారు. ఇది కోహ్లిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇంకా విజయానికి రెండు పరుగుల కదా ఇప్పుడు లంచ్ ఏమిటి అనే అర్థం వచ్చేలా కోహ్లి అంపైర్ల వైపు చూశాడు. కాకపోతే క్రికెట్ నిబంధనల్ని ఎవరైనా అతిక్రమించే పని చేయకూడదు కాబట్టి కోహ్లి అంపైర్ల నిర్ణయంతో ఏకీభవించి ఫీల్డ్‌లో ఉన్న ఆటగాళ్లతో పాటు లంచ్‌కు వెళ్లాడు. అంతకుముందు దక్షిణాఫ్రికా 32.2 ఓవర్లలో 118 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే. సాధారణంగా వన్డేల్లో ఒక ఇన్నింగ్స్ తర్వాత లంచ్ బ్రేక్ ఉంటుంది. అంపైర్లు లంచ్ సమయాన్ని ప్రకటించే సమయానికి ఇరు జట్లు పూర్తి చేసుకున్న ఓవర్లు 51.2. ఆ నేపథ్యంలోనే విజయానికి అవసరమైన పరుగులు కాకుండా, సమయాన్ని దృష్టిలో పెట్టుకునే లంచ్ బ్రేక్‌ను ప్రకటించారు. అంపైర్ల నిర్ణయంపై సెహ్వాగ్ పంచ్: ప్రతీ విషయాన్ని వ్యంగ్యంగా కోడ్ చేస్తూ ట్వీటర్‌లో స్పందించే భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్.. దక్షిణాఫ్రికా-భారత జట్ల మధ్య జరిగిన రెండో వన్డేలో అంపైర్ల లంచ్ బ్రేక్ నిర్ణయాన్నీ విడిచిపెట్టలేదు. 'భారత బ్యాట్స్‌మెన్లను అంపైర్లు ప్రభుత్వ రంగ బ్యాంకుల ఖాతాదారుల్లా చూస్తున్నారు..లంచ్ తర్వాత రండి అని చెబుతున్నారు' అని సెహ్వాగ్ ట్వీటర్‌లో సెటైర్ వేశాడు. 'అంపైర్లు గతంలో బ్యాంకులో పని చేశారనుకుంటా.. అందుకే చిన్న పనికి ముందు లంచ్ బ్రేక్ తీసుకున్నారు' అని మరో నెటిజన్ అందుకు బదులిచ్చాడు. 2 పరుగుల కోసం 40 నిమిషాల లంచ్ కావాలా. రెండు నిమిషాల్లో తయారయ్యే మ్యాగీ నూడిల్స్ సరిపోదూ' అని మరొక అభిమాని చురకలంటించాడు. 'విజేతను ప్రకటించే ముందు ఒక షార్ట్ బ్రేక్ అంటూ రియాల్టీ షోలో సస్పెన్స్ క్రియేట్ చేసే మాదిరిగా అంపైర్లు వ్యవహరించారు' అని మరొకరు సెటైర్లు వేశాడు.

ఇండియన్ ఓపెన్ విజేత బీవెన్
ఫైనల్లో పోరాడి ఓడిన సింధు



న్యూఢిల్లీ: సొంతగడ్డపై జరుగుతున్న ఇండియా ఓపెన్‌ను నెగ్గి ఈ ఏడాది సీజన్‌ను ఘనంగా ప్రారంభించాలనుకున్న భారత ప్లేయర్ పీవీ సింధు ఆశలు ఆవిరయ్యాయి. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ మూడోర్యాంకర్, టాప్ సీడ్, సింధు 1821, 2111, 2022తో ఐదోసీడ్, బీవెన్ జాంగ్ (అమెరికా) చేతిలో పరాజ యం పాలైంది. 69 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో కీలకదశలో తడబడిన భారతస్టార్ తగిన మూల్యం చెల్లించకుంది. మ్యాచ్ పాయింట్‌ను కోల్పోయి: నిర్ణయాత్మక మూడోగేమ్‌లో ఓ దశలో 2019తో మ్యాచ్ పాయింట్ ముందు నిలిచిన సింధు తడబడి ఓటమిపాలైంది. తొలిగేమ్ ఆరంభంలో 03తో వెనుకంజలో నిలిచిన సింధు.. అనంతరం పోరాడి 55తో సమం చేసింది ఈదశలో వుంజుకున్న బీవెన్ వరుసగా మూడు పాయింట్లు సాధించి 85తో నిలిచింది. ఈ స్థితిలో పోరాటపటిమ ప్రదర్శించి భారతస్టార్ 98తో ముందంజ వేసింది. అనంతరంన క్రమంగా 1210తో ఆధిపత్యం ప్రదర్శించింది. ఈదశలో ఇరువురు పోరాడడంతో స్కోర్లు చాలాసార్లు సమమయ్యాయి. చివరకు 1918తో ఆధిక్యంలో నిలిచన అమెరికన్ ప్లేయర్.. వరుసగా రెండు పాయింట్లు సాధించి తొలిగేమ్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఇక రెండోగేమ్‌లో సింధు జూలు విదిల్చింది. కచ్చితమైన షాట్లతో భారత స్టార్ చెలరేగడంతో బీవెన్ వద్ద సమాధానం లేకపోయింది. ఈ దశలో 1310తో ముందంజలో నిలిచిన సింధు వరసగా పాయింట్లు సాధించి గేమ్‌ను కైవసం చేసుకుంది.

ఇక నిర్ణయాత్మక మూడోగేమ్ ఆరంభంలో 49తో వెనుకంజలో నిలిచిన సింధు.. అనంతరం పోరాడి స్కోరును సమం చేసింది. ఈదశలో ఇరువురు హోరాహోరీగా పోరాడడంతో స్కోర్లు చాలాసార్లు సమమయ్యాయి. చివరకు 1920తో ఓటమి అంచున నిలిచిన బీవెన్.. వరుసగా మూడుపాయింట్లు సాధించి గేమ్‌తోపాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. పురుషుల సింగిల్స్‌లో నాలుగోసీడ్, షి యుఖి (చైనా) 2118, 2114తో మూడోసీడ్, చై తియాన్ చెన్ (చైనీస్‌తైపీ)పై విజయం సాధించాడు. మహిళల డబుల్స్‌లో మూడోసీడ్, ఇండోనేసియా ద్వయం, గ్రెసియా పోలిఅప్రియాని రహయూ విజేతగా నిలవగా.. పురుషుల డబుల్స్‌లో టాప్‌సీడ్, ఇండోనేసియా ద్వయం, మార్కస్ ఫెర్నాల్డికెవిన్ సంజయ చాంపియన్‌గా అవతరించింది.

ధోని బలవంతం మీద తప్పక చేశాను

కోల్‌కతా: భారత క్రికెట్ చరిత్రలో విజయవంతమైన కెప్టెన్లలో మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ ఒకరు. తనకు ముందు ఉన్న కెప్టెన్ల రికార్డులను బ్రేక్ చేస్తూ దూసుకెళ్లిన గంగూలీ కెరీర్ చివరి రోజుల్లో ఎంతో మానసిక క్షోభ అనుభవించాడు. గంగూలీ భాదను చూడలేక ఆయన తండ్రి రిటైర్ కావాలంటూ సూచించారట. ఈ విషయాలను తన ఆత్మకథ ఏ సెంచరీ ఈజ్ నాట్ ఎనఫ్‌లో గంగూలీ రాసుకున్నారు. 2008 నవంబర్‌లో నాగపూర్ వేదికగా టీమిండియా ఆస్ట్రేలియాతో ఆడిన నాలుగో టెస్ట్ గంగూలీకి చివరి అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్. ఆ టెస్టుకు ముందు రిటైర్మెంట్‌పై ఆలోచించి నిర్ణయం తీసుకున్నాను. నాగ్‌పూర్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ స్వల్ప స్కోరుకే 9 వికెట్లు కోల్పోయింది. ఆ సమయంలో అప్పటి కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని నా వద్దకు వచ్చాడు. కొద్దిసేపు కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోవాలని సూచించగా ఒప్పుకున్నాను. అయితే అదే రోజు అంతకుముందే కెప్టెన్‌గా చేయాలని నన్ను కోరగా నేను సున్నితంగా తిరస్కరించాను. మళ్లీ ఆసీస్ చివరి వికెట్ సమయంలో వచ్చి కొద్దిసేపు కెప్టెన్‌గా చేయాలంటూ ధోని బలవంతం చేయగా తప్పక ఒప్పుకోవాల్సి వచ్చింది. సరిగ్గా నేను కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి అప్పటికీ సరిగ్గా 8 ఏళ్లు పూర్తయ్యాయి. దాంతో కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించి మూడు ఓవర్లు ఫీల్డింగ్ సెట్ చేసిన తర్వాత మహీ ఇక నువ్వే చూసుకో అన్నాను. ఎందుకంటే నేను పూర్తిస్థాయిలో ఏకాగ్రత చూపించలేని కారణంగా చివరి వికెట్ తీసే వరకూ కెప్టెన్‌గా ఉండలేకపో యానంటూ గంగూలీ వివరించారు. ఆ సిరీస్‌కు ముందు అనిల్ కుంబ్లేను కలిసి నన్ను జట్టులోకి తీసుకుంటారా.. నీకు ఏమైనా తెలుసా అని అడిగాను. మళ్లీ నేను కెప్టెన్ అవుతానా.. నా సేవలు టీమిండియాకు అవసరమవుతాయా అని కుంబ్లేతో చర్చించాను. పరిస్థితులు డిమాండ్ చేస్తే నువ్వు జట్టులోకి రావడంతో పాటు మళ్లీ కెప్టెన్ అవుతావని కుంబ్లే ధైర్యం చెప్పాడు. భారత కెప్టెన్‌గా ఉన్నప్పుడు కోల్‌కతా వీధుల్లో తిరగడానికి ఇబ్బంది పడే వాడిని. మారువేషంలో వీధుల్లో తిరుగుతూ దుర్గాదేవిని గంగలో నిమజ్జనం చేసే వరకూ ఆసక్తిగా ఉత్సవాల్లో పాల్గొనేవాడినని పలు విషయాలు దాదా నెమరువేసుకున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-